
ఆధునిక చిత్రకళా రీతులు
రూ॥150/-
పేజీలు:150



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 28, సంచిక: 238 | శుక్రవారం | 20-02-2026 | హైదరాబాద్

Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12 | వెల రూ. 5.00


## ఏప్రిల్‌లో ‘సర్’

తదుపరి దశ కోసం సిద్ధం కండి

22 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు ఇసి లేఖ

05

## భవన నిర్మాణ అనుమతుల్లో మెరుపు వేగమేదీ?

- కాగితాలకే పరిమితమైన చర్యలు
- సాఫ్ట్‌వేర్ మారినా మారని అధికారుల తీరు
- ఆదాయానికి గండికొడుతున్న నిర్లక్ష్యం
- డీలిమిటేషన్, జోన్‌ల విభజన సాకుతో అధికారుల జాప్యం
- మూడు కార్పొరేషన్‌ల పరిధిలో స్తంభించిన ఫైళ్ల కదలిక
- పట్టపగలే చుక్కలు చూస్తున్న దరఖాస్తుదారులు




ప్రజాపక్షం/హైదరాబాద్

భవన నిర్మాణ అనుమతులను మెరుపు వేగంతో మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, నగరంలో వాస్తవ పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. ‘బిల్డ్ నౌ’ సాఫ్ట్‌వేర్ ద్వారా ఇంటి వద్ద నుంచే దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందవచ్చని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభోత్సవ సమయంలో వెల్లడించారు. అయితే ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులను కూడా కొంతమంది అధికారులు మాన్యువల్ ఫైళ్లుగా తీసుకురావాలని కోరుతూ జాప్యం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కొర్రిలు, సాంకేతిక సాకులు దరఖాస్తుదారులకు నరకం చూపిస్తున్నాయి. ప్రభుత్వం ఎన్ని ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చినా.. పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఇందుకు మూడు కార్పొరేషన్‌ల పరిధిలో భవన నిర్మాణాల అనుమతులే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. మున్సిపల్ కార్పొరేషన్‌లకు ప్రధాన ఆదాయ వనరులు ఆస్తి పన్ను, భవన నిర్మాణ అనుమతులే. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మాత్రమే ఉమ్మడి జిహెచ్‌ఎంసికి సుమారు రూ. 1,200 కోట్ల వరకు ఆదాయం సమకూరేంది. అయినప్పటికీ, అనుమతుల మంజూరులో జాప్యం చేయడం వల్ల కార్పొరేషన్ల ఆదాయానికి గండిపడుతోంది. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు సమర్పించిన ఫైళ్లకూ ‘డాక్యుమెంట్ కాల్ ఫర్’ అంటూ తిరిగి పంపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది అధికారుల్లో అవగాహన లోపం, మరికొందరిలో నిర్లక్ష్య వైఖరి కారణంగా ఫైళ్లు నిలిచిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సకాలంలో సేవలు అందకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన ‘రైజింగ్ తెలంగాణ’ నినాదం ప్రశ్నార్థకంగా మారుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు సరిగ్గ ఉన్న ఫైళ్లకు సైతం కొర్రి పెట్టడంతో తరువాయి 2లో

## ఉచిత పథకాలు

## రాష్ట్రాభివృద్ధికి విఘాతం




- ఉచితాల కంటే ఉపాధి అవకాశాల సృష్టిపై రాష్ట్రాలు దృష్టి పెట్టాలి
- అన్నీ ఉచితంగా పంచుకుంటూ పోతే అభివృద్ధి కార్యక్రమాలకు పైసా కూడా మిగలదు
- ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలి
- రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచన
- బిల్లు చెల్లించలేని పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య
- కానీ ఉన్నవారు లేనివారు తేడా లేకుండా ఉచితాలివ్వడం సమంజసం కాదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ :** దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానిస్తూ దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ రూల్స్ 2024లోని రూల్ 23ను సవాలు చేస్తూ తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం విచారించింది. తమిళనాడు ప్రభుత్వ తరఫున సీనియర్ అడ్వకేట్ గోపాల్ సుబ్రమణియం వాదనలు వినిపించారు. బిల్లు చెల్లించలేని తరువాయి 2లో

## 26 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

### 28న రాష్ట్ర బడ్జెట్?

సెషన్స్ 15 రోజులు జరిగే అవకాశం





ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఈనెల 26 నుంచి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నది. అసెంబ్లీ నిర్వహణ తేదీలపై ఈనెల 23న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు కసరత్తు పూర్తి చేసిన ఆర్థిక శాఖ వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు తుది మెరుగులు దిద్దుతోంది. ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈనెల 28న శాసనసభలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. బడ్జెట్‌పై సమగ్రంగా చర్చించేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సభలో ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇవ్వడంతో పాటు, పలు కీలక బిల్లులను కూడా ఈ సమావేశాల్లోనే ఆమోదించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ. 2,500లు, వృద్ధాప్య పెన్షన్ రూ.4,000 లకు పెంపు, కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

## కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు

రూ. 5.80 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల ప్రాంగణాల్లో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమ తులు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ తరువాయి 12లో



## కర్రెగుట్టల్లో తక్షణమే కూంబింగ్ నిలిపివేయాలి

కేంద్ర ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివ రావు విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

కర్రెగుట్టల్లో తక్షణమే కూంబింగ్ చర్యలు నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు చర్చలకు వచ్చేందుకు మార్గం సుగమం చేయాలని, మావోయిస్టులు కూడా జన జీవన స్రవంతిలోకి వచ్చి, మార్క్సిస్టు సిద్ధాంతాన్ని విస్తరించేలా వారు తమ ఎత్తుగడలను మార్చుకోవాలని సూచించారు. అడవుల్లోని రూ.లక్షల కోట్ల ఖనిజ సంపద కోసం మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలలోలక్షలాది చెట్లను నరికివేయడాన్ని నిలిపివేయాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక దగ్గర తరువాయి 2లో



## 25 నుంచి ఇంటర్ పరీక్షలు

- హాల్‌టికెట్ల విడుదల
- ప్రత్యేకంగా ‘క్యూఆర్ కోడ్’

ప్రజాపక్షం/హైదరాబాద్

ఈనెల 25 నుంచి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పరీక్షకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి (టిజిబిఐఇ) గురువారం హాల్‌టికెట్లను విడుదల చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాన్ని సులభంగా తెలుసుకునేందుకు వీలుగా ఈ సారి హాల్ టికెట్లపైన ప్రత్యేకంగా ‘క్యూఆర్’కోడ్’ను ముద్రించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు కానున్నారు, మొదటి, ద్వితీయ సంవత్సర హాల్ టిక్కెట్లను ఆయా కళాశాలల ఆన్‌లైన్‌లాగిన్‌లలో అందుబాటులో పెట్టినట్టు బోర్డ్ వెల్లడించింది. విద్యార్థులు తమ కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించి హాల్ టికెట్లను పొందాలని సూచించింది. హాల్ టికెట్లలో విద్యార్థుల వివరాలకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే తరువాయి 12లో

## కృత్రిమ మేధస్సుకు భారత్ భయపడదు

- ఎఐ కోసం...‘మానవ్’ విజన్
- ప్రధాని నరేంద్ర మోదీ
- ‘ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇంపాక్ట్’ సమ్మిట్‌లో కీలక ప్రసంగం
- కార్యక్రమానికి హాజరైన పలుదేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు



**న్యూఢిల్లీ :** కృత్రిమ మేధస్సు(ఎఐ)ను ప్రజాస్వామ్యీకరించడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన స్వరాన్ని గట్టిగా వినిపించారు. మానవ కేంద్రీకృత విధానం, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం కోసం ‘మానవ్’ విజన్‌ను’ ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సార్వభౌమాధికారం, సమ్మిళితత్వంపై ఆయన తన బలమైన వాణిని విన్పించారు. ఆయన గురువారం ఇక్కడ జరిగిన ‘ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇంపాక్ట్ సమ్మిట్’ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. కృత్రిమ మేధస్సును పంచుకున్నప్పుడు దాని సంకేతాలు తెరిచి ఉంచిన నేపథ్యంలో ప్రపంచ హితానికి నిజంగా సేవచేస్తుందని భారతదేశం విశ్వసిస్తుందని పేర్కొన్నారు.భారతదేశం ఎట్టిపరిస్థితుల్లోనూ కృత్రిమ మేధస్సుకు భయపడబోదన్నారు. కానీ అది దాని అదృష్టాన్ని, రేపటి బ్లూప్రింట్‌ను చూస్తుందని ప్రధాని నొక్కిచెప్పారు.అందరి సంక్షేమం, సంతోషం ‘మా ప్రమాణం’ అని మోదీ ఉద్ఘాటించారు. అయితే మానవులు డేటా పాయింట్ లేదా ముడిపదార్థంగా మారకుండా చూసుకోవాలని గట్టిగా నొక్కిచెప్పారు. నేను ఎఐ కోసం ఎం.ఎ.ఎన్.ఎ.వి దార్శనికతను అందిస్తున్నాను. ‘ఎం’ అంటే నైతిక, నైతిక వ్యవస్థలు, ‘ఎ’ అంటే జవాబుదారీ పాలన , ‘ఎన్’ అంటే జాతీయ సార్వభౌమత్వం, ‘ఎ’ అంటే ప్రాప్యత, సమ్మిళితత్వం, ‘వి’ అంటే చెల్లుబాటుఅయ్యేది, చట్టబద్ధమైనది అనే అర్థాలను స్ఫురిస్తుందన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్, ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఎమ్మాన్యుయేల్ మాక్రోన్, బ్రెజిలియన్ ప్రెసిడెంట్ లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా, స్విస్ ప్రెసిడెంట్ గై పార్మలిన్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీల సిఇఓలు ఈ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. 21వ శతాబ్దపు అత్యాధునిక ప్రపంచంలో మానవాళి సంక్షేమానికి భారతదేశ మానవతావాద దృక్పథం కీలకమైన లింక్‌గా మారుతుందని ప్రధానమంత్రి మోదీ తరువాయి 2లో

## శభాష్... రేవంత్ రెడ్డి

మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు

- సిఎం సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు
- ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన సిఎం, మంత్రులు, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు
- సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. తెలంగాణ అభివృద్ధి పథాన్ని మరింత వేగవంతం చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరులు, పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులతో కలిసి గురువారం పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. న్యూఢిల్లీలోని ఖర్గే నివాసంలో నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సి.దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై వారు చర్చించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎఐసిసి నాయకత్వానికి తెలియజేశారు. మున్సిపల్ తరువాయి 2లో

## పెరూ అధ్యక్షుడిగా వామపక్ష నేత బాల్‌కాజర్



**లిమా:** పెరూ దేశాధ్యక్షుడుగా వామపక్ష నాయకుడు జోస్ మరియా బాల్ కాజర్ జలద (83) బాధ్యతలు చేపట్టారు. మితవాద నాయకుడు జోస్ జెరీ పీకలోతు అవినీతి ఆరోపణల్లో మునిగిపోవడంతో పార్లమెంటు ఆగ్రహానికి గురై పదవీచ్యుతుడయ్యారు. ఆయన స్థానంలో పెరూ దేశ పార్లమెంటు వామపక్ష నాయకుడు, వృద్ధనేత బాల కాజర్‌ను అధ్యక్ష పదవిలో నియమిస్తూ పార్లమెంటు ఆయనకు అనుకూలంగా ఓటు వేసింది. ఐతే ఆయన తాత్కాలిక ప్రాతిపదికపై ఆ బాధ్యతలు నిర్వహిస్తారని పార్లమెంటు వర్గాలు పేర్కొన్నాయి. గడచి పది సంవత్సరాలుగా పెరూదేశంలో తీవ్ర రాజకీయ అస్థిరత నెలకుని ఉంది. ఈ కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడింది. కొత్త అధ్యక్షుడు బాల్ కాజర్ జలద 2021 నుండి పెరూ పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు. ఆయన న్యాయవాది, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. రాజకీయవేత్త. ఫ్రీ పెరూ పార్ల తరపున పార్లమెంటుకు ఎన్నికైన బాల్ కాజర్ 2022 జూన్‌లో ఆ పార్టీకి తరువాయి 12లో



## సైబీరియన్ కొంగలు నాలుగేళ్ళకొచ్చేశాయ్

- వేల కిలోమీటర్ల ప్రయాణించి ఖమ్మం జిల్లా చింతపల్లిలో అతిథుల విడిది
- శతాబ్దానికి పైగా కొనసాగుతున్న ఆనవాయితీ
- అధికారులు పట్టింపులేక కోతుల బెడదతో కొంగల బెదురు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్



చూడముచ్చటైన శరీరాకృతి... ఖండాంతరాలు దాటే బలం, రెం డు అడుగుల ఎత్తు కర్ర పుల్ల లాంటి పొడవాటి కాళ్లు, పెద్ద పెద్ద రెక్కలు, బారు ముక్కు కలిగి మూడు రంగులతో ముచ్చ గొల్పుతాయి. వేల కిలోమీటర్లు దాటి వచ్చిన సరిగ్గా తిరిగి పయనించగలిగే అద్భుతమైన జ్ఞాపకశక్తి.. ఇవన్నీ వేటి గురించి అనుకుంటున్నారా? అదేనండి విదేశీ నుంచి చింతపల్లికి ప్రతి ఏటా వచ్చే సైబీరియన్ మంచు కొంగలు. శతాబ్దానికి పైగా అనవాయితీ కొనసాగినప్పటికీ, నాలుగేళ్ల తర్వాత మరల చేరుకోవడంతో గ్రా మంలో సందడి తరువాయి 2లో

## టిజిఎస్‌పిడిసిఎల్‌లో 8 మంది ఇంజనీర్లపై సస్పెన్షన్ వేటు

ప్రజాపక్షం/హైదరాబాద్

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న 8 మంది టిజిఎస్‌పిడిసిఎల్ ఇంజనీరింగ్ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఏడిఇలు, ఏఇలు, సబ్ ఇంజనీర్లు ఉన్నారు. యాంటీ బ్రైబరీ సెల్‌కు వచ్చిన ఫిర్యాదులపై ఇంటెలిజెన్స్ విభాగం విచారణ చేపట్టి, కీలక వివరాలను సేకరించింది. కొత్త కనెక్షన్లు, ప్యానెల్ బోర్డుల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు వంటివాటికి విద్యుత్ ఉద్యోగులు లంచాలు తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఫోన్ పే వంటి డిజిటల్ పేమెంట్ ద్వారా లంచాలు స్వీకరించినట్లు ఆధారాలు లభ్యమవడంతో అధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. వీరి అవినీతి భాగోతంపై డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారుల హస్తంపై విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

## 37మంది గని కార్మికులు మృతి

**అబుజా :** సెంట్రల్ నైజీరియాలోని ఒక సీసపు గనిలో కార్బన్ మోనాక్సైడ్ వ్యాపించడంతో ఉక్కిరిబిక్కిరై 37 మంది కార్మికులు మరణించారు. మరణించిన వారంతా 20 నుండి 40లోపు వయసుగల కార్మికులే. వీరిలో ఎక్కువ మంది ముస్లింలే. ప్లాటూ రాష్ట్రం వేస్ పట్టణం వెలుపల కంపానీ కమ్యూనిటీలో ప్రభుత్వ జోక్యం లేని ప్రైవేటు కంపెనీ గనిలో తవ్వకాలు చేస్తుండగా గురువారం ఉదయం తెల్లారకముందే ఈ ప్రమాదం సంభవించింది. ఆ తర్వాత భద్రతా సిబ్బంది ఈ గనిని మూసివేశారు. సాలిడ్ యూనిటీ నైజీరియా లిమిటెడ్ కంపెనీ ఈ గనిని నిర్వహిస్తోంది. నైట్ షిఫ్ట్ పూర్తి కావడానికి కొద్దిసేపు ముందు ఈ ఘటన జరిగింది. ఈ గనిలోకి గాలి వెలుతురూ ప్రవేశించదు. ఈ ఘటనలో విషవాయువు పీల్చిన మరో 25 కార్మికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వ అధికారులు, ''చాలా కాలంగా ఈ గని నిద్రాణంగా ఉండిపోయింది, ఇదొక సీసపు గని కాగా ఇందులో విషవాయువులు వ్యాప్తి చెంది ఉన్నాయి'' అని పేర్కొన్నారు. ఇంకా ఎంతమంది గనిలో ఉన్నారనే విషయం తెలియకపోవడంతో ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ప్రమాదకరమైన విషవాయువులు వెదజల్లే ఈ గనిలోంచి విలువైన ఖనిజాలు తవ్వి తీసుకోవాలని భావించి అనేకమంది స్థానికులు అక్రమంగా గనిలోకి ప్రవేశించి తవ్వకాలు చేస్తున్నారు. తెలియకపోవడంవల్ల విషవాయువు బారినపడతున్నారని నైజీరియా ఘన ఖనిజాల మంత్రి డెలే అలకే చెప్పారు. రెండు సంవత్సరాల క్రితం నిగర్ రాష్ట్రంలోని ఒక బంగారు గనిలో కూడా అనేక పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుని మరణించారు.

## పాకిస్థాన్‌లో పేలుడు : 16 మంది మృతి




**కరాచీ:** పాకిస్థాన్ కరాచీ నగరంలోని ఒక భవంతిలో గ్యాస్ లీకేజీ కారణంగా పెద్ద పేలుడు సంభవించింది. ఈ పేలుడులో 16 మంది మరణించారు. మరో 14 మంది గాయపడ్డారు. మరణించినవారిలో పిల్లలు కూడా ఉన్నారు. గురువారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో భవనం మొదటి అంతస్తులో ఈ ప్రమాదం జరిగింది. పాకిస్థాన్‌లో గురువారంనాడు రంజాన్ పవిత్రమాసం ప్రారంభమైంది. ఈ మాసం మొదటిరోజున ఓల్ బజార్ ప్రాంతంలో అందరూ వేకువజామునే నిద్రలేచి ప్రార్థనలకు ఉపక్రమించిన సమయంలో ప్రమాదం జరిగింది. ఐతే దీనికి గల కారణం తెలియలేదని పోలీసులు చెప్పారు. పాకిస్థాన్‌లో గ్యాస్ కొరత తీవ్రంగా ఉంది. అనేక కుటుంబాలు ప్రధానంగా తక్కువ ఆదాయాలు గల కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వారంతా ఇళ్ళల్లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నారు. ఈ ప్రమాదంవల్ల భవనంలోని కొంతభాగం కూలిపోయింది. సహాయబృందాలు ఇంకా శిథిలాలను తొలగిస్తున్నాయి.

## గబాన్‌లో సోషల్ మీడియాపై నిషేధం

**లిబ్రవిల్లే :** సెంట్రల్ ఆఫ్రికా అట్లాంటిక్ తీరప్రాంత దేశం గబాన్‌లో సోషల్ మీడియాపై నిషేధం అమలులోకి తెచ్చారు. ఇక తదుపరి నోటీసు ఇచ్చేవరకూ దేశంలో సోషల్ మీడియాపై సస్పెన్షన్ అమలులో ఉంటుంది. ఆన్‌లైన్ కంటెంట్ కారణంగా దేశంలో తీవ్ర వైరుధ్యాలు పెరుగుతున్నాయని, ప్రజల్లో విభజనవాదం పెరుగుతోందని ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని, సైబర్ నేరస్థులు అసత్యాలు వ్యాప్తిచేస్తున్నారని, ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారని, వ్యక్తిగత డేటా కూడా ఇతరుల చేతుల్లోకి వెళుతూ అన్నీ బహిర్గతమవుతున్నాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. గబాన్ దేశంలో వాట్సాప్, టిక్‌టాక్, ఫేస్‌బుక్‌లు ప్రధానంగా ప్రాచుర్యం పొందాయి.

## బ్రిటన్ కింగ్ ఛార్లెస్–3 సోదరుడు ఆండ్రూ అరెస్ట్



**లండన్ :** లైంగిక నేరస్థుడు, అమెరికా ఫైనాన్సియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు కొనసాగించి రాజభవన కార్యాలయాన్ని రాసలీలలతో అపవిత్రం చేశాడన్న ఆరోపణలపై బ్రిటన్ మాజీ రాజు ఆండ్రూ ((66)ను థేమ్స్ వ్యాలీ పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 19 ఆయన పుట్టినరోజు కావడం మరో విశేషం. బ్రిటన్ మాజీ రాణి క్వీన్ ఎలిజిబెత్–2 రెండో కుమారుడు, రాజు ఛార్లెస్–3 తమ్ముడు ఆండ్రూ ఆల్బెర్ట్ క్రిస్టియన్ ఎడ్వర్డ్ మౌంట్ బాటెన్–విండ్సార్‌ను ఇంగ్లీష్ కౌంటీ నార్‌ఫోక్ ఉత్తరానగల సాండ్రింగ్‌హామ్ ఎస్టేట్ ప్యాలస్ నుండి అరెస్టు చేసినట్లు థేమ్స్ వ్యాలీ పోలీసులు ప్రకటించారు. ఎప్‌స్టీన్‌తో సన్నిహిత బంధం ద్వారా అనేకమంది స్త్రీలతో రాజభవన కార్యాలయంలోనే రాసలీలలకు పాల్పడినట్లు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో సాక్ష్యాలు కనిపించడంతో పోలీసులు ఈ ఆరోపణలపై ఆయనను కస్టడీలో ఉంచినట్లు పోలీసు అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా రాజు ఛార్లెస్–3 ఒక ప్రకటన చేస్తూ చట్టం తన పని తాను చేయాలన్నారు. ఐతే ఆండ్రూను అరెస్టు చేస్తున్న విషయాన్ని ముందుగానే రాజ కుటుంబీకులకు, బంకింగ్‌హామ్ ప్యాలస్ వర్గాలకు పోలీసులు తెలియజేయలేదు. ఆయన అరెస్టుతో ఆయన మాజీ భార్య, రచయిత్రి సారా ఫెర్గూసన్, పిల్లల భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనపై విచారణ చేస్తామంటే తమకేమీ అభ్యంతరం లేదని కొద్ది రోజుల క్రితమే బంకింగ్‌హామ్ ప్యాలస్‌లోని రాజకుటుంబ సభ్యులు సంసిద్ధత వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థకు తమ మద్దతు తెలియజేశారు. బ్రిటన్ రాజు ఛార్లెస్ కూడా తన తమ్ముడిపై విచారణ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. చట్టానికి ఎవ్వరూ అతీతం కాదు అని బ్రిటన్ ప్రధానమంత్రి కీవ్ స్టార్‌మర్ వ్యాఖ్యానించిన తర్వాత గురువారం ఉదయం ఎనిమిది గంటలకే యూనిఫాం లేకుండా సివిల్ డ్రస్సులో పోలీసులు అధికారులు ఎనిమిదిమంది ప్యాలస్‌లోకి ప్రవేశించి అరెస్టు తంతు పూర్తి చేశారు. 2001 నుండి 2011 మధ్య కాలంలో స్త్రీల అక్రమ రవాణా, లైంగిక దాడులు వంటి విషయాల్లో ఆయన పాత్రపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బ్రిటన్ రాజకుటుంబ చరిత్రలో ఈ అరెస్టు ఒక మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను అమెరికా న్యాయవిభాగం బహిర్గతం చేసిన తర్వాత ఆండ్రూ రాచకుటుంబ విడిది విండ్సార్‌ను వదిలిపెట్టి నెలరోజుల క్రితం సాండ్రింగ్‌హామ్ ఎస్టేట్‌కు వెళ్ళిపోయారు. ఎప్‌స్టీన్‌తో ఆయన ఈ–మెయిల్స్, లేఖాయణం సాగించారు. అనేకమంది యువతులను ఎప్‌స్టీన్ ఆయనకు సరఫరా చేశాడన్నది ఆరోపణ. ఆయన భార్య,కుమార్తెల ఫొటోలు కూడా చివరకు ఎప్‌స్టీన్ చేతికి వెళ్ళాయి.

## యూన్‌సుఖ్ యోల్‌కు యావజ్జీవ శిక్ష



**సియోల్ :** ప్రతిపక్షాలను అణచివేసి,మార్షల్ లా ద్వారా ఏకఛత్రాధిపత్యం సాగించాలని కుట్రచేశారన్న నేరంపై దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్‌సుఖ్ యోల్ (66)కు ఆ దేశ ఉన్నత న్యాయస్థానం జీవితకాల జైలుశిక్ష విధించింది. ఈమేరకు సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ న్యాయస్థానం గురువారం తీర్పు ప్రకటించింది. తీర్పు ప్రకటించిన సమయంలో కోర్టు వెలుపల ఆయన మద్దతుదారులు నిరసన ప్రదర్శన జరిపారు. ఆయనకు శిక్ష విధించవద్దని, విడుదల చేయాలని వారు నినాదాలు చేశారు. రాజ్యాంగ బద్ధమైన పరిపాలనా వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తే అధికారంలో ఉన్న దేశాధ్యక్షుడు కూడా తిరుగుబాటు ఆరోపణలపై అరెస్టుకు అర్హుడేనని న్యాయస్థానం ప్రకటించింది. ఆయన ఒక పథకం ప్రకారం ఈ కుట్ర చేయలేదని, కుట్ర సవివరంగా లేదని, మార్షల్ లా ప్రకటన వల్ల ఎలాంటి ప్రాణనష్టం దేశంలో వాటిల్లలేదని అందువల్ల ఆయన మరణశిక్షకు అర్హుడు కాదని తెలిపింది. కాగా దక్షిణ కొరియా జాతీయ పార్లమెంటు స్పీకర్ వూ–వొన్–షిక్ ఒక ప్రకటన చేస్తూ ఇప్పటికైనా తప్పు చేశానని జాతికి యోల్ క్షమాపణ చెప్పాలని కోరారు. 2022 మే నెలలో పీపుల్స్ పవర్ పార్టీ అభ్యర్థిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో గెలిచి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు యోల్. దేశాధ్యక్ష పదవిలో ఉండగా 2024 డిసెంబరు 03వ తేదీ అర్ధరాత్రి మార్షల్ లా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత దేశంలో తీవ్ర గందరగోళం చెలరేగింది.

సొంత పార్టీలోనే తిరుగుబాటు వచ్చింది. అర్ధరాత్రివేళ వేలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలతో మార్షల్ లా ప్రకటనను వ్యతిరేకించారు. దీంతో అధ్యక్షుడు యోల్ నాలుగు గంటల వ్యవధిలోనే మార్షల్ లా ను రద్దుచేస్తూ ఉత్తర్వులు వెనక్కు తీసుకున్నారు. డిసెంబరు నాలుగోతేదీన పార్లమెంటు మార్షల్ లా ఎత్తివేస్తూ తీర్మానం చేసింది. డిసెంబరు 14న పార్లమెంటు అభిశంసన తీర్మానం చేసింది. 2025 జనవరి 14న పదవిలో ఉండగానే ఆయన అరెస్టయ్యారు. దేశంలో ఇలాంటి ఘటన ఇదే మొదటిసారి. 2025 ఏప్రిల్ 4 వ తేదీన పార్లమెంటు తీర్మానాన్ని కోర్టు సమర్థించింది. జూన్ 3వ తేదీ ఎన్నికల్లో దేశంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టారు. 14 నెలల స్వల్ప వ్యవధిలోనే న్యాయస్థానం ఆయన కేసును విచారణ చేసి తుది తీర్పు ప్రకటించింది. మార్షల్ లా తిరుగుబాటు ప్రకటనకు ఆయన నాయకత్వం వహించారని కోర్టు నిర్ధారించింది.

ప్రత్యేక న్యాయవాది యోల్‌కు మరణశిక్ష విధించాలని కోరారు. కానీ అందుకు న్యాయస్థానం తిరస్కరించింది. 'తిరుగుబాటు' అనే పదానికి చట్టబద్ధంగా ఇచ్చిన నిర్వచనానికి సరిగ్గా సరిపోయేట్టుగా ఆయన చర్యలున్నాయని కోర్టు నిర్ధారించింది. కొరియా చట్టం ప్రకారం ఈ నేరానికిగాను మరణశిక్ష, కఠోరశ్రమతో కూడిన జీవిత ఖైదు, శ్రమలేని జీవితకాల జైలుశిక్ష అనే మూడు శిక్షలు ఉన్నాయి. మొదటి రెండింటినీ కోర్టు తిరస్కరించింది. యూన్ దేశంలో మార్షల్ లా ప్రకటించిన 443 రోజుల తర్వాత కోర్టు ఆయనకు జీవితకాల జైలుశిక్ష తీర్పు ప్రకటించింది.



## రాకెట్ లాంచర్లతో ఉ.కొరియా భారీ ప్రదర్శన

**ప్యాంగ్‌యాంగ్ :** ఉత్తర కొరియాలో అధికార వర్కర్స్ పార్టీ నైన్త్ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా దేశ రాజధాని ప్యాంగ్‌యాంగ్‌లో 50 రాకెట్ లాంచర్లతో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ ప్రదర్శనపై దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎంతో గొప్ప ప్రశంసలు కురిపించారు. ఈ ప్రదర్శన ఎంతో గొప్పగా గంభీరంగా ఆకర్షణీయంగా ఉందని, దేశ శక్తిసామర్థ్యాలను చాటిచెప్పిందని పేర్కొంటూ త్వరలోనే తదుపరిదశ రక్షణ సామర్థ్య ప్రణాళికను ప్రకటిస్తామని చెప్పారు. రాబోయే కాంగ్రెస్‌లో మిలిటరీ నిర్మాణం, ఆయుధ నిర్మాణ ప్రణాళిక వివరిస్తామన్నారు. భారీ సంఖ్యలో మ్యూనిషన్ కార్మికులు 50 రాకెట్ లాంచర్లతో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

## రక్షణ ఒప్పందాలపై నిర్ణయాత్మక చర్యలు తీసుకోండి

### బంగ్లాదేశ్ ప్రధానిని కోరిన ట్రంప్

**వాషింగ్టన్ :** బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా ఫిబ్రవరి 17వ తేదీన ప్రమాణస్వీకారం చేసిన బిఎన్‌పి చైర్మన్ తారిఖ్ రెహ్మాన్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అభినందనలు తెలియజేశారు. ఆయన పరిపాలనలో అమెరికా–బంగ్లాదేశ్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం కాగలవన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన మేలైన ఆయుధాలు బంగ్లాదేశ్ సైనిక బలగానికి అందుబాటులోకి వచ్చేవిధంగా సాధారణ రక్షణ ఒప్పందాలను పూర్తిచేసేందుకు నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు దేశాల మధ్యా రక్షణ–వాణిజ్యపరమైన ఒప్పందాలు చేసుకోవడం ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టవంతం చేయాలని తారిఖ్ రెహ్మాన్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్త రాజకీయ నాయకత్వం సారథ్యంలో అమెరికాతో వాణిజ్యబంధం మరింత బలోపేతం కాగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వాణిజ్య ఒప్పందాల అమలు ద్వారా రెండు దేశాల్లో కార్మికులు,రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ''మీ చరిత్రాత్మకమైన విజయంపట్ల అమెరికా ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నా, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా మీ పదవీకాలం విజయవంతం కావాలని ఆశిస్తున్నా'' అని తారిఖ్ రెహ్మాన్‌కు రాసిన లేఖలో ట్రంప్ ఆకాంక్షించారు. బంగ్లాదేశ్ విదేశీమంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా ఈ లేఖను గురువారం ప్రచురించింది. 50 మంది మంత్రివర్గంతో తారిఖ్ రెహ్మాన్ ప్రభుత్వం బుధవారం కొలువుదీరింది. దేశ ప్రయోజనాలు, జాతీయ ఐక్యత, సర్వసమానత్వం, అవినీతి నిర్మూలన ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం పనిచేస్తుందని తారిఖ్ రెహ్మాన్ ప్రకటించారు.

## భారత్ భయపడదు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఎఐకు ఒక బహిరంగ ఆకాశాన్ని ఇవ్వాలన్నారు. కానీ దాని నియంత్రించే అధికారం మానవ చేతుల్లోనే ఉండాలని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా జిపిఎస్ ఉదాహరణను విపులీకరించారు. నావిగేషన్ సాధనం తీసుకోవాల్సిన దిశలపై సూచనలను ఇస్తుందన్నారు. అమితే తుది నిర్ణయం దాని వినియోగదారుడిదేనన్నారు. నేడు మానవత్వం కృత్రిమ మేధను ఏ దిశగానైతే తీసుకెళుతుందో అదే మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని మోదీ వివరించారు. ఆయన ఈ సందర్భంగా పిల్లల భద్రత ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ సదస్సు సందర్భంగా మూడు భారతీయ కంపెనీలు వారి ఎఐ మోడల్స్, యాప్స్‌ను ప్రారంభించాయని, ఇవి యువత ప్రతిభను ప్రతిబింబిస్తాయన్నారు. భారతదేశం అందించే పరిష్కారాల లోతు, వైవిధ్యాన్ని ప్రదర్శిస్తాయని మోదీ తెలిపారు. భారతదేశం సాంకేతికపరిజ్ఞానాన్ని నిర్మించడమే కాకుండా, దానిని అపూర్వమైన వేగంతో స్వీకరిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. కృత్రిమ మేధ అంటే ఒక పరివర్తన శక్తి అని మోదీ ఉద్ఘాటించారు. అది లక్ష్యాలను దూరంచేస్తే అది విధ్వంసానికి దారితీస్తుందని, బాగా ఉపయోగించినట్లయితే అది పరిష్కారమార్గాలను ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయక, భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్గే, మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రామ్‌గూలం, క్రొయేషియా ప్రధానమంత్రి ఆండ్రేజ్ ప్లెన్‌కోవిక్, సెర్బియా ప్రెసిడెంట్ అలెక్సందర్ వుసిక్, సీచెల్లెస్ వైస్‌ప్రెసిడెంట్ సెబాస్టియన్ పిల్లే, ఈస్టోనియా ప్రెసిడెంట్ అలర్ కరిస్, ఫిన్లాండ్ ప్రధానమంత్రి పెట్టెర్రి ఓర్పో తదితరులు ఉన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి విఘాతం

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు సహాయం చేయడం అర్థవంతమైన చర్య అని, కానీ, కానీ ఆర్థిక స్థోమత ఉన్నవారికీ, లేనివారికీ తేడా లేకుండా ఉచితాలు ఇవ్వడం సరైందా? అంటూ సిజెఐ ప్రశ్నించారు. ఈ మేరకు తమిళనాడు విద్యుత్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉండి కూడా డబ్బు పంపిణీ చేయడంపై సిజెఐ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిధులను సాగునీరు, విద్యుత్ వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులకు ఎందుకు కేటాయించకూడదని అడిగారు. డైరెక్ట్ క్యాష్ ట్రాన్స్‌ఫర్ (నగదు బదిలీ) విధానాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ప్రజలు గౌరవంగా బతకడానికి మీరు ఉపాధి మార్గాలను సృష్టించాలి. ఉదయం లేచినప్పటి నుంచి ఉచిత ఆహారం, గ్యాస్, విద్యుత్ ఇస్తూ నేరుగా ఖాతాల్లోకి నగదు జమ చేస్తుంటే, ప్రజలు ఎందుకు పని చేస్తారు? ప్రతిదీ ఉచితంగా దొరుకుతున్నప్పుడు వారు ఏం పని చేస్తారు. మనం చేస్తున్నది దేశ నిర్మాణమేనా?' అని సిజెఐ ప్రశ్నించారు. 'మేము కేవలం తమిళనాడు గురించి మాత్రమే మాట్లాడటం లేదు. ఇది దేశం మొత్తానికి సంబంధించిన విషయం. మనం ఎలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాం. విద్యుత్ బిల్లులు చెల్లించగలిగే వారు, అట్టడుగు వర్గాల మధ్య వ్యత్యాసం ఏది? ఒక సంక్షేమ ప్రభుత్వంగా అట్టడుగు వర్గాలకు ఉపశమనం కలిగించాలనుకోవడం మంచిదే. కానీ, చెల్లించే స్థోమత ఉన్నవారిని, లేనివారిని మధ్య ఎటువంటి వ్యత్యాసం చూపకుండా పంపిణీ చేయడం సంతృప్తిపర్చే విధానం కాదా?. దేశవ్యాప్తంగా ఇలా జరుగుతుండటం చూస్తుంటే, మాకు కూడా కొన్నిసార్లు బాధేస్తుంది' అని సిజెఐ ఆవేదన వ్యక్తం చేశారు.

**లాభాపేక్ష వద్దు– స్థోమత ఉన్న వారి నుంచి వసూలు చేయండి**

దేశంలోని చాలా రాష్ట్రాలు ఇప్పటికే రెవెన్యూ లోటుతో ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను పక్కనబెట్టి ఉచితాల పంపిణీ చేయడం ఆర్థిక వ్యవస్థకు భారం అవుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఆదాయ మిగులు రాష్ట్రం అయినప్పటికీ, ఆ మొత్తాన్ని రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన బాధ్యత మీకు లేదా? అని తమిళనాడు ప్రభుత్వాన్ని సిజెఐ ప్రశ్నించారు. పిల్లలకు విద్య అందించడం, మెడికల్ కాలేజీల్లో సీట్లు సాధించిన పేద విద్యార్థులకు సహాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, అయితే సంపన్నులకు కూడా ఉచితాలు అందడంపై సిజెఐ ప్రశ్నలు కురిపించారు. ఇలాంటి విధానపరమైన అంశాలను రాష్ట్రాలు పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నం కాలేదా? అని అడిగారు. సేవలు పొందే వ్యక్తి తప్పనిసరిగా చెల్లింపులు చేయాలనేది ప్రాథమిక సూత్రమని సిజెఐ పేర్కొన్నారు. రాష్ట్రాలు లాభాపేక్షతో ఉండాలని తాము చెప్పడం లేదని, కనీసం స్థోమత ఉన్న వారి నుంచి ఖర్చులనైనా వసూలు చేయాలని సూచించారు.

## నిలిచిపోయిన ఆ ఇండ్లకు 'ఇందిరమ్మ' పథకం అమలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం అమలులో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వాల హయాంలో (పాత ఇందిరమ్మ లేదా గృహలక్ష్మి పథకం కింద) బేస్‌మెంట్ దశ వరకు నిర్మాణాలు చేపట్టి, నిధులు అందక నిలిపివేసిన ఆ నిర్మాణాలను పూర్తి చేసేందుకు లబ్ధిదారులకు ప్రస్తుత ఇందిరమ్మ పథకంలో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిబంధనల ప్రకారం, ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటును కల్పించింది. దీనికి సంబంధించిన నిబంధనలను సడలించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాత నిర్మాణ లబ్ధిదారులు నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉంటుంది.

**విస్తీర్ణం పెంపు తప్పనిసరి:** ఇందిరమ్మ ఇళ్ల నిబంధనల ప్రకారం ఇంటి వైశాల్యం 400ల నుండి 600 చదరపు అడుగుల మధ్య ఉండాలి. పాత బేస్‌మెంట్ 400 చదరపు అడుగుల కంటే తక్కువగా ఉంటే, అదనపు ప్లింత్ బీములు వేసి దీనిని పెంచాల్సి ఉంటుంది. కాగా బేస్‌మెంట్ దశ ఇప్పటికే పూర్తయి నందున, దీనికి సంబంధించిన నిధులను విడుదల చేయబోరు.

మిగిలిన రూ.4లక్షలను మూడు విడతల్లో అందజేస్తారు:

రూఫ్ లెవల్ పూర్తికాగానే రూ. 1 లక్ష

రూఫ్ కాస్టింగ్ స్లాబ్ దశలో రూ. 2 లక్షలు

నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష

360 డిగ్రీల తనిఖీ: లబ్ధిదారుల అర్హతను ప్రభుత్వం మరోసారి 360ఓ వెరిఫికేషన్ పద్ధతిలో క్షుణ్ణంగా ధృవీకరించిన తర్వాతే నిధులను విడుదల చేస్తుంది.

**అర్హులకే ప్రాధాన్యం :** ముఖ్యంగా గృహలక్ష్మి పథకంలో సాయం అందక నిరాశలో ఉన్నవారికి ఈ నిర్ణయం పెద్ద ఊరటనివ్వనుంది. ఎం.డి. ప్రభుత్వం, లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిఒ నిబంధనలను సడలిస్తూ ఈ వెసులుబాటు కల్పించింది.

## కూంబింగ్ నిలిపివేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చెట్టును తొలగించాలంటే, మరో ప్రాంతంలో కొత్త మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలనే గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును ఆసరాగా చేసుకోవడం సమంజసం కాదన్నారు. అడవిలో ప్రకృతి సహజంగా పెరిగిన చెట్లను కొట్టేసి, ఇతర ప్రాంతంలో అన్ని మొక్కలను పెంచడం సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్‌కు ఖనిజ సంపదను అప్పగించేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని కూనంనేని విమర్శించారు. నక్సల్స్ పేరు చెప్పి మానవ హననానికి పాల్పడడం మానవత్వానికే మాయని మచ్చ గా అభివర్ణించారు. విశాల దృక్పథంతో ఆలోచించి మావోయిస్టులను జనజీవన స్రవంతిలో తీసుకురావడానికి ప్రభుత్వం కూడా కృషి చేయాలని సాంబశివరావు అన్నారు.

## మెరుపు వేగమేదీ?

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో ఆదాయం సమకరని పరిస్థితి నెలకొంది. సకాలంలో పౌర సేవలు అందించకుండా నిర్లక్ష్యం వహించడంతో అటు ప్రభుత్వంపై వ్యతిరేకతతో పాటు ఇటు ఇబ్బందులు కలిగిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**విభజన తెచ్చిన వింత చిక్కులు..**

భవన నిర్మాణ దారఖాస్తుదారులకు అధికారులకు పగటిపూటనే చుక్కలు చూపిస్తున్నారు. గత నవంబర్, డిసెంబర్ నెలల్లో వార్డుల పునర్విభజన, అనంతరం జోన్‌ల విభజన ప్రక్రియలతో టౌన్ ప్లానింగ్ ఫైళ్ల నిర్వహణ పూర్తిగా స్థంభించింది. వార్డుల పునర్విభజన సమయంలో అధికారులు ఆ ప్రక్రియలో నిమగ్నమవడంతో అనుమతుల పరిశీలన ఆగిపోయింది. తర్వాత జోన్‌ల మార్పులతో ఫైళ్ల బదిలీలు జరిగి మరింత ఆలస్యం చోటుచేసుకుంది. సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు, మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని ఎల్.బి.నగర్, ఉప్పల్ జోన్‌లలో దరఖాస్తుదారులు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నారు. కూకట్‌పల్లి జోన్ నుంచి కుత్బుల్లాపూర్ జోన్‌కు సుమారు 50 ఫైళ్లు బదిలీ అయినప్పటికీ, ఇప్పటివరకు పరిష్కారం కానట్లుగా తెలుస్తోంది. వార్డుల విభజన పూర్తయిన తర్వాత జోన్ల విభజనతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. గత మూడు నెలల నుంచి టౌన్ ప్లానింగ్ ఫైళ్ల నిర్వాహణ ప్రక్రియ స్థంభించిపోయింది.

**ప్రజావాణిలోనూ పరిష్కారం లేదు**

కప్రా సర్కిల్‌కు చెందిన ఒక దరఖాస్తుదారు భవన నిర్మాణ అనుమతి కోసం సమర్పించిన ఫైల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్, సిటీ ప్లానర్ స్థాయిలో పరిశీలన పూర్తయ్యాక జోనల్ కమిషనర్ వద్ద పెండింగ్‌లో పడిపోయింది. ఈలోపు జోన్‌ల విభజన జరిగి ఫైల్ మరో జోన్‌కు బదిలీ అయింది. ఉప్పల్ జోనల్ కమిషనర్ దాదాపు పక్షం రోజులు సెలవుల్లో వెళ్లారు. ఉమ్మడి జిహెచ్‌ఎంసిలో వార్డుల పునర్విభజనలో తలమునకలైన జోనల్ కమిషనర్ ఫైళ్లను పట్టించుకోలేదు. దీంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కుంటున్న దరఖాస్తుదారులు ప్రజావాణిలో సైతం తమకు భవన నిర్మాణా అనుమతులు మంజూరు చేయాలని మొర పెట్టుకున్నారు. అయినా అధికారులలో చలనం రాలేదు.

**ముగియనున్న శుభ దినాలు – దరఖాస్తుదారుల్లో ఆందోళన**

సంక్రాంతి పండగ తర్వాత పనులు ప్రారంభించాలని ప్రణాళికలు తయారు చేసుకున్న నిర్మాణదారులకు అధికారుల తీరు ఆశనిపాతంగా మారింది. సంక్రాంతి అనంతరం శుభ దినాలు వచ్చినా పనులు ప్రారంభించలేని పరిస్థితులు నెలకొన్నా యి. ఈలోపు శుభ దినాల గడువు దగ్గర పడుతుండటంతో నిర్మాణదారులు ఆందోళనకు గురవుతున్నారు.

**అమలుకు నోచుకొని సిటిజన్ చార్టర్..**

సిటీజన్ చార్టర్ ప్రకారం.. భవన నిర్మాణ అనుమతులు 21 పని రోజుల్లో మంజూరు చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులు సంబంధించిన పత్రాలు సమర్పించని పక్షంలో అన్నే రోజులలో తిరస్కరించాల్సి ఉంటుంది. కాని ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు. కొన్ని జోన్‌లలో అన్ని పత్రాలు సరిగ్గా సమర్పించినా, తిరిగి డాక్యూమెంట్స్ కాల్ ఫర్ చేయాలని దరఖాస్తులను తిప్పి పంపుతున్నారు. దీంతో కింది స్థాయి అధికారులు, ఉన్నతాధికారుల తీరుతో తలలు పట్టుకుంటున్నారు. భవన నిర్మాణ అనుమతుల మంజూరులో ప్రభుత్వం మెరుపు వేగంతో మంజూరు చేస్తామని ప్రకటన కాగితాలకే పరిమితమవుతోంది. అయినా అధికారుల తీరుతో ఫైళ్లు పరిష్కారానికి నోచుకోవడం లేదు.

## రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాలపై రాష్ట్ర నాయకులను రాహుల్ గాంధీ, ఖర్గే అభినందించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించామని, తెలంగాణకు పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి తాము కట్టుబడి ఉన్నామని ఖర్గే అన్నారు. ప్రజా తెలంగాణ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకత్వం తెలంగాణ సమగ్ర, సమాన అవకాశాల అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా 'తెలంగాణ రైజింగ్–2047' విజన్, దాని వ్యూహాత్మక రోడ్ మ్యాప్‌పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, కీలక వాగ్దానాల అమలు, విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పురోగతి, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు, నిర్మాణాత్మక సంస్కరణలపై అధిష్టానానికి సమగ్రంగా సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న అంకిత భావాన్ని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. డిసెంబర్ 2023లో 'ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం' కొలువుదీరినప్పటి నుంచి మహిళలు, రైతులు, యువత సాధికారత కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలను నాయకత్వానికి సిఎం వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, జిల్లాలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తున్న విశేష ప్రజా మద్దతు, తదితర అంశాలను రేవంత్ రెడ్డి జాతీయ నాయకత్వానికి వివరించారు.

## నాలుగేళ్లకొచ్చేశాయ్!

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణం నెలకొంది. కానీ కోతుల బెడదతో కొంగలు భయం..భయంగా జీవనం సాగిస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు పట్టించుకోని అతిథులకు కోతుల చెర నుంచి విముక్తి కలిగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**శతాబ్ద కాలంగా విడిది...**

పచ్చని పంట పొలాలు, కురగాయల తోటలు చింతచెట్ల తోపులతో రమణీయమైన చెరువు, ఆహ్లాదకర వాతావరణంగా ఉన్న చింతపల్లిని శతాబ్ద కాలంగా విడిదిగా గుర్తించాయి. నాటి నుంచి నేటి వరకు ప్రతి జనవరి మాసంలో గ్రామానికి చేరుకునే కొంగలు జూన్ నెల వరకు విడిది చేసి వెళ్లిపోతాయి. సైబీరియా అత్యంత శీతల ప్రదేశం కావడంతో కొంగలు సంతానోత్పత్తికి ఆటంకం ఏర్పడుతుండటంతో సమ శీతోష్ణస్థితి ఉండే ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నాయి. ఈ కొంగలు అల్లంత దూరం నుంచి ఆడ, మగ జంటలుగా వచ్చి సహజీవనం చేస్తాయి. ఈ ఆరు నెలలు ఆడ కొంగలు గుడ్లు పెట్టి పిల్లలను పొదిగేవరకు మగ కొంగలు ఆహార అన్వేషణకు బైటకి వెళ్తాయి. ఇవి ఎక్కువగా చేపలను ఆహారంగా భుజిస్తుంటాయి. ఊరి పక్కన ఉన్న చెరువుతో పాటు పాలేరు. వైరా, పాకాల బయ్యారం, మహబూబాద్ తదితర ప్రాంతాలలో చెరువులు, ప్రాజెక్టులలోని చేపలను వేటాడతాయి. ఈ నేపథ్యంలో అరకిలోకిపైగా చేపను తీసుకువచ్చి, ఆడకొంగతో పాటు పిల్లలకు అందిస్తాయి. అలాగే కుతికలో నీటిని నింపుకొని వచ్చి అందిస్తాయి.

**గ్రామానికి మొదట పైలెట్ కొంగలు...**

ఈ కొంగల గుంపు జనవరిలో గ్రామానికి చేరుకోకముందే కొన్ని కొంగలు చింతపల్లి చేరుకొని ఇక్కడ పరిస్థితి ఎలా? ఉంది నివాసయోగ్యమేనా? అని క్షుణ్ణంగా గమనించుకొని సైబీరియాకు తిరిగి వెళ్లిపోతాయి. గుళ్ళు ఏర్పాటు చేసుకొని పిల్లలు పొదిగే అవకాశం ఉందని, అనుకుంటే మిగిలిన కొంగలను తీసుకొని వస్తాయి. ఈ సమయంలో మూడు విడతలుగా ఇక్కడికి వచ్చి వెళ్లేటప్పుడు అన్ని కలిసి వెళ్తాయి. వీటి జీవనం కూడా ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఆడ,మగ కొంగ ఉన్న గూటిలోకి మరో మగ కొంగ వస్తే ఇందులోని మగ కొంగ గొడవకు దిగుతుంది. పెద్ద పెద్ద శబ్దాలతో గోల చేస్తూ వచ్చిన కొంగను తరిమేసి, ఏర్పాటు చేసుకున్న గూడును తీసివేసి మకాం మారుస్తుంది. పిల్లలు పొదిగిన తర్వాత ఆడ,మగ కొంగలు వాటి పొడవైన రెక్కలతో ఎండతాపం నుంచి పిల్లలను కాపాడతాయి. ఇలా పిల్లలు పెద్దయి తమతో పాటు ఎంత దూరమైన ఎగురుతాయనే భరోసా వచ్చిన తర్వాత ఏర్పాటు చేసుకున్న గూళ్ళను తీసివేసి చింతపల్లికి ప్రాణమిల్లుతూ తిరిగి వెళ్లిపోతాయి.

**చింత తీర్చే చింతపల్లి...**

సైబీరియా నుంచి వేల కిలోమీటర్లు ప్రయణించి ఇక్కడికి చేరుకునే కొంగలకు ఎటువంటి ప్రాణ భయం లేకుండా గ్రామస్థులు ప్రత్యేక కట్టుబాట్లు విధించుకున్నారు. వాటికి హాని తలపెట్టడం గూళ్ళలో ఉన్న వాటిని పట్టుకోవడం, చంపడం, భయభ్రాంతులకు గురి చేయడం, వేటాడి భుజించండం వంటివి ఎవరు చేసినా గ్రామ బహిష్కరణ చేస్తారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు అటువంటి పనులు చేస్తే దేహశుద్ధి చేసి మరి పోలీసులకు అప్పగిస్తారు. ఇంతవరకు బాగానే ఉన్నా కొంగల ద్వారా దుర్వాసన వస్తుందని, ఇప్పటికే చాలమంది చెట్లను నరికివేశారు. దీనికి తోడు కోతుల బెడద కొంగలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొంగల గూళ్ళల్లోకి వెళ్లి అందులోని గుడ్లను పగలగొడుతున్నాయి. కొంగలతో పర్యాటక కేంద్రంగా గుర్తించినప్పటికీ అందుకు తగిన చర్యలు తీసుకోవడంలో అధికారులు జాప్యం వహిస్తున్నారు.

### సమస్యల పరిష్కారమే ఎజెండాగా

# ఎఐఎస్‌ఎఫ్ అలుపెరగని పోరాటం

విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

రాష్ట్ర విద్యా వ్యవస్థలో మార్పు రావాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఎఐఎస్‌ఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని, రాష్ట్ర విద్యావ్యవస్థలో మార్పు రావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవటం శోచనీయమన్నారు. గురువారం ఎఐఎస్‌ఎఫ్ జెండాను తక్కలపల్లి శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. పూర్వ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ఎఐఎస్‌ఎఫ్ కార్యదర్శి శివరామ కృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అమరవీరుల స్థూపం వద్ద భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎఐఎస్‌ఎఫ్ 2వ రోజు డెలిగేట్ల సమావేశానికి ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా తక్కలపల్లి శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా జాతీయ కార్యదర్శి దినేష్ శ్రీ రంగ రాజ్, పూర్వ ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటుకెల రామకృష్ణ, రఘురాం, గ్యార నరేష్ రహమాన్, నాగజ్యోతి, గ్యార క్రాంతి, లెనిన్, రాజు, ప్రవీన్, బరిగల వెంకన్న, ఎఐటియుసి రైతుసంఘం రాష్ట్ర నాయకులు యూసుఫ్, బాలరాజు, భూమయ్య, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు. ఇటీవల మరణించిన వామపక్ష, అభ్యుదవాద జాతీయ, రాష్ట్ర, జిల్లా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ నివేదికను చదివి వినిపించారు. రెండవ రోజు సభనుద్దేశించి ముఖ్యఅతిథి తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలకపక్షాలు కార్పొరేట్ శక్తులకు విద్యా వ్యవస్థను అప్పగించే కుట్ర చేస్తుందన్నారు. విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేలా ఎఐఎస్‌ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి దినేష్ శివలింగరాజన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రపంచీకరణలో భాగంగా అమెరికా ప్రపంచ దేశాల సహజ వనరులను దోచుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి విద్యా వ్యవస్థలపై కన్నేసి, నూతన విద్యా విధానం పాలసీ తీసుకువస్తూ మనుధర్మాన్ని దేశ ప్రజలపై రుద్దేలా ప్రణాళికలు చేస్తుందన్నారు. అనంతరం సౌహార్ధ సందేశాన్ని ఎఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అందించారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, ఎండిఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి, సిపిఐ నాయకులు రాజేశ్వర్, రాజురెడ్డి, రాజన్న, స్వరూపరాణి, గంగామణి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్, జిల్లా సహాయ కార్యదర్శి కువాల్, కార్తీక్, కోశాధికారి అనూష, నాయకులు హాసిని, కిషోర్, నిఖిల్, గౌతం, దిలీప్, ప్రవీన్, సోను, రాజ్, ఆకాష్, కృతిక్ పాల్గొన్నారు.

### కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు

# ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కూనంనేనికి అభినందనలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్ర స్ఫూర్తితో, ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయాల ఉత్సాహంతో కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ ఘన విజయం సాధించడం, ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బాధ్యతలను కైవసం చేసుకోవడం పట్ల కూనంనేని సాంబశివరావుకు సిపిఐ రాష్ట్ర మహిళా నేతలు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్‌లో కూనంనేని సాంబశివరావుకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంత్‌రావుకు శ్రామిక మహిళా ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్‌పావని, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణ కుమారి, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు పడాల నళిని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ పుష్పగుచ్ఛాలందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ శ్రేణులు చేసిన కృషి, పార్టీ శ్రేయోభిలాషులు, ప్రజలు కమ్యూనిస్టు పార్టీ పట్ల చూపిన అభిమానాన్ని ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు వారికి వివరించారు.

ఇదే ఒరవడిని భవిష్యత్‌లో కూడా కొనసాగించాలని మహిళా నేతలకు, పార్టీ శ్రేణులకు సాంబశివరావు సూచించారు.

### ఆరు గ్యారంటీలు.. 420 హామీలకు

# బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు, 420 హామీలు, డిక్లరేషన్లకు రానున్న 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తగిన నిధులను కేటాయించకపోతే, ఎక్కడికక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ గురువారం బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతుందని, కనీసం ఈ సారి ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనైనా అవసరమైన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌ను రూ.4వేలకు పెంచాలని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెలా రూ. 2500లను ఇలు అందజేయాలని, రైతు బంధును రూ 15 వేలకు పెంచాలని, నోటిఫికేషన్లను విడుదల చేయాలని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సరిపడ నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని కెటిఆర్ సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రజాపాలన పేరుతో మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ కింద ఈ రెండేళ్లలో పెళ్లి చేసుకున్న ఆడిబిడ్డల తల్లులందరికీ తులం బంగారం బాకీ పడ్డారని, యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డును ఇవ్వలేదని, విద్యార్థినులకు స్కూటీలు రాలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల బాకీ పేరుకుపోయిందని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉందని కెటిఆర్ అన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని, ఇప్పటికీ వాటి అమలుకు నిధులను కేటాయించకపోతే తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.

### ఢిల్లీ అజయ్ భవన్‌కు

# క్యూబా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు




**న్యూఢిల్లీ :** క్యూబా కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఉన్నతస్థాయి ముగ్గురు సభ్యుల ప్రతినిధి బృందం బుధవారం ఢిల్లీలోని సిపిఐ ప్రధాన కార్యాలయం అజయ్ భవన్‌ను సందర్శించింది. భారత కమ్యూనిస్టు నాయకులతో కీలక చర్చలు జరిపింది. గ్లోబల్ సౌత్ సమన్వయకర్తగా పనిచేస్తున్న ఐమీ డియాజ్ నెగ్రిన్ నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో హవానా ప్రావిన్స్ కమ్యూనిస్టు పార్టీ ప్రావిన్షియల్ బ్యూరో సభ్యుడు, సెసార్ హెర్నాండెజ్ గోన్సాలెస్, భారత్‌లో క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ ఉన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అనీ రాజా, కె.రామకష్ణ, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి నిషాసిద్ధూ పాల్గొన్నారు. లాటిన్ అమెరికా ప్రస్తుత రాజకీయ ఆర్థిక పరిస్థితులపై, ముఖ్యంగా క్యూబా ఎదుర్కొంటున్న సంక్షోభంపై ప్రతినిధి బృందం సిపిఐ జాతీయ నాయకత్వానికి వివరించింది. వెనిజులాపై అమెరికా దురాక్రమణ ఈ ప్రాంతాన్ని భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నమని, అదే సమయంలో క్యూబాపై దీర్ఘకాలిక ఆర్థిక నిర్బంధం, చమురు సరఫరా ఆంక్షలు ప్రజల దైనందిన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలు తీవ్ర ంగా దెబ్బతిన్నాయని తెలిపారు.

సిపిఐ నాయకత్వం క్యూబాతో తమ దీర్ఘకాలిక స్నేహాన్ని పునరుద్ఘాటిస్తూ... క్యూబా విప్లవానికి తన అచంచలమైన మద్దతు, సంఘీభావాన్ని పునరుద్ఘాటించింది. ఈ సమావేశం అంతర్జాతీయ ఐక్యత అవసరాన్ని మరింత బలంగా చాటి చెప్పిందని నాయకులు పేర్కొన్నారు.

### ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసం, పరిపాలనా దక్షతతో భారత చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మహానాయకుడు, స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. 'శివాజీ మహారాజ్ ప్రజల స్వాభిమానాన్ని కాపాడిన మహోన్నత నాయకుడు. సామాజిక సమానత్వం, మతసహనం, సుస్థిర పరిపాలనకు ఆయన ఆదర్శం. ప్రజల భద్రత, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించి స్వరాజ్య స్థాపన సాధించారు. ఆయన స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకం' అని అన్నారు. అన్యాయానికి ఎదురొడ్డి నిలబడే ధైర్యం, ప్రజలతో సన్నిహిత సంబంధం, శక్తివంతమైన పరిపాలన వ్యవస్థ నిర్మాణం శివాజీ మహారాజ్ ప్రత్యేకతలని ఆయన వివరించారు. యువతలో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించడానికి శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా పనిచేస్తోందని తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ ముందుకు సాగాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

# మే నెలలో కొత్త పార్టీ : కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గతంలో రాష్ట్ర మంత్రివర్గం ఎర్రవెల్లికి వెళ్తే,ఇప్పుడు ఢిల్లీకి వెళ్తుందని, అప్పటికీ, ఇప్పటికీ పెద్ద తేడా లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంత్రివర్గ సమావేశాలు సచివాలయంలో జరగాలన్నారు.ఆర్‌టిసి జెఎసి ఈనెల 24న చేపట్టిన చలో సచివాలయ కార్యక్రమానికి ఆమె మద్దతు ప్రకటించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ ఆర్‌టిసిని ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తోందని, మేఘా కృష్ణా రెడ్డికి మొత్తం ఆర్‌టిసిని ధారాదత్తం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

ఎలక్ట్రిక్ బస్సులల్లో కూడా ఆర్‌టిసి ఉద్యోగులే ఉండాలని కవిత కోరారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు ఉద్యోగుల తరఫున జాగృతి పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వంలో ఆర్‌టిసిని వెంటనే విలీనం చేయాలన్నారు. గత బిఆర్‌ఎస్ హయంలో 52 రోజుల పాటు ఆర్‌టిసి కార్మికుల సమ్మె జరిగిందని, 32 మంది చనిపోయినప్పటికీ ఆనాడు పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక సంఘాలను పునరుద్దరిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,ఆర్‌టిసికి చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఇప్పటి వరకు ఎంత మొత్తంలో ఆర్‌టిసికి చెల్లించారో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

**మే మొదటి వారంలో రాకీయ పార్టీ ఏర్పాటు :** మే మొదటి వారంలో మంచి ముహూర్తం చూసుకొని రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకంట్ల కవిత స్పష్టం చేశారు. ఆమె జర్నలిస్టులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలంగాణనే తమ పార్టీ మదర్ బోర్డ్ అని అన్నారు. తాను బోధన్, సిద్ధిపేట సహా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చన్నారు. తెలంగాణలో బిజెపి క్రమంగా కనుమరుగు అవుతోందన్నారు. ఎంపిటిసి , జెడ్‌పిటిసి ఎన్నికల్లో ఏదో ఒక పార్టీతో( ఫార్వర్డ్ బ్లాక్) కలిసి పోటీ చేస్తామని,జిహెచ్‌ఎంసి ఎన్నికల నాటికి తమ పార్టీకి వచ్చే గుర్తుపైనే పోటీ చేస్తామన్నారు. తమ పార్టీలో చేరేందుకు చాలా మంది బిఆర్‌ఎస్ నాయకులు ఆసక్తితో ఉన్నారన్నారు.

రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి విఫలమైన షర్మిలను పదే పదే ప్రస్తావించడం పట్ల కవిత అసహనం వ్యక్తం చేశారు. ఆమె బాగానే పని చేశారని, ఒక జాతీయ పార్టీకి ఎపిలో అధ్యక్షురాలిగా ఉన్నారని, కేవలం ఎపికి బదులుగా తెలంగాణ ఎంచుకున్నారన్నారు.మహిళలను తక్కువ చేసి చూపడం మంచిది కాదన్నారు. చిరంజీవి,దేవేందర్ గౌడ్ పేర్లను ఎందుకు ప్రస్తావించబోరని, రాజగోపాల్ రెడ్డి రాజకీయ పార్టీ పెడతానని,బిజెపిలో చేరారని, ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారని, ఇప్పుడు మళ్లీ పార్టీ పెడతానని చెబుతున్నారని, ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావించబోరని ఆయన ప్రశ్నించారు.

### ఓటరు జాబితాల సవరణపై ఇఆర్‌ఓలకు ప్రత్యేక శిక్షణ

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఎన్నికల అధికారులు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సిఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని సిఈఓ కార్యాలయంలో నాలుగు జిల్లాలకు చెందిన ఎన్నికల నమోదు అధికారులకు (ఈఆర్‌ఓ)లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 మంది అధికారుల భాగస్వామ్యం ఈ శిక్షణలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 50 మంది ఈఆర్‌ఓలు పాల్గొన్నారు. ప్రధానంగా ఓటరు జాబితాల నిర్వహణలో పాటించాల్సిన ఖచ్చితత్వం, కొత్తగా చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) విధివిధానాలపై ఈ సందర్భంగా అధికారులకు అవగాహన కల్పించారు.

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ :: మల్కాజ్‌గిరి జోన్**

NIT No. 09/EE-I/MKJZ/MMC/2025-26

**పని పేరు:** నిర్వహణ పనులు: ఇతరాలు-3, **అంచనా విలువ :** రూ.23.80 లక్షలు, **బిడ్ దాఖలుకు ప్రారంభ తేది & సమయం / బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ & సమయం:** 19.02.2026 & 10.30 AM, 23.02.2026 & 10.30 AM. **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 9154796465, 7995009098. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా @ https://www.tender.telangana.gov.in లో పంపవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-I, మల్కాజ్‌గిరి జోన్, ఎంఎంసి.

DIPR R.O. No. : 15594-PP/CL/ADVT/1/2025-26, Date: 19-02-2026

**సహాయ కమీషనర్ కార్యాలయం**

దేవాదాయ-ధర్మాదాయ శాఖ, నల్లగొండ జిల్లా.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా! శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ, హైదరాబాద్ గారి కార్యాలయ ఆర్‌సి. నెం. ఎఫ్5/1163/2026, తేది:24-01-2026 ద్వారా యాదాద్రి-భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలము, మహాదేవపురం గ్రామము, శ్రీ వేణుగోపాల గోపాల స్వామి దేవాలయమునకు వంశపారంపర్య కానీ ధర్మకర్తల మండలి (Trust Board Committee) నియామకము కొరకు ఆసక్తి గల, అర్హులైన వారినుండి ధరఖాస్తులు కోరుచూ నోటిఫికేషన్ జారీ చేసియున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 నందు గల 17 (3) పరిచ్ఛేదము మరియు సవరించిన చట్టం 33/2007 లోని తెలంగాణ ఆర్డినెన్సు నెం. 3/2016 ప్రకారము ప్రభుత్యము వారిచే నూతన ధర్మకర్తల మండలి నియామకము చేయబడును.

కావున ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తలుగా నియామకము కొరకు ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 20 రోజులలోగా దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 లోని 17 (3) పరిచ్ఛేదము నందు గల నిబంధనలలో పేర్కొనబడిన నమూనా ఫారము-II ద్వారా శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ జిల్లా కార్యాలయము వారికి, వారి వారి ధరఖాస్తులను పంపవలెను.

సం/- కె. భాస్కర్, సహాయ కమీషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా.

DIPR R.O. No. : 15650-PP/CL/ADVT/1/2025-26, Date: 19-02-2026

# కర్రె గుట్టలను శవాల గుట్టలుగా

# కాకుండా కాపాడుకుందాం

తెలంగాణ పౌర హక్కుల సంఘం





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కర్రె గుట్టలను మరోసారి శవాల గుట్టలుగా కాకుండా కాపాడుకుందామని తెలంగాణ పౌర హక్కుల సంఘం నేతలు పిలుపునిచ్చారు. హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో జరిగిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, సిఎల్‌సి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ గడ్డం, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు తదితరులు మాట్లాడుతూ గత రెండేళ్ళుగా కొనసాగుతున్న కగార్ యుద్ధంలో 90 ఎన్‌కౌంటర్లు, 1000 మందికి పైగా హత్యలు జరిగాయని వివరించారు. మరొకసారి కర్రెగుట్టలు వేలాది సాయుధ బలగాలతో చుట్టుముట్టబడి మరొక మారణకాండను చేయడానికి సిద్ధంగా ఉన్నాయని, కానీ ప్రజాస్వామిక వాదులుగా రాజ్యాంగానికి విలువనిచ్చే వ్యక్తులుగా ప్రధానంగా దేశంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉండి, కేంద్రం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ యుద్ధంలో భాగమవడం, హత్యాకాండను వ్యతిరేకించకుండా మద్దతుకు నిలబడడం చాలా విచారకరమన్నారు. 50 ఏళ్ళుగా కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని నిర్మూలిస్తామని ప్రత్యక్షంగా పలు దఫాలుగా ప్రకటిస్తూనే వారిని ఎదుర్కోలేక ఆ ఉద్యమంలోనే చీలిక తీసుకువచ్చి ఒక వైపు సరెండర్ విధానాన్ని, మరొక వైపు హత్యాకాండను 700 ల క్యాంపులతో ఎనిమిదిన్నర లక్షల బలగాలతో బస్తర్‌ను యుద్ధ భూమిగా మార్చేసారని తెలిపారు. ఇప్పుడు కూడా చుట్టుముట్టిన వేలాది బలగాలను వెనక్కి తీసుకొని, ఒక శాంతియుత వాతావరణం కోసం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని, మారణకాండను నిలువరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి శివధర్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌లు చొరవ తీసుకుని ఈ మారణకొండను తక్షణమ ఆపించవలసిందిగా పౌర హక్కుల సంఘం నేతలు కోరారు.



### జర్మన్ ప్రతినిధులతో ఐఎఫ్‌ఎటి నేత షేక్ సలావుద్దీన్ సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఏఐ సదస్సు సందర్భంగా జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ఆర్థిక సహకారం, అభివృద్ధి మంత్రిత్వ శాఖలో ఉప మంత్రి, పార్లమెంటరీ స్టేట్ సెక్రటరీతో పాటు ఇతర మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం జరిగిందని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్‌బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ (ఐఎఫ్ఎటి)జాతీయ ప్రధాన కార్యదర్శి, (టిజిపిడబ్ల్యుయు) స్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటలైజేషన్, ప్లాట్‌ఫారమ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు, సవాళ్లు, భవిష్యత్ అభివృద్ధులపై తాము నిర్మాణాత్మక, అర్థవంతమైన చర్చను నిర్వహించామని చెప్పారు. ఈ సమావేశంలో సామాజిక భద్రత, గౌరవప్రదమైన పని పరిస్థితులు, కార్మిక హక్కులు, ప్రపంచ వ్యాప్తంగా ప్లాట్‌ఫారమ్ ఆర్థిక వ్యవస్థలో జరుగుతున్న విధాన మార్పులపై ప్రధానంగా దృష్టి పెట్టామని వివరించారు. ఈ రంగంలో భారత్‌లో సాధించిన పురోగతిని తాను వివరించే అవకాశం పొందానని తెలిపారు. ఈ సంభాషణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని, పరస్పర మార్పిడి ద్వారా ప్రపంచవ్యాప్తంగా గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల జీవనోపాధితో పాటు పని పరిస్థితులను మెరుగుపరచడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత చర్చలు కొనసాగించాలని ఎదురుచూస్తున్నామని షేక్ సలావుద్దీన్ పేర్కొన్నారు.

# రాజ్యసభ పోటీలో లేను : కేశవరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తాను రాజ్యసభ సీటు పోటీలో లేనని మాజీ రాజ్యసభ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మీడియాలో వస్తున్నట్లు వార్తలు అవాస్తవమని, వాటిలో నిజం లేదని ఆయన తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల క్రితమే తాను రాజ్యసభ పదవికి రాజీనామా చేశానని, ఇక రాజ్యసభ సభ్యత్వంపై తనకు ఆసక్తి లేదని డాక్టర్ కేశవరావు గురువారం తెలిపారు.

**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము**

మట్టపల్లి మహాక్షేత్రము, మఠంపల్లి మండలము, సూర్యాపేట జిల్లా.

సీల్డ్ టెండర్ ప్రకటన

లేఖ నెం.02/యస్.యల్.యన్.యస్.డి/2026, తేది:19-02-2026

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! సదరు దేవస్థానము నందు సీల్డ్ టెండర్ **ది: 03-03-2026, మంగళవారము రోజున ఉ. 11-00 గం.లకు** దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును.

| క్ర.సం. | టెండర్ వివరములు | షెడ్యూల్ ధర | కాలపరిమితి |
|---|---|---|---|
| 1 | తడకల పందిళ్ళు | 500/- | 04.03.2026 నుండి 03.03.2027 వరకు |
| 2 | పర్వదినములో పచ్చిపూలతో అలంకరణ | 500/- | -డూ- |
| 3 | పూలదండలు, గజమాలలు, విడిపూలు | 500/- | -డూ- |
| 4 | లైటింగ్ అలంకరణ & సౌండ్ సిస్టమ్ | 500/- | -డూ- |
| 5 | టెంటు మరియు వంట సామాగ్రి | 500/- | -డూ- |
| 6 | రంగులు కొనుగోలు | 500/- | -డూ- |
| 7 | రంగులు మరియు సున్నములు వేయుట | 200/- | -డూ- |
| 8 | కూరగాయలు | 500/- | -డూ- |
| 9 | పాలు, పెరుగు | 200/- | -డూ- |
| 10 | కండువలు, శాల్వలు, దోతులు, చీరలు | 500/- | -డూ- |
| 11 | టిక్కెట్టు బుక్స్ ప్రింటింగ్ & ఫ్లెక్సీలు | 500/- | -డూ- |
| 12 | ఎలక్ట్రికల్ సామాగ్రి కొనుగోలు | 500/- | -డూ- |
| 13 | నీటి సరఫరా సామాగ్రి కొనుగోలు | 500/- | -డూ- |
| 14 | వంట చెరుకు | 200/- | -డూ- |

కావున పైన తెలిపిన సీల్డ్ టెండర్ నందు పాల్గొనుటకు ఆసక్తిగలవారు **ది: 21-02-2026 నుండి 03-03-2026** వరకు దేవస్థాన కార్యాలయము నందు షెడ్యూల్ పొంది సీల్డ్ టెండర్ నందు పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ **9849539594** సంప్రదించగలరు.

చెన్నూరు మట్టపల్లిరావు, అనువంశిక ధర్మకర్త — ఇట్లు, — బి.జ్యోతి, కార్యనిర్వహణాధికారి

DIPR R.O. No. : 15605-PP/CL/ADVT/1/2025-26, Date: 19-02-2026



# స్వచ్ఛతే లక్ష్యం



● వేకువ జామునుంచే జిహెచ్ఎంసి అధికారుల ముమ్మర తనిఖీలు ● పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి సమీక్ష

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం తెల్లవారుజాము నుంచే పలు జోన్‌లలో ఉన్నతాధికారులు ముమ్మరంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను సమీక్షించారు. 'నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పౌరులు కూడా భాగస్వాములు కావాలి. ప్రభుత్వ ఆస్తులను, కమ్యూనిటీ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది' అని జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ..

ఖైరతాబాద్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ జోన్ల పరిధిలో జోనల్ కమిషనర్లు స్వయంగా పర్యటించి పనులను పర్యవేక్షించారు. ప్రధానంగా మెమన్ కాలనీ, శివరాంపల్లి, మహస్తాన్ నగర్, సిబిఐ కాలనీ వంటి ప్రాంతాలను అధికారులు సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

- **ఖైరతాబాద్ జోన్ :** జోనల్ కమిషనర్ ప్రియాంక అలా.
- **సికింద్రాబాద్ జోన్ :** జోనల్ కమిషనర్ ఎన్. రవికిరణ్.
- **రాజేంద్రనగర్ జోన్ :** జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి.

### తనిఖీల్లోని కీలక అంశాలు..

- తనిఖీల్లో భాగంగా అధికారులు పలు అంశాలపై చర్యలు చేపట్టారు.
- రోడ్ల శుభ్రత, క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని తనిఖీ చేశారు.
- వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని కాలువల్లో పూడికతీత పనులను సమీక్షించారు.
- బహిరంగ ప్రదేశాల్లో చెత్త కుప్పలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.
- క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణలో ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే సరిదిద్దాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.





తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా కౌన్సిలర్ స్థానాలను, కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యధికంగా డివిజన్లలో సిపిఐ అభ్యర్థులను గెలిపించి, మేయర్ స్థానానికి కైవసం చేసుకోవడానికి కృషిచేసిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర పార్టీకి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ అభినందనలు తెలిపి సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సన్మానించిన దృశ్యం .

## దేశ సమగ్రతను కాపాడటంలో నైతికతో కూడిన విద్య అవసరం

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** నైతికతో కూడిన విద్య, సామర్థ్యం, సహృదయం దేశ సమగ్రతను పెంపొందించటంలో దోహదపడుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. విద్య తో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలు విషయాల్లో పాత్రులై దేశ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హితవు పలికారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని జీడిమెట్లలో బిడిఎల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణా కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ప్రకృతి సౌం దర్యాల నడుమ నిర్మిస్తున్న ఈ కేంద్రంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో పాటు ఎన్‌సిసి, రెడ్‌క్రాస్‌లాంటి సంస్థలను సైతం భాగస్వాములను చేసుకొంటూ దేశ బలోపేతానికి దోహదపడటంలో కార్పొరేటర్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందు కు రావటం అభినందనీయమన్నారు. విద్యార్థుల ను ఉద్యోగ లక్ష్యంగా వైద్యులు, ఇంజనీర్లుగా రూపొందటానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వకుండా బాధ్యతాయుతమైన దేశ పౌరులుగా తీర్చిది ద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముందుకు రావాల్సిన అవసరాన్ని గుర్తు చేసారు. బిడిఎల్ సౌజన్యంతో నిర్మిస్తున్న ఈ కేంద్రానికి బాడెన్ పావెల్ మెమొరియల్ హాల్ అని పేరు పెట్టటం హర్షణీయమన్నారు. ప్ర భుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులందరికి ఉపయోగపడేలా ఈ క్యాంపస్‌ను దేశంలోనే గొప్ప శిక్షణా కేంద్రంగా తీర్చిదిద్దాలని గవర్నర్ సూచించారు. తెలంగాణా ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.దానకిషోర్ మాట్లాడుతూ దేశ సేవలో పునరంకితం కావాలని, దీని కోసం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒక సదవకాశమన్నారు. ఈ సంస్థలో గతంలో ఉన్న 17500 విద్యార్థుల సంఖ్య నేడు 36వేలకు పెరిగిందన్నారు. వీరందరికి మెరుగైన శిక్షణా కార్యక్రమాలు ఇచ్చే విధంగా నూతన శిక్షణా కేంద్రం నిర్మితమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ.నవీన్ నికోలస్, జాయింట్ సెక్రటరీ బిఎస్‌జి సెక్రటరీ డాక్టర్ బిఎస్ శర్మ, బిడిఎల్ డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ గాయత్రి ప్రసాద్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, డిఈఓ విజయ్‌కుమారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అనర్హులకు ఓటు హక్కు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సొసైటీలో అనర్హులను ఓటర్లు చేర్చారని సొసైటీ అధ్యక్షుడు రవీంద్రనాథ్‌పై 6 వారాల్లో చర్యలు తీసుకోవాలని గతంలో హైకోర్టు ఆదేశించినా చర్యలు లేవంటూ దాఖలైన కోర్టుధిక్కరణ పిటిషన్‌ను మరో న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి తదుపరి తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేశారు

## కోర్టు హాజరు నుంచి సిఎంకు మినహాయింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగులపల్లి, భూపాలపల్లి పిఎస్‌ల్లో సిఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన క్రిమినల్ కేసుల్లో ఆయనకు ఉపశమనం లభించింది. 2023లో దాఖలైన కేసులో ట్రయల్ కోర్టుకు విచారణకు హాజరుకాకుండా హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. ఎంపిగా, పిసిసి చీఫ్‌గా ఉండగా రేవంత్‌రెడ్డి ప్రసంగాలపై బిఆర్ఎస్ నేత గండ్ర వెంకటరమణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టేయాలని రేవంత్ వేసిన పిటిషన్లపై విచారణ మార్చి5కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

## అర్హుల ఓట్లు తొలిగించారు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ కో ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల ఓటర్ల జాబితాలో పిటిషనర్ల పేర్లను ఎందుకు తొలగించారో చెప్పాలని సొసైటీ అధ్యక్షుడు, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి, రిజిస్ట్రార్, రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీలను హైకోర్టు ఆదేశించింది. విచారణ ఈ నెల 23కు వాయిదా వేసింది. సహకార శాఖ రిజిస్ట్రార్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఈ నెల 9న ప్రచురించిన తాత్కాలిక ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చకపోవడాన్ని సవాల్ చేస్తూ హరినాథ్‌బాబు ఇతరులు వేసిన పిటిషన్‌ను జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి గురువారం విచారించారు.

## జిహెచ్ఎంసి విభజన పిటిషన్‌పై విచారణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్ఎంసికి సమీపంలోని 26 మున్సిపల్, ఇతర స్థానిక సంస్థలను విలీనం చేసి మూడు కార్పొరేషన్లుగా చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గురువారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రం ఫిబ్రవరి 11న జారీ చేసిన జీవో 55ను సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన దారం గురవారెడ్డి వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ గురువారం విచారించింది. జిఒ అమలును నిలిపివేస్తూ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. జనాభా గణాంకాల ప్రక్రియను కొనసాగించవచ్చునని స్పష్టం చేసింది.

జిహెచ్ఎంసిని సైబరాబాద్, మల్కాజిగిరి, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌ల పేరుతో మూడుగా విభజిస్తూ ప్ర భుత్వం ఫిబ్రవరిలో జిఒ 55 జారీ చేసింది. కేంద్ర జనాభా గణాంకాల కమిషనర్ 2025 జూన్‌లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం జనాభా గణాంకాలు జరగాల్సివుంది. 2025 జులై 1 నుంచి డిసెంబరు 31 నాటి వరకు ఉన్న స్థానిక సంస్థల పరిధులను మార్పు చేయడానికి వీల్లేదని పిటిషనర్ల వాదన. జిహెచ్ఎంసి పునర్విభజన చర్య జనాభా లెక్కల సేకరణ ప్రా రంభానికి అడ్డంకి కాదని, జనాభా గణాంకాలను సేకరణ కొనసాగింపు వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది.

## హైడ్రా కమిషనర్‌ను కలిసిన వరంగల్ దివ్యాంగులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వరంగల్ పట్టణానికి చెందిన స్వేచ్ఛ వికలాంగుల కమిటీ ప్రతినిధులు హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శారీరక ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా వరంగల్ నుంచి జీపులో తరలివచ్చిన వీరు, కమిషనర్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. వరంగల్‌లో ప్రభుత్వ భూములు, పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్ల స్థలాలను కబ్జాల నుంచి విడిపించిన చర్యలను గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లో కూడా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటున్న తీరును ప్రశంసించారు.



హైడ్రాను ఏర్పాటు చేయడం ప్రభుత్వం తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయమని, కమిషనర్‌గా రంగనాథ్‌ను నియమించడం అభినందనీయమని వారు అన్నారు. వరంగల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా వ్యవస్థను విస్తరించాలని కోరారు. భూ కబ్జాలు నివారించాలంటే చెరువులు, కాలువలు, రహదారులు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసద్, ప్రధాన కార్యదర్శి తవుడి శెట్టి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ బొల్లం చైతన్య, ట్రెజరర్ శర్ల శివతేజ పాల్గొన్నారు.



## తెలంగాణలో బిజెపికి పెరుగుతున్న ఆదరణ

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కరీంనగర్ 10వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సొగాని కొమరయ్య బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో ఆయనకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్ చందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ చరిత్రలో తొలిసారిగా కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని బిజెపి కైవసం చేసుకోవడం చారిత్రాత్మకమన్నారు. దీనికి కృషి చేసిన బండి సంజయ్‌తో పాటు పార్టీ నాయకులు, సభ్యులను అభినందించారు. తెలంగాణలో బిజెపికి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని, మునిసిపల్ ఎన్నికల్లో సాధించిన విజయమే దీనికి నిదర్శనమన్నారు. కరీంనగర్ ఉద్యమాల గడ్డగా పేరొందిందని, అక్కడ మేయర్ పీఠాన్ని సాధించడం భవిష్యత్ తెలంగాణ బిజెపిదేనని సంకేతమని రాంచందర్ రావు అన్నారు.


### బిజెపి కార్యాలయంలో శివాజీ జయంతి

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు అధ్యక్షత వహించి శివాజీ మహారాజ్‌కు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రామ్ చందర్ రావు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశ గౌరవాన్ని కాపాడిన మహనీయుడన్నారు.



## సిఎస్‌తో ఇస్టా ప్రతినిధులు భేటీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రపంచ విత్తన నాణ్యత ప్రమాణాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంటర్ నేషనల్ సిడ్స్ టెస్టింగ్ అసోసియేషన్ (ఇస్టా) ఎగ్జిక్యూటివ్ బోర్డు కమిటీ సమావేశాలు దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి. ఈ నెల 15న హైదరాబాద్‌లో ప్రారంభమైన ఇస్టా ఎగ్జిక్యూటీవ్ సమావేశాలు ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగనున్నాయి. చివరి రోజు 23వ తేదీన న్యూఢిల్లీలోని ఎన్ఎఎస్‌సి కాంప్లెక్స్‌లో 'సీడ్ హెల్త్ సెమినార్'ను నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో జరిగే సమావేశాలకు హాజరైనా ఇస్టా ప్రతినిధుల బృందం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావుతో గురువారం సమావేశమైంది. ఈ సమావేశంలో ఇస్టా సెక్రటేరియట్ సిబ్బంది నేతృత్వంలో భారత ప్రతినిధి కేశవులు కుమునోత్ తో పాటు కమిటీ సభ్యులు అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఫిలిప్పీన్స్, పోలాండ్, అర్జెంటీనా, ఉరుగ్వే, స్విట్జర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. దేశంలోనే తొలి సారిగా హైదరాబాద్‌లో ఇస్టా సమావేశాలు జరగడం తె లంగాణ విత్తన రంగానికి అంతర్జాతీయ స్థాయిలో మ రింత గుర్తింపు తీసుకువస్తుందని అధికార వర్గాలు వెల్లడించాయి. గతంలో ఈ సమావేశాలు డాక్టర్ కేశవులు నాయకత్వంలో వాషింగ్టన్, బ్యూనస్ ఐరీస్,మనీలా నగరాల్లో నిర్వహించారు. 1924లో స్థాపించిన ఇస్టా ప్రధా న కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో ఉంది. విత్తన



నమూనాల సేకరణ, పరీక్షలకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలను రూపొందించడం ఈ సంస్థ లక్ష్యం. భారతదేశం 1961 నుంచే ఇస్టా విధానాలను అనుసరిస్తూ విత్తన నాణ్యత హామీ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రస్తుతం 83 దేశాలకు చెందిన 244 విత్తన పరీక్షా ప్రయోగశాలలు ఇస్టా సభ్యత్వం పొందాయి. భారత దేశం నుంచి 29 ప్రయోగశాలలు సభ్యులుగా ఉన్నాయి.

### తెలంగాణ ల్యాబ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

హైదరాబాద్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఇంటర్ నేషనల్ సీడ్ టెస్టింగ్ అథారిటీ ల్యాబ్‌కు ఇస్టా గుర్తింపు ఉంది. ఈ ల్యాబ్‌లో విత్తనాల స్వచ్ఛత, మొలక శాతం, తేమ శాతం తదితర అంశాలను శాస్త్రీయంగా పరీక్షిస్తారు. ఇక్కడ జారీ చేసే ధృవపత్రాలు అంతర్జాతీయంగా చెల్లుబాటు అవుతాయి.అంతర్జాతీయ పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలు పెరగడంతో పాటు తెలంగాణను గ్లోబల్ సీడ్ రంగంలో కీలక కేంద్రంగా నిలబెట్టే అవకాశముందన్నారు.

### గ్లోబల్ సీడ్ హబ్‌గా తెలంగాణ

దేశ విత్తన అవసరాల్లో దాదాపు 60 శాతం విత్తనాల సరఫరాలో తెలంగాణ 'సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా'గా నిలుస్తోంది. రాష్ట్రంలో 98 లక్షల క్వింటాళ్లకుపైగా విత్తన ఉత్పత్తి జరుగుతోంది. 3.2 లక్షల మంది రైతులు, 1,500 సీడ్ గ్రామాలు, 400కు పైగా కంపెనీలు ఈ రంగంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ గ్లోబల్ సీడ్ బ్రాండ్' రూపకల్పన, సీడ్ క్లస్టర్లు, అంతర్జాతీయ ప్రమాణాలతో సర్టిఫికేషన్ విస్తరణ, అగ్రిటెక్ ప్రోత్సాహం వంటి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని అధికారులు తెలిపారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాల శ్రీకారం

- శాస్త్రోక్తంగా ధ్వజారోహణము, అగ్నిప్రతిష్ఠ..
- సాయంత్రం భేరీపూజతో దేవతాహ్వానం
- భక్తిప్రపత్తులతో పాల్గొన్న కలెక్టర్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** లోక కల్యాణార్థం శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారము క్షేత్రంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ఆలయ ప్రధానార్చకులు, యజ్ఞాచార్యుల పర్యవేక్షణలో అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ పర్వాలను అర్చకబృందం శాస్త్రోక్తంగా నిర్వహించింది.వేదమంత్రాల సాక్షిగా ధ్వజారోహణము బ్రహ్మోత్సవాల ఆరంభ సూచికగా స్వామివారి వాహనమైన గరుడాళ్వారుని చిత్రించిన ధ్వజపటాన్ని మేళతాళాల మధ్య ధ్వజస్తంభంపై అలంకరించారు. వేద స్వరూపుడైన గరుత్మంతుని ఆరాధిస్తూ, ముక్కోటి దేవతలను ఉత్సవాలకు ఆహ్వానించే ఈ ఘట్టాన్ని భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. ముఖ్యంగా సంతాన సాఫల్యం కోరుకునే భక్తులు 'గరుడ ప్రసాదాన్ని' భక్తితో స్వీకరించారు.ఈ వేడుకల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇఒ) శ్రీజె.భవాని శంకర్ (ఐఎఎస్), యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. హనుమంతరావు (ఐఎఎస్), అనువంశిక ధర్మకర్త శ్రీ బి.నరసింహమూర్తి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వారు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వారితో పాటు డిప్యూటీ ఇఒలు, సహాయ కార్యనిర్వహణాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## ఆ కౌన్సిలర్‌కు రెండు ఓట్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ బుగ్గ రాములుకు రెండు ఓట్లు ఉ న్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను గురువారం హై కోర్టు విచారించింది. ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, కలెక్టర్, ఆర్డీవోలతోపాటు పాటు కౌన్సిలర్ బుగ్గా రాములకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మా ర్చి5కు వాయిదా వేస్తూ జస్టిస్ శ్రవణ్ కుమార్ ఉ త్తర్వులు జారీ చేశారు. రెండో ఓట్లు ఉన్నప్పటికీ బు గ్గరాములు నామినేషన్‌ను తిరస్కరించలేదని, ఆయన కౌన్సిలర్‌గా ఎన్నిక య్యారంటూ రాములు అనే వ్యక్తి వేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

టెండర్ నోటీసు
PUB/1988/26

CE/C-M/SC & CE/C-VI/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, S.C. రైల్వే, సికింద్రాబాద్, భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తుంది:

**S. No.:** 1, **NIT No.:** 08-CAO-C-SC-2026 తేదీ: 11/02/2026, **పని పేరు:** సౌత్ సెంట్రల్ రైల్వే కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-సికింద్రాబాద్ డివిజన్ - డోర్నకల్ జంక్షన్-భద్రాచలం రోడ్ సెక్షన్ మధ్య ప్రతిపాదిత డబ్లింగ్: కట్టలో భూమి పనులు, RDSO ప్రమాణాలకు అనుగుణంగా బ్లాంకెట్ వేయడం, మైనర్ బ్రిడ్జిలు & రోడ్ అండర్ బ్రిడ్జిల (RUBS) నిర్మాణం/విస్తరణ మరియు డోర్నకల్ జంక్షన్-కారేపల్లి స్టేషన్ల మధ్య డబ్లింగ్‌కు సంబంధించి ఇతర సివిల్ పనులను అమలు చేయడం Km.35.420 నుండి Km.47.50 వరకు, వివరాలు: **అంచనా వ్యయం రూ.:** 44,67,53,963.99/- **EMD రూ.:** 23,83,800.00/- **పూర్తి కాలం:** 12 (పన్నెండు) నెలలు. **ప్రారంభ తేదీ:** 06/03/2026 మధ్యాహ్నం 3:00 గంటలు.

**S. No.:** 2, **NIT No.:** 10-CAO- C-SC-2026 తేదీ: 12/02/2026, **పని పేరు:** SCR నిర్మాణ సంస్థ: సికింద్రాబాద్ డివిజన్ డోర్నకల్ జంక్షన్-భద్రాచలం రోడ్ స్టేషన్ల మధ్య ట్రాక్ డబ్లింగ్ ప్రతిపాదన - RBG భవనాలు, సిబ్బంది క్వార్టర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, గూంటీలు, SP/SSPS, గేట్ లాడ్జిలు, ట్రాక్ మెషిన్ సిబ్బంది విశ్రాంతి గది, టూల్ రూమ్, ఫుట్-ఓవర్-బ్రిడ్జిలు, కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్‌ల్లు మరియు అనుసంధానించబడిన ఇతర పనుల నిర్మాణం చిమల్‌పహాడ్-భద్రాచలం రోడ్ స్టేషన్ల మధ్య కి.మీ. నుండి డబ్లింగ్‌కు సంబంధించి. 35.420 నుండి కి.మీ.47.500, వివరాలు: **అంచనా వ్యయం రూ.:** 31,99,86,163.41/- **EMD రూ.:** 17,49,900.00/- **పూర్తి కాలం:** 12 (పన్నెండు) నెలలు., **ప్రారంభ తేదీ:** 10/03/2026 మధ్యాహ్నం 3:00 గంటలు.

**S. No.:** 3, **NIT No.:** EPC 03-CAO-C-SC-2026 తేదీ: 18/02/2026, **పని పేరు:** SCR నిర్మాణ సంస్థ: దక్షిణ-మధ్య రైల్వే-రిజిస్ట్రీలోని హైదరాబాద్ డివిజన్‌లోని మహబూబ్నగర్ మరియు ధోన్ సెక్షన్‌లో 'తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ - ధోన్ సెక్షన్‌ను డబ్లింగ్ చేయడానికి సంబంధించి మన్యంకొండలో విద్యుదీకరణ & సిగ్నలింగ్ పనులు మరియు 2x25 kV SSPని అందించడంతో సహా పేరూర్ స్టేషన్ నుండి గద్వాల్ స్టేషన్ వరకు రెట్టింపు పనుల కోసం ఇంజనీరింగ్, సేకరణ మరియు నిర్మాణం (EPC) ఒప్పందం, వివరాలు: **అంచనా వ్యయం రూ.:** 427,13,80,643.05/- **EMD రూ.:** 2,00,00,000.00/- **పూర్తి వ్యవధి:** 24 (ఇరవై నాలుగు) నెలలు, **ప్రారంభ తేదీ:** 23/04/2026 15:00 గంటలు.

i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి **https://ireps.gov.in** వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి.
ii) టెండర్ సమర్పణ వ్యవధిలో అంటే టెండర్ ముగింపుకు ముందు పదిహేను రోజుల వ్యవధిలో టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
iii) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కోసం టెండర్లు గమనించాలి.

**చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్/ Const./సికింద్రాబాద్.**

ఇ-టెండర్ నోటీసు నెం.04-2026 తేదీ: 19-02-2026
PUB/1989/26

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆమె తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్ /కోఆర్డినేషన్/గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
**ముగింపు తేదీ & సమయం: 18/03/2026 మధ్యాహ్నం 3:00 గంటలకు.**

**S. No.:** 1, **టెండర్ నం.:** Engg-GTL-సెంట్రల్-2025, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/సెంట్రల్ అధికార పరిధిలోని మొబైల్ ఫ్లాష్ బట్ ప్లాంట్ ద్వారా స్టేషన్ యార్డ్ లూప్ లైన్లలో CTR(S) & TRR(S) కోసం ఫ్లాష్ బట్ వెల్డింగ్, **ప్రకటించబడిన విలువ: రూ.** 80,14,363.56ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 1,60,300.00ps

**S. No.:** 2, **టెండర్ నం.:** Engg-GTL-సెంట్రల్ -2026, **పని వివరణ:** గూటి- సరుకు రవాణా డిపో యొక్క ATC వద్ద యార్డ్ పరీక్ష సౌకర్యాలు మరియు మోడల్స్ కోసం ఓపెన్ షెడ్‌కు మెరుగుదలలు, **ప్రకటించబడిన విలువ: రూ.** 2,50,74,102.54ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 2,75,400.00ps

**S. No.:** 3, **టెండర్ నం.:** Engg-GTL-సెంట్రల్ -2027, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/ సెంట్రల్/ GTL అధికార పరిధిలోని సంజామల మరియు బనగానిపల్లె స్టేషన్లలో 03 మీటర్ల వెడల్పు గల FOB నిర్మాణం, **ప్రకటించిన విలువ: రూ.** 6,43,64,266.06ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 4,71,800.00ps

**S. No.:** 4, **టెండర్ నం.:** Engg-GTL-సెంట్రల్ - 2028, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ - DEN/ సెంట్రల్/ GTL అధికార పరిధిలోని రంగాపురం, జక్కలచెరువు మరియు మల్కాపురం స్టేషన్లలో 03 మీటర్ల వెడల్పు గల FOB నిర్మాణం, **ప్రకటించిన విలువ: రూ.**9,20,37,143.34ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 6,10,200.00ps

**S. No.:** 5, **టెండర్ నంబర్:** Engg-GTL-Central-2029, **పని వివరణ:** SW I: మల్కాపురం: ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం SW II: తుగలి: ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం, **ప్రకటించిన విలువ : రూ.** 4,39,49,828.11ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 3,69,800.00ps

**S. No.:** 6, **టెండర్ నంబర్:** Engg-GTL-North- 2030, **పని వివరణ:** గుంతకల్ డివిజన్ - కృష్ణ: KSN (రోడ్ నెం.1 & 4) వద్ద బలాస్ట్‌లెస్ ట్రాక్ వేయడానికి ప్రతిపాదించబడింది, **ప్రకటించిన విలువ : రూ.** 9,68,25,938.44ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 6,34,100.00ps

**S. No.:** 7, **టెండర్ నంబర్:** Engg-GTL-North- 2031, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: SW-(1): తిమ్మనచెర్ల స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం, SW-(II) DEN/నార్త్/GTL అధికార పరిధిలోని నక్కందొడ్డి స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం., **ప్రకటించిన విలువ : రూ.**5,78,81,295.02ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 4,39,400.00ps

**S. No.:** 8, **టెండర్ నెం.:** Engg-GTL-నార్త్-2032, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: SW-(I): వెంకటంపల్లి స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం, SW-(II) ఇమాంపురం హాల్ట్ స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం, SW(III)- గులాపాళ్యం స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం, SW-(IV)- DEN/నార్త్/GTL అధికార పరిధిలోని ఖాదర్‌పేట స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌లను ఉన్నత స్థాయికి పెంచడం., **ప్రకటించిన విలువ : రూ.** 5,98,60,148.52ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ : రూ.** 4,49,300.00ps

**S. No.:** 9, **టెండర్ నెం.:** Engg-GTL-West-2033, **పని వివరణ:** SW I: ధర్మవరం:- కొత్త 12 మీటర్ల FOB కోసం 6 ఎస్కలేటర్ల (పైకి & క్రిందికి) ఏర్పాటు. SW II: ధర్మవరం: కొత్త 12 మీటర్లకు 3 లిఫ్ట్ సదుపాయం ప్రస్తుత FOB కోసం FOB & 1, **ప్రకటించబడిన విలువ : రూ.**3,83,74,213.04ps **ఎర్నెస్ట్ మనీ డిపాజిట్: రూ.** 3,41,900.00ps

ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్/ వర్క్స్/గుంతకల్.**

టెండర్ నోటీసు C/E.29/TRD/SC/70, 72/2025-26 తేదీ: 10.02.2026
PUB/1990/26

సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

**S. No.:** 1, **NIT No.:** C/E.29/TRD/SC/70/2025-26, **పని పేరు:** టెండర్ No. C/E.29/TRD/SC/70/2025-26 తేదీ: 10.02.2026 SC డివిజన్: KI-BPQ విభాగంలో భద్రత & విశ్వసనీయతను మెరుగుపరచడానికి అరిగిపోయిన, వైఫల్యానికి గురయ్యే NICCO/Veekay మేక్ కాంటాక్ట్ వైర్‌ను మార్చడం. (దశ- II), **వివరాలు.: అంచనా వ్యయం : రూ.** 65,23,669.92/- **పూర్తి కాలం:** 180 రోజులు, **ముగింపు తేదీ:** 13.03.2026 మధ్యాహ్నం 3:00 గంటలకు.

**S. No.:** 2, **NIT No.:** C/E.29/TRD/SC/72/2025-26, **పని పేరు:** టెండర్ No. C/E.29/TRD/SC/72/2025-26 తేదీ. 10.02.2026 SC విభాగం: KZJ-WD విభాగంలో భద్రత మరియు విశ్వసనీయతను మెరుగుపరచడానికి అరిగిపోయిన, వైఫల్యానికి గురయ్యే NICCO/Veekay మేక్ కాంటాక్ట్ వైర్‌ను మార్చడం. (దశ-II), **వివరాలు: అంచనా వ్యయం : రూ.** 1,76,63,054.20/- **పూర్తి వ్యవధి:** 180 రోజులు, **ముగింపు తేదీ:** 13.03.2026 మధ్యాహ్నం 3:00 గంటలకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి **http://ireps.gov.in** వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి
2. టెండరులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లను పరిగణించరాదు.
3. టెండర్ నిబంధనలు / ఇతర వివరాలు **IREPS** వెబ్‌సైట్‌లోని **ireps.gov.in** లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి, వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే వీక్షించవచ్చు.
4. కాబోయే టెండరుదారులు అందరూ ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే టెండర్ ఫారం & EMD ఖర్చును చెల్లించాలని అభ్యర్థన.
5. టెండర్ నోటీసు సీనియర్ DEE/TrD, సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది, దీనిని అన్ని పని దినాలలో చూడవచ్చు.
6. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
7. కాబోయే టెండరుదారులందరూ GSTIN గుర్తింపు నంబర్లను పొంది వారి టెండర్లతో పాటు టెండర్లను సమర్పించాలని సూచించడమైనది.
8. టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరుదారుడు గమనించాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ TRD/సికింద్రాబాద్.
A2523

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

## ఏప్రిల్‌లో 'సర్'



### తదుపరి దశ కోసం సిద్ధం కండి
### 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 'ఇసి' లేఖ

**న్యూఢిల్లీ :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు ఎంతగా ఆందోళన చేసినప్పటికీ ఎన్నికల సంఘం (ఇసి) పెడచెవిన పెడుతూ దూకుడు ప్రదర్శిస్తోంది. గురువారం ఎన్నికల సంఘం 22 రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను సాధ్యమైనంత త్వరగా సన్నాహక పనులను పూర్తి చేయాలని కోరింది. ఎందుకంటే ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు ఏప్రిల్ నుంచి ప్రారంభం అవుతుందని భావిస్తున్నారు. ఒకసారి ఈ కసరత్తు పూర్తి అయినట్లయితే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కవర్ అవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్ దాద్రా, నగర్ హవేలీ, డామన్ & దయ్యూ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, లడఖ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఢిల్లీ, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, తెలంగాణ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు రాసిన ఒక లేఖలో గత ఏడాది జూన్‌లో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ఎస్‌ఐఆర్‌ను ఆదేశించినట్లు ఎన్నికల సంఘం గుర్తుజేసింది. కాగా ఇప్పటికే బిహార్‌లో ఎస్‌ఐఆర్ కసరత్తు పూర్తి అయ్యింది. ప్రస్తుతం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో కొనసాగుతోంది. అసోంలో ఎస్‌ఐఆర్‌కు బదులుగా ఒక ప్రత్యేక సవరణ ఫిబ్రవరి 10న పూర్తి అయ్యింది.

# కృత్రిమ మేధలో రూ.10 లక్షలకోట్లు పెట్టుబడి

- ఈ శతాబ్దపు ఎఐ మహోన్నత శక్తిగా అవతరించనున్న భారత్
- వ్యవస్థాగతం కానున్న జియో డిజిటల్ విప్లవం
- ప్రజ్ఞాపాటవ యుగంతో దేశాన్ని అనుసంధానిస్తాం
- ఖర్చులు గణనీయంగా తగ్గిస్తాం
- ఎఐ సదస్సులో ముకేశ్ అంబానీ ప్రకటన





**న్యూఢిల్లీ:** రాబోయే ఏడు సంవత్సరాల కాలంలో కృత్రిమ మేధకు రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు సమకూరుస్తామని భారత్ సంపన్నుడు, రిలయెన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మన్–మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ ప్రకటించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఎ.ఐ ఇంపాక్ట్ సదస్సులో నాలుగోరోజు గురువారం ఉదయం ముకేశ్ అంబానీ మాట్లాడుతూ. భారతదేశం కృత్రిమ మేధ దిశగా పరివర్తన చెందడంలో టెలికాం ఆపరేటర్ జియో అతిపెద్ద పాత్ర నిర్వహించబోతోందన్నారు. అభివృద్ధిలో అందరినీ సమ్మిళితం చేసేవిధంగా ఇప్పటికే జియో ఎ.ఐ అప్లికేషన్స్‌ను మోహరించిందన్నారు. 2047వ సంవత్సరంనాటికి వికసిత్ భారత్ దార్శనికతను కృత్రిమ మేధ ఆయుధం సాకారం చేస్తుందని ఉద్ఘాటించారు. పేదరికం లేని ఒక గొప్ప యుగాన్ని, భావికాలపు ప్రగతిని ప్రపంచంలో ఉన్న 800 కోట్ల మంది ప్రజలకు అందించి అత్యంత సుందరమైన భూగోళాన్ని త్వరలోనే కృత్రిమ మేధ సాకారం చేస్తుందన్నారు. కృత్రిమ మేధ అధికారం కొంతమంది చేతుల్లోనే ఉంటుందా? లేక ఈ అవకాశాలను ప్రజాస్వామ్యీకరణ చేస్తారా? అనే విషయాన్ని ఈనాడు ప్రపంచం చర్చిస్తోందని, అలా ప్రజాస్వామ్యీకరణ ద్వారా అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేదే భారతదేశం అనుసరిస్తున్న మార్గమని అన్నారు. 21వ శతాబ్దంలో భారతదేశం కృత్రిమ మేధలో మహోన్నతమైన శక్తిగా రూపుదిద్దుకోబోతోందని అంబానీ అన్నారు. 118 దేశాల నుండి 70,000 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సు కృత్రిమ మేధపై కీలకమైన సదస్సుగా ప్రపంచవ్యాప్తంగా మీడియా ప్రశంసలు పొందుతోంది. దేశంలో ఉండే అత్యంత సున్నితమైన డేటాను సురక్షితంగా ఉంచుకునేందుకు, విస్తారమైన ఆ డేటాను చిక్కులు లేకుండా భద్రంగా అందుబాటులో కొనసాగించేందుకు దేశ సార్వభౌమాధికార కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను జియో ఇంటిలిజెన్స్ నిర్మిస్తుందని చెప్పారు. జియో ఇంటిలిజెన్స్‌కు ఐదు మార్గదర్శక సూత్రాలను అంబానీ ప్రధానంగా ఉద్ఘాటించారు. పరమాణువుస్థాయిలోకి తీసుకువెళ్ళి కృత్రిమ మేధ ఇంజనీరింగ్ వస్తువుల ద్వారా అత్యున్నత ప్రమాణాలతో ఎ.ఐ ఉత్పత్తులు చేయడం, ప్రపంచంలో ప్రఖ్యాతి చెందిన భాషలకు ఎ.ఐలో ప్రాధాన్యత నిచ్చి ఉత్పత్తులు చేయడం, బాధ్యత, భద్రత, సురక్ష,డేటా సంరక్షణ, అత్యున్నతమైన నైపుణ్యాలను ప్రదర్శించే ఉద్యోగులను శిక్షణ ద్వారా తయారుచేసుకోవడం, అన్ని కాలాలకు, అన్ని వ్యవస్థలకు, సర్వవిధాలుగా తట్టుకునేవిధంగా సమాజం అంతటా బలమైన ఎ.ఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, అంకుర సంస్థలు, పరిశోధన సంస్థలతో ఈ పనులను సాధించడం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు వెళతామని చెప్పారు. దేశంలో ప్రతిపౌరుడికీ,ఆర్థికరంగంలో ప్రతి రంగానికీ,సామాజిక అభివృద్ధిలో అన్ని కోణాలలోనూ, ప్రతి ప్రభుత్వ సేవలోనూ జియో నెట్‌వర్క్ ప్రజ్ఞా–పాటవాలను చేరవేస్తుందన్నారు. భారతదేశం బుద్ధిని,ప్రజ్ఞను ఎక్కడా అద్దెకు తెచ్చుకోలేదని, తమ ప్రయత్నం వల్ల జియో డిజిటల్ విప్లవం వ్యవస్థాగతంగా ఒక పద్ధతి ప్రకారం సర్వత్రా అందుబాటులోకి వస్తుందని, ఇక ప్రతి పౌరుడికీ, ప్రతి వ్యాపారానికి, ప్రతి ప్రభుత్వ సేవకూ కృత్రిమ మేధ అనుసంధానం అవుతుందని అన్నారు. ఈ ప్రక్రియ కొనసాగింపులో జియో ద్వారా మన్నిక,నాణ్యత,విస్తృతి, అనుసంధానం,కనెక్టివిటీ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ప్రామాణికతలను కొనసాగిస్తుందన్నారు. "ఈ ఇంటర్నెట్ యుగంతో జియోతో భారతదేశం ముడిపడిపోయింది, జియో ఇక ఇప్పుడు భారతదేశాన్ని ప్రజ్ఞా–పాటవాల యుగంతో అనుసంధానం చేస్తుంది. అందువల్ల డేటా విషయంలో మేం చర్యలు తీసుకున్నవిధంగానే ప్రజ్ఞా–పాటవాల విషయంలో కూడా ఖర్చులను జియో గణనీయంగా తగ్గించేస్తుంది" అన్నారు. మొత్తం ఈ వ్యవహారాలకు రాబోయే ఏడు సంవత్సరాలలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులుగా సమకూరుస్తామని చెప్పారు. మొత్తం మూడు మూల స్తంభాలవంటి అంశాలపైనే ఈ పెట్టుబడులు దృష్టి సారిస్తాయన్నారు. జామ్‌నగర్‌లో 10 గిగావాట్ల స్థాయిలో కృత్రిమ మేధను సిద్ధం చేసే డేటా సెంటర్లు, 10 గిగావాట్ల మేరకు హరిత ఇంధన మిగులు సాధన,దేశవ్యాప్తంగా జియో నెట్‌వర్కులో ఎలాంటి జాప్యం లేకుండా అవిరామంగా కొనసాగేందుకు, కేవలం మిల్లీ సెకన్లలో మాత్రమే జాప్యం జరిగితే జరిగేవిధంగా టెలికాం, డిజిటల్, ఎఐ ఆపరేషన్ నెట్‌వర్కును సమీకృతం చేయడం వంటి మూడు మూలస్తంభాలవంటి అంశాలపై దృష్టిపెడతామన్నారు.

**భారత్–అమెరికా మధ్య సముద్ర గర్భంలోంచి కేబుల్:పిచాయ్**

గూగుల్ సిఇఓ సుందర్ పిచాయ్ ఎ.ఐ సదస్సులో ప్రసంగించి అందరిదృష్టినీ ఆకర్షించారు. ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో అతిపెద్ద ఎ.ఐ హబ్‌ను పూర్తిస్థాయిలో గూగుల్ ఏర్పాటు చేస్తోందని ఆయన చెప్పారు. భారత్‌లో 15 బిలియన్ డాలర్లతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని గతంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఈ హబ్ ఏర్పడుతోందన్నారు. ఎఐ కొత్త యుగంలో హైపర్ ప్రోగ్రెస్‌కు తెరతీస్తుందన్నారు. కొత్త శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలతో ఎఐ ఆర్థికవ్యవస్థల మధ్య సంప్రదాయ అభివృద్ధి దశలకు అతీతమైన సంబంధాలను సృష్టిస్తుందన్నారు. భారత్–అమెరికా మధ్య సముద్రగర్భంలోంచి నాలుగు కొత్త కమ్యూనికేషన్స్ కేబుల్ వ్యవస్థను గూగుల్ సంస్థ నిర్మిస్తుందని ఆయన ప్రకటించారు. మన జీవితకాలంలో అత్యంత గొప్ప సదస్సు ఇదేనని అన్నారు. సాంకేతికవ్యవస్థను ధైర్యంగా, ఎంతో బాధ్యతాయుతంగా ముందుకు తీసుకువెళ్ళాలని ప్రభుత్వాలకు, కంపెనీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఎప్‌స్టీన్ ఫైల్స్ చిక్కులమధ్య ఎఐ సదస్సును దాటేసిన బిల్‌గేట్స్**

జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో సాక్ష్యాలతో దొరికిపోయి చిక్కుల్లో పడిన ప్రపంచ సంపన్నుడు, మైక్రోసాఫ్ట్ సహ–వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ గ్లోబల్ సౌత్‌లో మొదటిసారి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు హాజరుకాలేకపోయారు. ఆయన భారత్‌లో పర్యటించినప్పటికీ సదస్సులో పాల్గొనాలనే కోరిక ఉన్నప్పటికీ జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్ వల్ల వచ్చిన ఆరోపణల కారణంగా సదస్సుకు దూరమయ్యారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్ గురువారం ఒక ప్రకటన చేస్తూ, ముందుగా నిర్దేశించిన ప్రకారం ఎ.ఐ ఇంపాక్ట్ సదస్సులో బిల్‌గేట్స్ ప్రధానోపన్యాసం చేయలేకపోతున్నారని మాత్రమే పేర్కొంది. ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రస్తావన మాత్రం చేయలేదు. ఎ.ఐకి సంబంధించి తమ ఫౌండేషన్ ఆరోగ్యం,అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు భారత్‌తో పూర్తిగా సహకరించి కార్యక్రమాల్లో పాల్గొంటుందని తెలియజేసింది. ఈ సదస్సులో కీలకోపన్యాసం చేయకపోవడానికి ఎలాంటి కారణాన్ని ఆ ప్రకటనలో ఫౌండేషన్ చెప్పలేదు. లైంగిక నేరస్థుగు జెఫ్రీ ఎప్‌స్టీన్ ఎరవేసిన కారణంగా బిల్‌గేట్స్ కూడా ఆ ఉచ్చులో చిక్కుకున్నారు. రష్యన్ భామలతో ఆయన సంతోషంగా గడిపారని ఎప్‌స్టీన్ ఫైల్స్ ఆయన బండారాన్ని బయటపెట్టాయి. దాంతో ఆయన వైవాహిక జీవితం విచ్ఛిన్నమైంది. ఆయన భార్య ఆయనతో తెగదెంపులు చేసుకుని వేరుపడ్డారు. వాస్తవానికి ఈనెల 16న ఢిల్లీలో ఎఐ సదస్సు ప్రారంభమైంది. ఆయన కీలకోపన్యాసం చేయాల్సి ఉంది. ఆయన బహుశా పాల్గొనే అవకాశం ఉందని బిల్‌గేట్స్ ప్రతినిధి అస్పష్టంగా, వివాదాస్పద ప్రకటన చేశారు. గేట్స్ ఫౌండేషన్ తరపున ఆఫ్రికా–ఇండియా కార్యాలయాల అంకుర్ వోరా గురువారం మధ్యాహ్నంతర్వాత ఈ సదస్సులో ప్రసంగిస్తారని ఎక్స్ వేదికగా ఫౌండేషన్ తెలియజేసింది.

# రాహుల్‌కు హత్య బెదిరింపులు

### కర్ణి సేనకు చెందిన వీడియో వైరల్
### ఆర్‌ఎస్‌ఎస్– బిజెపిలు గాడ్సే సిద్ధాంతాలను వల్లెవేస్తున్నాయని కాంగ్రెస్ విమర్శ



**న్యూఢిల్లీ :** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, మరో 25 మంది ఎంపిలను హతమార్చుతానని కర్ణి సేనకు చెందిన ఓ వ్యక్తి హెచ్చరించిన వీడియో వైరల్ కావడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆర్‌ఎస్‌ఎస్–బిజెపిలు గాడ్సే సిద్ధాంతాలను వల్లెవేస్తున్నాయని విమర్శించింది. ప్రతిపక్షాలను దెయ్యంగా చిత్రీకరించడానికి, రాజకీయ ప్రత్యర్థులపై, ముఖ్యంగా గాంధీపై హింసను చట్టబద్ధం చేయడానికి ఉద్దేశపూర్వక ప్రచారం జరుగుతుందని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది. రాహుల్‌గాంధీ, మరో 25 మంది కాంగ్రెస్ ఎంపిలను కాల్చివేస్తానని బెదిరిస్తూ వీడియోను విడుదల చేసిన వ్యక్తిని కోటా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోటా పోలీసు సూపరింటెండెంట్ తేజస్వాని గౌతమ్ పిటిఐతో మాట్లాడుతూ నిందితుడిని బోర్ఖెడా పోలీస్ స్టేషన్‌లో అదుపులోకి తీసుకున్నారని, బెదిరింపులకు సంబంధించి ప్రశ్నిస్తున్నారని చెప్పారు. 25 మంది కాంగ్రెస్ ఎంపిలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మాటలతో దుర్భాషలాడిన తీరు చూసి బిజెపి, కర్ణి సేన కార్యకర్తలందరూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని రాజ్ సింగ్ అని తనను తాను పరిచయం చేసుకున్న వ్యక్తి వీడియో ప్రకటన విడుదల చేశారు. 'ఇలాంటి సంఘటన మళ్ళీ జరిగితే, మేము ఆ ఎంపిల ఇళ్లలోకి చొరబడి వారి ఇళ్లను ధ్వంసం చేస్తాము. ఈ సంఘటన రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే జరిగిందని నేను నమ్ముతున్నాను. రాహుల్ గాంధీ, జాగ్రత్తగా వినండి: అలాంటి సంఘటన మళ్ళీ జరిగితే, మేము మీ ఇంట్లోకి చొరబడి మిమ్మల్ని కాల్చివేస్తాము' అని ఆయన వీడియోలో అన్నారు. 'ఆ ఎంపిలను 24 గంటల్లోపు అరెస్టు చేస్తే పర్వాలేదు, లేకుంటే వారందరినీ ఒక్కొక్కరిగా కాల్చివేస్తాం' అని ఆయన తనను తాను కర్ణి సేన ప్రతినిధిగా పేర్కొంటూ అన్నారు. కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగ అధిపతి పవన్ ఖేరా ఈ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసి ఆర్‌ఎస్‌ఎస్–బిజెపిని తీవ్రంగా విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్–బిజెపిలు గాడ్సే సిద్ధాంతాలను ప్రతిధ్వనిస్తున్నాయని, రాహుల్ గాంధీ, 25 మంది పార్లమెంటు సభ్యులపై కర్ణి సేన జారీ చేసిన బెదిరింపు ఒక వివిక్త దాడి కాదు, పక్కా, మోసపూరిత ప్రణాళికలో భాగం' అని ఖేరా ఎక్స్‌లో పేర్కొన్నారు. 'వారు ఒక అబద్ధాన్ని తయారు చేస్తారు. దానిని పునరావృతం చేస్తూ వ్యాప్తి చేస్తారు. రాజకీయ అధికారంతో పదే పదే పలికిస్తూ వారి అనుచరులు ద్వేషం, హింసకు ప్రేరేపించబడే వరకు దానిని ప్రసారం చేస్తారు. అప్పుడు గాడ్సే ఇలాగే సృష్టించబడ్డాడు. నేడు మరో గాడ్సే ఇలాగే రెచ్చగొట్టబడుతున్నారు' అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. ఈ వీడియో గురించి అడిగినప్పుడు, కాంగ్రెస్ ప్రతినిధి సుప్రియా శ్రీనాటే బిజెపిపై విరుచుకుపడ్డారు. ఎంపిలపై బహిరంగ బెదిరింపులు ఉన్నప్పటికీ వీడియోలోని వ్యక్తిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. 'ఓం బిర్లా జీ, ఈ వీడియోలో ఉన్న గూండా తనను తాను కర్ణి సేన మద్దతుదారుడిగా చెప్పుకుంటున్నాడని నేను అడగాలనుకుంటున్నాను. ఈ వీడియో పట్ల మీకు అభ్యంతరం లేదా? హోంమంత్రి ఏం చేస్తున్నారు? ఒక గూండా ఎంపిలను, ప్రతిపక్ష నాయకుడిని కాల్చివేస్తానని బహిరంగంగా బెదిరిస్తున్నప్పటికీ, అందరూ నిశ్శబ్దంగా ఉన్నారు' అని శ్రీనేట్ అన్నారు. ఈ విషయంలో ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని కూడా ఆమె ప్రశ్నించారు. 'స్వయం ప్రకటిత మోదీ భక్తులు రాహుల్ గాంధీకి పట్టపగలు హత్య బెదిరింపులు జారీ చేస్తున్నారు. పాలక ప్రభుత్వం నుండి ఎటువంటి మందలింపు లేదు' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ మండిపడ్డారు. 'ఇది పార్లమెంటు నుండి రాజకీయ ర్యాలీల వరకు జాతీయ చర్చలో బిజెపి సృష్టించిన శత్రుత్వం, ప్రతీకారం, విషపూరిత సంస్కృతి ప్రత్యక్ష ఫలితం. వారు రాజకీయ ప్రత్యర్థులను నిర్మూలించాల్సిన బద్ధ శత్రువులుగా భావిస్తారు. ద్వేషంతో అంధులైన వారి అనుచరులను ప్రతిపక్ష నాయకులను బెదిరించడానికి విడుదల చేస్తారు' అని ఆయన ఎక్స్‌లో విమర్శలు చేశారు.

# డిఎంకెతో జతకట్టిన డిఎండికె



**చెన్నై :** తమిళనాడులో వచ్చేనెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పలు పార్టీలు పొత్తులను కుదుర్చుకుంటున్నాయి. అందులో భాగంగా దివంగత నటుడు విజయకాంత్ స్థాపించిన డిఎండికె గురువారం డిఎంకెనేతృత్వంలోని లౌకిక ప్రగతిశీల కూటమిలో చేరింది. ప్రతిపక్ష ఎఐఎడిఎంకె కూడా తన నేతృత్వంలోని ఎన్‌డిఎ వైపు పార్టీని ఆకర్షించేందుకు చురుకుగా ప్రయత్నిస్తుందనే వార్తల మధ్య డిఎండికె ఈ చర్య తీసుకుంది. అయితే ఎన్‌డిఎలో కీలక భాగస్వామి అయిన బిజెపి డిఎండికెపై విమర్శలు చేసింది. ఆ పార్టీ మునిగిపోతున్న ఓడలోకి ఎక్కారని, డిఎంకెతో సంబంధాలు ఏర్పరచుకున్నందుకు విజయకాంత్ ఆత్మ (ఆత్మ) పార్టీని ఎప్పటికీ క్షమించదన్నారు. కాగా, రెండు పార్టీలు ఎన్నికల పొత్తును ఏర్పరచుకోవడం ఇదే మొదటిసారి. 2011 జరిగిన ఎన్నికల్లో డిఎండికె జె జయలలిత నేతృత్వంలోని ఎఐఎడిఎంకెతో చేతులు కలిపింది. ఇదిలా ఉండగా, గురువారం, డిఎంకె ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు ఎం కె స్టాలిన్ సమక్షంలో డిఎంకె అగ్ర నాయకులు ఈ కూటమిలో చేరారు. డిఎంకె ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్, పార్టీ కోశాధికారి, ఆమె సోదరుడు ఎల్ కె సుధీష్ సహా సీనియర్ పార్టీ కార్యకర్తలతో కలిసి, భాగస్వామ్యాన్ని అధికారికం చేసుకోవాలని స్టాలిన్‌ను కోరారు. ప్రేమలత ముఖ్యమంత్రికి పూలగుత్తిని అందజేసి, డిఎంకె ఎంపి కనిమొళి, డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి గ్రూప్ ఫోటోకు పోజులిచ్చి కూటమిలోకి అధికారికంగా ప్రవేశించడాన్ని గుర్తుచేసుకున్నారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్టాలిన్ మాట్లాడుతూ, 'కెప్టెన్ విజయకాంత్ స్థాపించిన డిఎంకె ఎంపి కనిమొళి, డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి లౌకిక ప్రగతిశీల కూటమిలో చేరడం నాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది' అని అన్నారు. సమ్మిళిత వృద్ధి అనే 'ద్రవిడ నమూనా పాలన' కొనసాగింపు లక్ష్యమని ఆయన అన్నారు. తరువాత, విలేకరులతో ప్రేమలత మాట్లాడుతూ, డిఎండికె, డిఎంకెతో పొత్తు పెట్టుకుంది. తమ పార్టీ మద్దతుదారులతో చర్చించిన తరువాత తాము కూటమిలో చేరామని, కెప్టెన్ మాతో లేని ఈ సమయంలో కూటమిని ఏర్పాటు చేశామని చెప్పారు. 'ఈ కూటమి 2016లోనే ఏర్పడి ఉండాలి. కానీ, 10 సంవత్సరాల ఆలస్యం తర్వాత తాము డిఎంకె కూటమిలో చేరామన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా, ప్రేమలత మాట్లాడుతూ రెండు పార్టీలు త్వరలో సీట్ల పంపకాల కమిటీని ఏర్పాటు చేస్తాయన్నారు. వారు పోటీ చేయాల్సిన సీట్లను నిర్ణయిస్తారని, నియోజకవర్గాలను సోదరుడు స్టాలిన్ అధికారికంగా ప్రకటిస్తారని ఆమె వెల్లడించారు.

## ఏడుకు తగ్గిన వామపక్ష తీవ్రవాదం ప్రభావిత జిల్లాలు

**న్యూఢిల్లీ:** వామపక్ష తీవ్రవాదం ప్రభావిత జిల్లాల సంఖ్య ఎనిమిది నుండి ఏడుకు తగ్గించింది. తాజాగ నిర్వహించిన సమీక్షలో ఈ విషయం వెల్లడైంది. ఫిబ్రవరి 9 నుండి అమలులోకి వచ్చేలా అన్ని నక్సల్ ప్రభావిత రాష్ట్రాలకు హోం మంత్రిత్వ శాఖ ఇటీవల కొత్త వర్గీకరణను జారీ చేసిందని అధికారులు పిటిఐకి తెలిపారు. జార్ఖండ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌తో సహా తొమ్మిది రాష్ట్రాలలోని 38 జిల్లాలను విశ్లేషించి వామపక్ష తీవ్రవాద ప్రభావితాన్ని పరిష్కరించేందుకు జాతీయ విధానం, కార్యాచరణ ప్రణాళిక సమగ్ర సమీక్షను కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టింది. ఇలాంటి సమీక్ష చివరిసారిగా డిసెంబర్ 2025లో జరిగింది. కొత్త వర్గీకరణ ప్రకారం, నక్సలైట్ హింస, కార్యకలాపాలు ఇప్పటికీ నివేదించబడుతున్న వామపక్ష తీవ్రవాదం ప్రభావిత జిల్లాలు డిసెంబర్ 2025 సమీక్షలో గుర్తించబడిన ఎనిమిది నుండి ఏడుకు తగ్గించబడ్డాయి. ఈ ఏడు జిల్లాలు ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్, నారాయణపూర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ; జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్, ఒడిశాలోని కంధమాల్ ఉన్నాయి.



# తేనెటీగల దాడిలో అంపైర్ మృతి



**చెన్నై :** కాన్పూర్ (ఉత్తరప్రదేశ్)లోని ఉన్నావ్‌లోని క్రీడా మైదానంలో బుధవారం మధ్యాహ్నం క్రీడాకారులపై తేనెటీగల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో 60 ఏళ్ల క్రికెట్ అంపైర్ ప్రాణాలు కోల్పోయాడు. దాదాపు మూడు దశాబ్దాలుగా కాన్పూర్ క్రికెట్ అసోసియేషన్‌తో అనుబంధం ఉన్న మాణిక్ గుప్తా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అతన్ని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమించడంతో కాన్పూర్‌లోని ఒక ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఈ సంఘటన జరిగినప్పుడు ఉన్నావ్ శుక్లాగంజ్‌లోని సప్రు స్టేడియంలో వైఎంసిసి, పారామౌంట్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. కెసిఎ యు13 లీగ్ టోర్నమెంట్‌లో జరిగిన మునుపటి మ్యాచ్‌లో మాణిక్ అంపైర్‌గా పనిచేశాడు. ఆయన మధ్యాహ్నం 1:30 గంటలకు ముగిసింది. మొదటి మ్యాచ్ తర్వాత ప్రారంభమైన మరొక మ్యాచ్‌లో అంపైర్‌గా పనిచేస్తున్న తన స్నేహితుల్లో ఒకరి కోసం అతను అక్కడే ఉన్నాడు. అప్పుడు తేనెటీగలు దాడి చేశాయి అని కెసిఎ జనరల్ మేనేజర్ దినేష్ కటియార్ ఓ వార్తా పత్రికకు చెప్పారు. దాదాపు డజను మంది పిల్లలు, వీరిలో ఎక్కువ మంది తెల్లటి టీషర్టులు ధరించి ఉన్నారని, తేనెటీగలు కుట్టాయని కటియార్ చెప్పారు. 'సాధారణంగా తెల్లటి టీషర్టులు ధరించిన వారిపై దాడి జరిగింది. దాడి సమయంలో దాదాపు డజను మంది ఆటగాళ్లు, మరొక అంపైర్‌తో సహా మరికొందరు గాయపడ్డారు. మాణిక్‌కు బహుళ కుట్లు తగిలాయని, వెంటనే ఆసుపత్రికి తరలించారు అని ఆయన చెప్పారు. కాన్పూర్‌లోని ఫీల్‌ఖానా ప్రాంతంలో నివసించే గుప్తాకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. 'గురువారం కాన్పూర్‌లోని భగవత్ దాస్ ఘాట్‌లో ఆయన అంత్యక్రియలు జరిగాయి. మాణిక్ జిల్లా స్థాయి అంపైర్. ఆయన బంధువులకు కెసిఎ ఎక్స్‌గ్రేషియా అందిస్తుంది. అంతేకాకుండా, కాన్పూర్ క్రికెట్ సోదరభావం కూడా ఉన్నావ్ జిల్లా మేజిస్ట్రేట్‌తో చర్చలు జరుపుతోంది. జిల్లా పరిపాలన నుండి కూడా మేము కొంత ఆర్థిక సహాయం ఆశిస్తున్నాము. మాణిక్‌కు మాతో చాలా కాలంగా అనుబంధం ఉన్నందున, ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూసుకోవడానికి కూడా మేము సహకరిస్తాము' అని కటియార్ అన్నారు. మాణిక్ పూర్తికాల అంపైర్ అని, స్థానిక మ్యాచ్‌లలో అంపయిరింగ్ చేయడం ద్వారా వచ్చే మ్యాచ్ ఫీజులతో ఆయన జీవనం సాగించారని కటియార్ తెలియజేశారు. మాణిక్ డయాబెటిస్ ఉన్నాడని, ఈ ఆకస్మిక దాడి ఆయనను తీవ్రంగా కదిలించిందని కెసిఎ అధికారి తెలిపారు.

## సిఎఎ వ్యతిరేక పిటిషన్లపై...
# మే 5 నుంచి 'తుది విచారణ' షురూ

### సుప్రీంకోర్టు వెల్లడి




**న్యూఢిల్లీ :** పౌరసత్వ (సవరణ) చట్టం (సిఎఎ)2019 రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ ఇండియన్ యూనియన్ ఆఫ్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) ప్రధాన పిటిషన్ సహా 200కు పైగా దాఖలైన పిటిషన్లపై మే 5ను తుది విచారణ ప్రారంభించనున్నట్లు గురువారం సుప్రీంకోర్టు తెలిపింది. 2014 డిసెంబరు 31న లేదా అంతకుముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి దేశానికి వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, క్రైస్తవ, జైన, పార్సీ వర్గాలకు చెందిన వలసదారులకు పౌరసత్వం ఇవ్వడానికి పౌరసత్వ (సవరణ) చట్టం సుముఖంగా ఉంది. 2019 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న పిటిషన్లపై తుది విచారణకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విధానపరమైన ఆదేశాలను జారీచేసింది. ఐయుఎంఎల్ నాయకుడు సహా మరికొందరు దాఖలు చేసిన ఇతర పిటిషన్ల అన్నింటిని ఒకటిన్నర రోజులపాటు విచారిస్తామని, కేంద్రం తన వాదనలు వినిపించడానికి ఒక రోజు సమయం ఇస్తామని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లపై విచారణను దర్మాసనం మే 12న ముగించనున్నట్లు సిజెఐ సూర్యకాంత్ చెప్పారు. నాలుగు వారాలలోపు దీనికి సంబంధించి అదనపు డాక్యుమెంట్లు, సబ్మిషన్లను దాఖలు చేయాలని ధర్మాసనం పార్టీలను కోరింది. సిఎఎ పాన్ ఇండియా దరఖాస్తుకు సంబంధించిన పిటిషన్లను తొలుత విచారిస్తామని, ఆ తర్వాత అసోం, త్రిపురకు సంబంధించిన పిటిషన్లను విచారిస్తామని ధర్మాసనం తెలియజేసింది. అసోం సమస్య దేశంలోని మిగిలిన ప్రాంతాలకంటే భిన్నంగా ఉందని బెంచ్ పేర్కొంది. పౌరసత్వం కోసం మొదట కటాఫ్ 1971 మార్చి 24ను ప్రకటించినప్పటికీ, అనంతరం 2014 డిసెంబరు 31కి పొడిగించింది. పౌరసత్వం (సవరణ) నిబంధనలు, 2024 అమలుపై స్టే కోరుతూ దాఖలైన మధ్యంతర దరఖాస్తులకు స్పందించమని కేంద్రాన్ని కోరినప్పుడు ఈ విషయాలను చివరిసారిగా 2024 మార్చి 19న ధర్మాసనం ముందు జాబితా చేసింది. చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అయితే పిటిషనర్ల తరపున వాదించే సీనియర్ అడ్వకేట్ల బృందం కోరిన పౌరసత్వ (సవరణ) చట్టాన్ని అమలు చేసే నిబంధనల అమలుపై స్టే విధించడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పిటిషన్లు దాఖలుచేసిన వారిలో ఐయుఎంఎల్ సహా కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్, ఆర్‌జెడి నాయకుడు మనోజ్ ఝా, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా, ఎఐఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఉన్నారు.

## చంకలో పది రోజుల బిడ్డ...
# 12వ తరగతి పరీక్షకు హాజరు



**ముంబయి:** ఒక యువతి పది రోజుల బిడ్డతో కలిసి 12వ తరగతి పరీక్షకు హాజరైంది. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. నవజాత శిశువు కోసం ఉయ్యాల కూడా ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల శీతల్ చంద్రకాంత్ చిట్టే పది రోజుల కిందట నవజాత శిశువుకు జన్మనిచ్చింది. ఈనెల 18న ఆ బిడ్డను ఎత్తుకుని 12వ తరగతి పొలిటికల్ సైన్స్ బోర్డు పరీక్షకు ఒంటరిగా హాజరైంది. కాగా, ఇది గమనించిన పరీక్షల నిర్వాహకులు, అధికారులు శీతల్‌కు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఆమె పరీక్ష రాసేందుకు అనుకూలంగా ఒక క్లాస్‌రూమ్ కేటాయించారు. బిడ్డ విశ్రాంతి కోసం ఒక ఊయల కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు బిడ్డను ప్రసవించిన రెండు రోజులకే ఫిబ్రవరి 10న జరిగిన ఇంగ్లీష్ పరీక్ష కోసం సోదరితో కలిసి శీతల్ హాజరైంది. అయితే పరీక్షకు ఆమె వెంట ఎవరూ రాలేదు. భర్త పనికి వెళ్లడంతో తన బిడ్డను చూసుకోవడానికి ఇంట్లో ఎవరూ లేరని శీతల్ తెలిపింది. అందుకే బిడ్డతో కలిసి పరీక్షకు హాజరైనట్లు చెప్పింది. అయితే పెళ్లైనప్పటికీ చదువు కొనసాగింపు పట్ల ఆమె దృఢ సంకల్పాన్ని అధికారులు ప్రశంసించారు.

# మరో తిరుగుబాటు తప్పదు

### యువత నేపాల్ ప్రధాని కర్కి హెచ్చరిక

**కాఠ్మండు:** దేశంలో యువతరంలో నెలకున్న అసంతృప్తిని తొలగించి సమస్య పరిష్కరించకపోతే మరో తిరుగుబాటు ప్రమాదం ఉందని నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రి సుశబ్దుల్ కర్కి హెచ్చరించారు. కాఠ్మండులోని నేపాలీ ఆర్మీ పెవిలియన్‌లో గురువారం ఉదయం జరిగిన 76వ ప్రజాస్వామ్య దినోత్సవ వేడుకలలో ఆమె ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యంలో అనివార్యంగా సానుకూల ఫలితాలు ఉండాలని, పౌరుల హక్కులకు రక్షణ కల్పించాలని, వారికి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. గత ఏడాది సెప్టెంబరులో జరిగిన జనరేషన్ జెడ్ నిరసన ఉద్యమాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశంలో అవినీతిని సమూలంగా నిర్మూలించాలని జనరేషన్ జెడ్ ఉద్యమం గొంతెత్తి నినదించిందని గుర్తుచేశారు. బంధుప్రీత, అవినీతి, వివక్షలను దేశంలో, ప్రభుత్వ పాలన నుండి పారద్రోలాలని ఉద్యమకారులు కోరారని ఆ ఆశయాలను పాలకులు నెరవేర్చాల్సి ఉందన్నారు. మానవతా దృక్పథంతో రాజ్యవ్యవస్థ అంకితభావంతో ఆచరణాత్మకంగా స్పందించాలన్నారు.

# బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా '20 పాయింట్ల ఛార్జిషీట్'

### విడుదల చేసిన కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ వాద్రా

**గువహతి :** భారతీయ జనతాపార్టీ (బిజెపి) నేతృత్వంలోని అసోం ప్రభుత్వానికి వ్యతిరేకంగా 20 పాయింట్ల ఛార్జిషీట్‌ను కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ వాద్రా గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమం గువహతిలో అసోం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర పాలనా యంత్రాంగం అవినీతిలో కూరుకుపోయిందని, దాని యంత్రాంగాన్ని మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేసేందుకు వినియోగిస్తోందని ఆమె ఆరోపించారు. దశాబ్ద కాలంగా కొనసాగిన బిజెపి పాలనలో ఆరు స్థానిక వర్గాలకు ఎస్‌టి హోదా కల్పిస్తామని, టీ తోటల కార్మికులకు దినసరి వేతనాన్ని రూ.351కి పెంచడం వంటి హామీలను బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ఆరోపించింది. అసోం ఎన్నికల కోసం పార్టీ అభ్యర్థుల స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఉన్న ప్రియాంకగాంధీ వాద్రా రాష్ట్రంలో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా అసోం రాష్ట్రం గువహతికి వచ్చారు. బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం 'విపరీతమైన అవినీతి'కి పాల్పడుతోందని ఆమె నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఆయన సన్నిహిత మంత్రులు, ఆరోపించారు.



# ఎఐపై గుట్టెరస్ హెచ్చరికలు

అత్యంత ప్రచారార్భాటాల నడుమ ఢిల్లీలోని భారత మండపంలో ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026 కొనసాగుతోంది. దూసుకువస్తున్న కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – ఎఐ) పరిణామాలు, ప్రభావాలపై చర్చించేందుకు వివిధ దేశాధినేతలు, ఎఐ దిగ్గజాలకు సంబంధించి ఇది నాలుగవ అంతర్జాతీయ సమ్మేళనం. అంతకుముందు యునైటెడ్ కింగ్డమ్, సౌత్ కొరియా, ఫ్రాన్స్‌లో ఈ సమ్మిట్‌లు జరిగాయి. దక్షిణార్థ భూగోళంలో తొలిసారిగా ఫిబ్రవరి 16 – 21 తేదీలలో జరుగుతున్న ఈ సమ్మేళనానికి భారత ప్రభుత్వం ఆతిథ్యమిస్తోంది. ఏ అవకాశాన్నైనా మోదీ కిర్తి కిరీటంలో మరో కలికితురాయిగా ప్రచారం చేసే కేంద్ర ప్రభుత్వం, బిజెపి సోషల్ మీడియా టీమ్ ఈ అవకాశాన్నీ వదులుకోలేదు. ప్రతీది కొత్తగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే ఆవిష్కృతమైనట్లుగా, ఆయన కారణంగానే విశ్వగురువుగా వికసిస్తోందన్నట్లు చేస్తున్న ప్రచారం ఈసారి శృతి మించి పాకాన పడింది. తొలి మూడు రోజులు వివాదాల సుడిగుండంలో చిక్కుకొని భారతదేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మసకబార్చింది. మొదటి రోజు వచ్చిన వారికి సరైన ఏర్పాట్లు జరగలేదని విమర్శలు చెలరేగాయి. ఇక రెండవ రోజు సమ్మిట్ ప్రాంగణానికి ప్రధాని మోదీ ఆకస్మిక రాక, తీవ్ర ఇబ్బందులు కలిగించింది. అక్కడకు వచ్చిన ప్రతినిధులు, ఎగ్జిబిటర్‌లను బైటికి పంపడం ఒక ప్రసహనంగా మారిపోయింది. ఎఐ సదస్సుకు సరైన ఇంటర్నెట్ సౌకర్యం, యుపిఐ చెల్లింపుల సౌకర్యాలు వంటి మౌలిక వసతుల కల్పనలో వైఫల్యాల ముందు మోదీ ప్రచార లబ్ధి ఆకాంక్ష చిన్నబోయింది. చివరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. మూడవ రోజున చైనా డాగ్ రోబో అంశమైతే తలెత్తుకోలేకుండా చేసింది. గల్గోటియా యూనివర్సిటీ ప్రదర్శించిన ఎఐ ఆధారంగా నడుచుకునే రోబో డాగ్‌ను తమ విద్యార్థులే తయారు చేశారని యూనివర్సిటీ స్టాల్‌లోని యూనివర్సిటీ ప్రొఫెసర్ చెప్పిన విడియో వైరల్‌గా మారింది. వెంటనే అది చైనాలో తయారు చేసిన రోబో డాగ్ అని, అది ఇంటర్నెట్‌లో అమ్మకానికి ఉందన్న వాస్తవాలను నెటిజన్‌లు సోషల్‌మీడియాను ముంచెత్తారు. స్వీయ మేధస్సును ప్రపంచానికి ప్రదర్శించే వేదికపై చైనా నుంచి కొనుగోలు చేసిన డాగ్ రోబోను తమదిగా ఘనత వహించిన గల్గోటియా యూనివర్సిటీ చెప్పుకోవడం దేశ పరువును మంటకలిపింది. ఆ రోబోడాగ్‌ను మన ఆవిష్కరణగా తన సోషల్ మీడియాలో పెట్టుకున్న కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నెటిజెన్‌ల దెబ్బకు దానిని తొలగించారు. ఈ గల్గోటియా యూనివర్సిటీ ఏలికలకు అత్యంత సన్నిహితులుగా చెబుతూ సోషల్ మీడియాలో యూనివర్సిటీ యాజమాన్యం ప్రధాని మోదీతో దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. అంతేగాక, కరోనా వైరస్ చప్పట్లు, గంటలు కొట్టడం ద్వారా చనిపోయాయని ఆ యూనివర్సిటీ పరిశోధకులు ప్రచురించిన పరిశోధనా పత్రం సైతం ప్రత్యక్షమయ్యాయి. ఇక యూనివర్సిటీలో నాలుగేళ్ళ ఎఐ గ్రాడ్యుయేషన్ కోర్సుకు రూ.7 లక్షల వరకు ఫీజులుగా వసూలు చేస్తారని తెలియవచ్చింది.

ఇక సమ్మిట్ విషయానికి వస్తే, ఇందులో ఫ్రాన్స్, బ్రెజిల్ భూటాన్, స్విట్జర్లాండ్ తదితర దేశాధినేతలు, మంత్రులు హాజరవుతున్నారు. సదస్సుకు హాజరైన ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ అంటోనియో గుట్టెరస్ ఎఐకి సంబంధించి చేసిన హెచ్చరిక ఆలోచింపజేసేది. కృత్రిమ మేధ భవిష్యత్తును గుప్పెడు దేశాలు లేదా కొద్ది మంది బిలియనీర్ల ఇష్టాయిష్టాలకు వదిలేయొద్దని ఆయన అన్నారు. ఎఐ సమాజాలను, ఆర్థిక వ్యవస్థలను, పరిపాలనలను శరవేగంగా మార్చేస్తుందని, దీనిపై సరైన చర్యలు లేనట్లయితే, ఎఐ అసమానతలను పెంచుతుంది, వివక్షతను తీవ్రతరం చేస్తుంది, ముప్పు కలుగజేస్తుందనే ఆందోళనలో నిజం లేకపోలేదు.

ఎందుకంటే,మానవాళిపై అత్యంత వేగంగా ప్రభావం చూపనున్న సాంకేతిక విప్లవం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – ఎఐ). నిప్పు రాజేయడం, వ్యవసాయం తరువాత చక్రం రూపొందించడం పారిశ్రామిక విప్లవానికి దారితీసింది. పారిశ్రామిక విప్లవాన్ని తొలుత ఒడిసిపట్టుకున్న ఐరోపా, ముఖ్యంగా బ్రిటీష్ పాలకులు ప్రపంచంలోని అనేక దేశాలను వలస రాజ్యాలుగా మార్చేసుకున్నారు. శతాబ్దాల తరబడి వాటి సంపదను కొల్లగొట్టి, వాటిని కోలుకోలేని స్థితిలోకి నెట్టివేశారు. సంపద గుప్పెడు దేశాల చేతుల్లో కేంద్రీకృతమవడమే గాక, మిగతా దేశాలను బానిసలుగా మార్చేసుకున్నాయి. చివరకు ఆధిపత్య పోరు ప్రపంచ యుద్ధాలు, వలసరాజ్యాల జాతి విమోచనోద్యమాలకు దారి తీసి, ఫలితంగా అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. ఆ తరువాత వచ్చిన కంప్యూటర్ విప్లవాన్ని అందిపుచ్చుకున్న అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు ముందడుగు వేసాయి. మన భారతదేశం సైతం ఆ అవకాశవాన్ని అందిపుచ్చుకుంది.

అయితే, కృత్రిమ మేధతో ఉద్యోగాలు తొలగింపుతో పాటు మరోసారి సామ్రాజ్యవాద వలస పాలన వ్యవస్థకు బాటలు వేసే ప్రమాదం పొంచి ఉంది. కృత్రిమ మేధను అభివృద్ధి పరచడంలో ప్రపంచ కుబేరులే వందల కోట్ల డాలర్లు గుమ్మరిస్తున్నారు. ఇప్పటికే సమాజ ప్రయోజనానికి ఎఐని అభివృద్ధి పరచాలనే ఆశయంతో ఏర్పాటైన ఓపెన్ ఎఐ (చాట్ జిపిటి ఆవిష్కరించిన సంస్థ) క్రమంగా వ్యాపారకాంక్ష వైపునకు మళ్ళిందనే ఆరోపణలతో భాగస్వాములు వ్యాజ్యాలు వేసుకున్నారు. ఇప్పటికే ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా తదితర సామాజిక వేదికల సంస్థల వద్ద ఎఐ, డేటా ఎనలిటిక్స్ ద్వారా కోట్లాది వినియోగదారుల సమాచారం ఉంది. ఒకవేళ ప్రపంచాన్నే శాసించే స్థాయి లో ఎఐని ఏదైనా సంస్థ అభివృద్ధి పరిస్తే, దాన్ని ఆర్థిక ప్రయోజనాల నేగాక, తప్పుడు అవసరాలకు వినియోగించే ప్రమాదమూ లేకపోలేదు. ఏమీలేని రోజుల్లోనే వ్యాపారం పేరుతో వచ్చిన ఈస్టిండియా కంపెనీ కోట్లాది ప్రజలను నియంత్రించింది. ఆధునిక సమాచార, రక్షణ వ్యవస్థకు తోడుగా ఎఐని గుప్పిట పెట్టుకొని ప్రపంచ ప్రజల వ్యక్తిగత సమాచారం ఆధారంగా నయా పాలకులు తెరపైకి వచ్చే ముప్పు ఊహించలేనిదేమీ కాదు. కాబట్టి, ఎఐ అభివృద్ధి గుప్పెడు దేశాలు, బిలియనీర్ల చేతుల్లో బందీ కాకుండా, తక్షణ నియంత్రణ అవసరమన్నట్లుగా గుట్టెరస్ చేసిన వ్యాఖ్యలు వాస్తవ పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. ఎఐని వైద్యం, విద్య, ఆహార భద్రత,వాతావరణ చర్యలు, పౌర సేవల లభ్యత కోసం సరైన దిశలో అభివృద్ధి చేయాలనే ఆయన సూచన మానవాళి సంక్షేమానికి ఆచరణీయం.



## మిస్టర్ ప్రైమ్ మినిస్టర్...మీరూ నిషేధించండి !

**ప్రస్తుత జి–7 అధ్యక్ష స్థానంలో ఉన్న ఫ్రాన్స్ ఎఐ, డిజిటల్ దుర్వినియోగం నుండి పిల్లల రక్షించేందుకు కట్టుబడే దిశగా పనిచేస్తుంది. అందుకే ఫ్రాన్స్‌లో 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ నెట్‌వర్క్(సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్)లను నిషేధించే ప్రక్రియను మేము ప్రారంభిస్తున్నాం. ఇక్కడ ఉన్న గ్రీస్, స్పెయిన్ సహా అనేక యూరోపియన్ దేశాలు ఇందుకు కట్టుబడి ఉన్నాయి. మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ (ప్రధాని మోదీ), మీరు ఈ క్లబ్‌లో చేరతారని నాకు తెలుసు. పిల్లలు, టీనేజర్లను రక్షించడానికి భారతదేశం అలాంటి విధానంలో భాగమవుతుందనేది శుభవార్త. మన యువ పౌరులు నిజంగా సురక్షితంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎఐ ఆట నియమాలను రూపొందించడం కొనసాగించాలని నిశ్చయించుకున్నామని చెప్పడానికే నేను ఇక్కడకు వచ్చాను. భారతదేశం వంటి మా మిత్రదేశాలతో పాటు మేము కీలకమైన ఉమ్మడి విలువలు, సైన్స్, చట్టాలు, ప్రపంచ సమతుల్యతను నమ్ముతాము.**

- ఢిల్లీలో జరుగుతున్న ఎఐ సమ్మిట్‌లో ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్



# వేల సంవత్సరాల తెలంగాణ సాంస్కృతిక వారసత్వం

దక్కన్ పీఠభూమి సాంస్కృతిక హృదయంగా పేరుగాంచిన తెలంగాణకు దాదాపు 5,000 సంవత్సరాల వారసత్వం ఉంది. కాకతీయ, కుతుబ్షాహీ ఆసఫ్ జాహీ వంశ పాలకుల ఆశ్రయంతో ఈ ప్రాంతం కళలు, వాస్తు శిల్పం, వంటకాలు, సాహిత్యం వంటి రంగాల్లో వికసించింది. వారి పరిపాలనలో హిందూ–ఇస్లామీయ సంప్రదాయాలు సమన్వయంగా సహజీవనం చేసిన ప్రత్యేక సంస్కృతి రూపుదిద్దుకుంది. వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ ఈ సాంస్కృతిక కేంద్రాలుగా నిలిచా యి. రాష్ట్ర రాజధాని హైదరాబాదు గంగాజమునా తెహజీబ్ అనే సమ్మిళిత సంస్కృతికి ప్రతీకగా ప్రసిద్ధి చెందింది. 2019లో యునెస్కో హైదరాబాద్‌ను క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రానమీగా గుర్తించింది. హైదరాబాద్ బిర్యానీ, కబాబ్, హలీమ్ వంటి వంటకాలు తెలుగు, ఇండోఇస్లామిక్ ప్రభావాల సమ్మేళనాన్ని ప్రతిబింబిస్తాయి. రామప్ప దేవాలయం, వేయిస్తంభాల గుడి, వరంగల్ ఖిల్లా వంటి కాకతీయ యుగ వాస్తు శిల్ప కట్టడాలు ప్రాంత చారిత్రక వైభవాన్ని గుర్తుచేస్తాయి. తెలంగాణ పండుగలు రాష్ట్ర సమన్వయ భావాన్ని ప్రతిబింబిస్తాయి. బోనాలు మహంకాళి అమ్మవారికి అంకితం కాగా, బతుకమ్మ పూలతో స్త్రీత్వం ప్రకృతిని ఆరాధించే పండుగ. దసరా, ఉగాది, సంక్రాంతి, మిలాద్‌ఉన్‌నబీ, రంజాన్ పండుగలు సమాన ఉత్సాహంతో జరుపుకుంటారు. రాష్ట్రంలో 160కు పైగా జానపద కళారూపాలు ఉన్నాయి. వారసత్వ కళాకార సముదాయాలు వీటిని కొనసాగించాయి. శివుని అవతారాలను కీర్తించే ఒగ్గు కథ, సంగీతంతో సామాజిక సందేశాలను అందించే బుర్రకథ, నృత్య ప్రధానమైన చిందు భాగవతం వంటి రూపాలు ఒకప్పుడు గ్రామీణ జీవితంలో వినోదం, విద్యకు ముఖ్య సాధనాలుగా ఉండేది. గొల్లసుద్దులు, పేరిణి శివతాండవం, డప్పు నృత్యం, గుస్సాడి వంటి ఇతర కళారూపాలు కూడా విశేష ప్రాధాన్యం కలిగినవే. ప్రస్తుతం అనిశ్చిత ఆదాయం, పరిమిత ఆశ్రయం, పట్టణీకరణ కారణంగా అనేక కళాకారులు వేరే వృత్తులవైపు మళ్లుతున్నారు. బతుకమ్మ పాటలు పండుగల ద్వారా నిలుస్తున్నప్పటికీ, ఇతర కథారూపాలు క్రమంగా కనుమరుగ య్యే ప్రమాదంలో ఉన్నాయి. ప్రభుత్వ చర్యలు, తెలుగు విశ్వవిద్యాలయం మద్దతు, డిజిటల్ వేదికలు కొంత ఉపశమనం ఇచ్చాయి. అయితే ఆడియోవీడియో రికార్డింగ్, భద్రపరచడం, లిఖిత రూపంలో నమోదు చేయడం, అనువాదాలు చేయడం అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునికీకరణ వేగంగా ఉన్న ఈ కాలంలో ఈ మౌఖిక ప్రదర్శన సంప్రదాయాలను కాపాడడం సాంస్కృతిక బాధ్యత మాత్రమేకాక అత్యవసర కర్తవ్యంగా మారింది.



డా జి. వెన్నెల గద్దర్
చైర్‌పర్సన్, తెలంగాణ సాంస్కృతిక సారథి

# గ్రామీణాభివృద్ధిపై కేంద్రం గడసాము

**ఆర్.సాంబమూర్తి**

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు విరామంలో ఉన్నాయి. మార్చి 9 నుంచి పునఃసమావేశమవుతుంది. తొలి విడత సమావేశాలు ఆదివారం బడ్జెట్ సమర్పణతో ప్రారంభమై భారత్–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం ప్రకటన, ఎప్‌స్టీన్ ఫైల్స్, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధానమంత్రి లోక్‌సభలో సమాధానం చెప్పే సాంప్రదాయాన్ని దాటవేయటం, 8 మంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్, స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షం ప్రతిపాదించటం వంటి అసాధారణ ఘటనలతో ముగిసాయి. ఈ సంఘర్షణలో బడ్జెట్‌లో ఏముందనే మౌలికాంశం మరుగునపడింది. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన బడ్జెట్ సంఖ్యల్లో ఎంతో నాటకీయత చోటుచేసుకుంది. 2026–27కు రూ.1,97,023 కోట్లు కేటాయింపు జరిగింది. గ్రామీణ ఉపాధి హామీ 125 రోజులకు పెంపు చేయబడింది. గ్రామీణ గృహవసతి బడ్జెట్ దాదాపు 70శాతం పెరిగింది. గ్రామీణ రహదారులపై వ్యయం చేసే సొమ్ము 73శాతం పెరిగింది. సంఖ్యలను బట్టి బడ్జెట్‌పై తీర్పు చెప్పే పక్షంలో ఈ బడ్జెట్ చాలా బలంగా ఉంది, ఉదార స్వభావంతో ఉంది.

అయితే బడ్జెట్లు రంగస్థలంకాదు. అవి ప్రభుత్వ సామర్థ్యం, ప్రజల ఆకాంక్షల మధ్య కాంట్రాక్టులు. కేటాయింపులు – ఆచరణలో నిధుల విడుదల మధ్య అగాథం పెరిగిపోతే అది అంకెలకు పరిమితం కాదు, అసమ్మతిని విస్తృత పరుస్తుంది.

‘‘డిమాండ్ ఫర్ గ్రాంట్స్, 2026–27: గ్రామీణాభివృద్ధి’’ పేరుతో పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చి కూర్చిన వ్యయరీతులను జాగ్రత్తగా పరిశీలిస్తే, కేంద్రప్రభుత్వం వాగ్దానాలు విస్తరించినట్లు, వనరుల సమీకరణ రిస్క్‌ను రాష్ట్రాలకు బదలాయించినట్లు విదితమవుతుంది. బడ్జెట్ రాజకీయంగా దృఢంగా ఉన్నా, పాలనపరంగా బలహీనంగా ఉంది.

అతి స్పష్టంగా కనిపించే మార్పు – ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్‌ను వికసిత్ భారత్ జి రామ్ జీగా మార్పుచేయటం. ఇది ప్రతీకత పునరుద్ధరణ తప్ప మరేమీ కాదు. కుటుంబానికి పనిదినాల గరిష్ట పరిమితి 100 నుంచి 125 రోజులకు పెంపు చేశారు. కేటాయింపు రూ.95.692 కోట్లు. హామీ భాష యథాతథంగా ఉంది. అయితే ద్రవ్య కేటాయింపు స్వరూపం నిర్ణయాత్మకంగా మారింది. ఇంతకుముందు ఏర్పాటులో వేతనాల చెల్లింపు సహా దాదాపు 90శాతం కేంద్రం భరించేది. ఇప్పుడు కేంద్రం 60–40 ఫార్ములాలోకి మార్చి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపింది. అప్పుల భారంతో ఉన్న రాష్ట్రాలకు ఇది మరీ భారమవుతుంది. ఇంతకు క్రితం స్వరూపంలో కూడా చట్టబద్ధ హామీలు నెరవేర్చటం చాలా కష్టమైంది. కేంద్రం నిర్దేశించిన నియమాలకు మించిన వ్యయాన్ని రాష్ట్రాలు భరించాల్సి వచ్చేది. గత దశాబ్దకాలంలో హామీ పూర్వకంగా చూపిన ఉపాధి సగటు ఏడాదికి 48 రోజులే. లీగల్ గ్యారంటీలో సగం కన్నా తక్కువ. 10 కుటుంబాల్లో ఒకరికన్నా తక్కువకే పూర్తి 100 రోజులు పని దొరికింది. అందువల్ల కేటాయింపు సమస్య కాదు. 100 రోజులు పని కల్పించటంలో విఫలమైన యంత్రాంగం 125 రోజులు పని చూపగలుగుతుందా? ఇక చెల్లింపుల రికార్డు లోపభూయిష్టమే. 2025–26లో 31 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 20లో కార్మికులు నోటిఫై చేసిన వేతనం కన్నా తక్కువ పొందారు. రాజస్థాన్‌లో రోజుకు రూ.281నోటిఫై చేయగా సగటు చెల్లింపు రూ.221. తమిళనాడు రూ.336 నోటిఫై చేయగా కార్మికులకు అందినది రూ.268. ఇవి లెక్కల్లో లోపాలు కాదు. శ్రమద్వారా మర్యాదకు హామీ ఇస్తున్నట్లు చెబుతున్న వ్యవస్థలో ఇవి వ్యవస్థాగత లీకేజీలు.

నిరుద్యోగ భృతి విషయంలో వైఫల్యం మరీ స్పష్టంగా కనిపిస్తుంది. పనికోరిన 15 రోజులలోపు పనిచూపలేకపోతే ఈ భృతి చెల్లించాలి. 2019–2025 మధ్య చెల్లించవలసిన భృతిలో సుమారు 8 శాతమే పంపిణీ జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య కేవలం 2 శాతం. పని చూపలేనందుకు చెల్లించాల్సిన పరిహారం హామీని నెరవేర్చనపుడు అది ఆకాంక్ష అవుతుంది తప్ప హామీ కాజాలదు.

ఈలోపు, ఈ పథకం అమలులో పాల్గొంటున్న చైతన్యానికి ప్రతీకగా పరిగణించబడిన సోషల్ ఆడిట్లు బలహీనపడ్డాయి. ఈ సంవత్సరం 63 శాతం గ్రామపంచాయతీలే కనీసం ఒక ఆడిట్ నిర్వహించాయి. ఒక పంచాయతీ కార్యదర్శి సగటున 17గ్రామ పంచాయతీలు పర్యవేక్షించాలి! పరిపాలనా సామర్థ్యం విస్తరించకుండా అర్హులను పెంపు చేయటం ఆశాభావం ఉద్దీపింపచేయటం, ఆచరణ బలహీనంగా ఉండటమే అవుతుంది

**పి.ఎం.ఆవాస్ యోజన**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ కింద కేటాయింపు రూ.54,917 కోట్లకు పెంపు చేశారు. ఇది గత సంవత్సరపు సవరించిన అంచనా కన్నా 69 శాతం ఎక్కువ. గ్రామీణ బడ్జెట్‌లో కొట్టిచ్చినట్లు కనిపించే పెంపుదలల్లో ఇదొకటి. అయితే 2025–26లో ఈ బడ్జెట్‌లో కనీసం 41శాతం ఖర్చు చేయలేదు. కేవలం రూ.32,500 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. 4.15 కోట్ల గృహాల నిర్మాణం అంచనాలో 2.89కోట్లు అనగా 70శాతం పూర్తయినాయి. ఒక్కొక్క ఇంటికి కేంద్రం సహాయం మైదాన ప్రాంతంలో 1లక్ష 20వేలు, కొండ ప్రాంతాల్లో 1లక్ష 30వేలుగా ఉంది. పెరిగిన నిర్మాణ వ్యయం పరిగణనలోకి తీసుకుని పార్లమెంటరీ కమిటీలు రూ.4లక్షల సహాయం సిఫారసు చేశాయి. అయినా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదు.

**ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన**

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామీణ రోడ్ల నిర్మాణం కంటికి కనిపించే సఫలమైన అభివృద్ధి కార్యక్రమం. మంజూరు అయిన 8.36 లక్షల కిలోమీటర్ల నిడివి రోడ్లలో దాదాపు 94శాతం పూర్తి అయినాయి. 2026–27కు కేటాయింపు రూ.19వేల కోట్లు. ఇది గత సంవత్సరపు రివైజ్డ్ అంచనాలకన్నా 73శాతం పెంపుదల. రహదారుల నిర్మాణం ప్రాథమిక వసతుల కల్పనలో సగభాగం మాత్రమే. మిగతా సగం మెయింటెనెన్స్ – తరచూ నిర్లక్ష్యానికి గురవుతున్నది. 2025లో జాతీయ నాణ్యతా ప్రమాణాలతో తనిఖీ చేయగా 24శాతం రోడ్లు మెయింటినెన్స్ అసంతృప్తికరంగా ఉంది. రాష్ట్రస్థాయి తనిఖీలు కూడా 16 శాతం రోడ్లు ప్రాథమిక నాణ్యతా ప్రమాణాల ప్రకారం లేవని నిర్ధారించాయి. లోపాలను గుర్తించే నిర్ణీత కాలం ముగిశాక మెయింటినెన్స్ బాధ్యత రాష్ట్రాలది. చాలా రాష్ట్రాల వద్ద అందుకు ధనం ఉండదు.

**జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్**

జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ విస్తరణ కొనసాగుతున్నది. 10 కోట్లకు పైగా కుటుంబాలను పరివేష్టిస్తూ దాదాపు 92లక్షల స్వయం సహాయక గ్రూపులు సమీకరించబడినాయి. వాటికి రుణాలు అందజేత 2025–26లో రూ.12లక్షల కోట్లు దాటింది. తిరిగి చెల్లింపులు 98 శాతంగా బలంగా ఉన్నాయి.

పారుబాకీలు 2శాతం మాత్రమే. అయితే రుణాలకు, ఆదాయోత్పత్తికి సంబంధం లేదు. ఎందుకంటే దాదాపు 31 శాతం రుణాలు ఉత్పాదక పెట్టుబడిగా కాకుండా వినిమయం, ఆరోగ్యం, ఇంటి ఖర్చులకు ఉపయోగిస్తున్నారు.

ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయి. రుణం పొందటంలో దక్షిణాది, తూర్పు రాష్ట్రాలు ఆధిక్యంలో ఉండగా, ఉత్తర, మధ్య భారత్‌లలో చాలా ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ఒక దశాబ్దం క్రితం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో 14.7లక్షల మందికి శిక్షణ ఇచ్చారు. ఉపాధుల్లో నియామకం 70శాతం దరిదాపుల్లో ఉంది. 2025 మార్చి నాటికి శిక్షణా కేంద్రాల్లో 26 శాతమే పనిచేస్తున్నాయి. డబ్బుకు కొరత లేదు – కానీ దాన్ని మన్నికైన ఆదాయంగా మార్చటంలో అసమానత ఉంది.

**ఇదేమి వృద్ధాప్య పెన్షన్?**

జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కేటాయింపు రూ.9671 కోట్లకు పెరిగింది. అయితే 2025–26లో వినియోగం 67 శాతమే. కేంద్ర వృద్ధాప్య పథకం కింద చెల్లింపు 75 సంవత్సరాల లోపు వారికి నెలకు రూ.200, ఆపై వారికి రూ.500 కొనసాగుతున్నది. ఇందులో ఔదార్య ప్రదర్శన తప్ప ఆర్థికంగా ఏమాత్రం సరిపోదు. పైగా చెల్లింపులు కొన్ని రాష్ట్రాల్లో 990రోజులుగా నమోదైంది. అనేక రాష్ట్రాల్లో పెన్షన్ చెల్లింపు నెలవారీ బదులు మూడు నెలలకు, సంవత్సరానికొకసారి జరుగుతోంది.

భూవనరుల డిపార్ట్‌మెంట్ కేటాయింపు 51శాతం పెరిగింది. 2024–25లో లక్ష్యంగా పెట్టుకున్న భూసారం, తేమ సంరక్షణ విస్తీర్ణంలో 40శాతమే నెరవేరింది. ఇది చారిత్రకంగా జరుగుతున్న నిర్లక్ష్యం. డిజిటల్ ఇండియా భూమి హక్కుల రికార్డ్స్ ఆధునీకరణ కార్యక్రమం, డిజిటలైజేషన్ ఆఫ్ రికార్డ్ ఆఫ్ రైట్స్ కింద కార్యక్రమం పూర్తయినట్లు చెబుతున్నారు. కానీ సర్వే లేదా రీసర్వే కార్యక్రమంలో 15శాతం మాత్రమే పూర్తయింది.

2026–27 కేంద్ర బడ్జెట్‌లో విస్తారంగా పదగుంభన ఉంది. కేటాయింపులూ ఉన్నాయి. అసలు సమస్య ఏమంటే ప్రభుత్వ పథకాల నుంచి లబ్ధిదారుల సంఖ్య విస్తరిస్తున్నారు. కానీ అందుకు తగినట్లు ఆ ఫలాన్ని వారికి చేర్చే వ్యవస్థలను పటిష్టం చేయటంలేదు. ఉపాధి కల్పన పథకాల్లో రాష్ట్రాల వాటా పెంచటం ద్వారా, దీర్ఘకాలిక మెయింటెనెన్స్ భారాన్ని రాష్ట్రాలపై పెట్టడం ద్వారా కేంద్రం గ్రామీణాభివృద్ధిలో ద్రవ్య సమతౌల్యాన్ని మార్పుచేసింది. బాధ్యతను వికేంద్రీకరించింది. దీనితో లక్ష్యాలు నెరవేరక విశ్వసనీయత, గ్యారంటీల్లో విశ్వాసం క్రమంగా హరించుకుపోతుంది.

గ్రామీణ భారతానికి కొత్త పథకాలు, కొత్త నినాదాలు అవసరంలేదు. హామీయిచ్చిన వేతనాలు సకాలంలో చెల్లింపులు, గృహనిర్మాణాలకు వాస్తవికమైన తోడ్పాటు, రోడ్ల నిర్వహణ, సకాలంలో పెన్షన్‌లు, వాస్తవికమైన భూమి రికార్డులు అవసరం. అవి నెరవేర్చగలిగితే చాలు. ప్రచారం కోసం చేసే కేటాయింపులకు తగినట్లు డెలివరీ వ్యవస్థలను పటిష్టం చేయాలి.

# డబ్బు ఉచ్చులో ప్రజాస్వామ్యం!

ప్రజాస్వామ్యంలో ఓటు ఓ ఆయుధం. తమకు అందుబాటులో ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషిచేసే వారిని ఓటు ద్వారా ఎంపిక చేసుకోవడం ప్రజాస్వామ్యంలో ఒక సలక్షణం. జాతీయ, రాష్ట్రస్థాయిలో సైతం సామాజిక అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఓటు హక్కు ను వినియోగిస్తా రు. ఇప్పుడు ఓట్ల కొనుగోళ్లు, అమ్మకాల నేపథ్యంలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతుంది. ఎన్నికల గతిని డబ్బు మార్చి వేసింది. డబ్బు ప్రజాస్వామ్య ప్రక్రియ లో ప్రధానమైన ఎన్నికల ఫలితాలను శాసిం చే స్థితికి చేరింది. ఎక్కడ ప్రజాభిప్రాయం ఎన్నికల్లో ప్రస్ఫూటం కావడం లేదు. ధనబలం దానికి తోడు అధికార బలం ఫలితాల ను శాసిస్తున్నాయి. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో ఈ విషయం మరోమారు రుజువైంది. డబ్బును ఓటర్లకు పంపిణీ చేసే శక్తి లేకపోతే ఎన్నికల్లో పోటీ చేయడం సాధ్యం కాదన్న భావన అన్ని రాజకీయ పార్టీల్లోనూ వచ్చింది. అందుకే అభ్యర్థుల ఎంపికలోనూ రాజకీయ పార్టీల ఆలోచన విధానం మారింది. ఒకప్పుడు ఎన్నికల బరిలో ప్రజాధరణ కలిగిన నాయకులను, ప్రజలతో సత్సంబంధాలు ఉన్న వారిని అభ్యర్థులుగా ఎంపిక చేసే రాజకీయ పార్టీలు ఇప్పుడు కేవలం అర్థబలం కలిగిన వారినే ఎంపిక చేస్తున్నాయి. ఓటర్ల ఆలోచన విధానం కూడా మారింది. ఎవరు ఎక్కువగా డబ్బు ఇస్తే వారికి ఓటేద్దాం లేదా పోటీలో ఉన్న అందరూ అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకుందాం. ఎవరికో ఒకరికి వేసేద్దాం లేదా తలా ఒకటి వేసేద్దామన్న భావనలో ఉన్నారు తప్ప మంచి చెడు గురించి ఆలోచించడం లేదు. ఓట్లు అమ్ముకోవడంలో పేదలు లేదా మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కాస్త కక్కుర్తి పడ్డారేమో అనుకుంటూ పొరపాటే. ఉన్నత విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంపన్న వర్గాలు సైతం ఎన్నికల్లో పంపిణీ చేసే డబ్బు కోసం అర్రులు చాస్తున్నారు. వారు ఇచ్చేరూ.1,500, రూ.2 వేలు మొదలు ఎంత ఇచ్చినా తీసుకునేందుకు పోటీ పడుతున్నారు. ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీలో ఓ కాలనీలో 80 శాతానికి పైబడి ప్రభుత్వరంగంలో ఉన్న వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులే ఉన్నారు. వారిలో ఎక్కువ మంది ఈ దేశంలో ప్రజాస్వామ్యం పాలక వర్గాల వైఖరి తదితర అంశాలపై చర్చోపచర్చలు సాగించిన వారే ఉంటా రు. కానీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ఓటు అడగటానికి పోతే ముఖం మీదనే ఎంత పంచుతున్నారు, ఎప్పుడు పంచుతారు అంటూ ఓటు అడిగిన ప్రతి ఒక్కరిని ప్రశ్నించారు. ఏ ఒక్క ఇల్లు కూడా కాదనకుండా బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకుని ఓట్లు వేశారు. ఇందులో కొంతమంది ముగ్గురు అభ్యర్థుల వద్ద డబ్బు తీసుకున్న వారిలో కొందరు ఓటు వేయడానికి కూడా రాలేదని సమాచారం. పిల్లలు విదేశాల్లో ఉన్న వారు ఓటుకు రారని తెలిసినా అడిగి మరీ డబ్బులు తీసుకున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇంకా కొందరు వివిధ అసోసియేషన్లను ఏర్పాటు చేసి టోకుగా ఓట్లను రాజకీయ పార్టీలకు అమ్మినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. మున్సిపాలిటీలో కాలనీల వారీగా ఓట్లను గుర్తించి ఈ ఓట్లు మొత్తం మా చేతిలోనే ఉన్నాయంటూ రాజకీయ నాయకులకు చూపి బేరానికి దిగినట్లు అసోసియేషన్‌లో కొందరు ఆరోపిస్తున్నారు. రాజకీయాలంటే సేవా మార్గం. ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజ ల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టి దానికి రెండింతలు సంపాదించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. 1500 ఓట్లు ఉన్న ఓ కౌన్సిలర్ స్థానానికి గ్రామీణ నేపథ్యం కలిగిన ఓ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థి రూ.70లక్ష లు ఖర్చు పెట్టాడంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించుకోవచ్చు. నగరాలకు సమీపంలో ఓటు విలువ రూ.10వేల నుంచి రూ.70వేల వరకు పలికిందన్న ప్రచారానికి ఆధారాలు కూడా లభ్యమైన విషయం విధిత మే. ఇటువంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ప్రస్ఫూటమయ్యే పరిస్థితి కనిపించక పోగా ప్రజాసేవలో ఉన్నవారు, ప్రజల గురించి ఆలోచించే వారు ఇక ఎన్నికల బరి లో నిలిచే ప్రసక్తే లేదు. ఐదేండ్ల పాటు అడ్డంగా, అక్రమంగా సంపాదించుకుని ఎన్నికల్లో నిలబడి మళ్లీ అక్రమంగా సంపాదించుకోవడానికి ఎన్నికల్లో గెలుపు ఓ లైసెన్స్‌గా ఉపయోగపడుతుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ప్రజాస్వామ్యానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓట్ల ఏరివేత కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఒక పక్క ఎన్నికల్లో సామాన్యులకు ఓటు ఉండటం వాటిని తమకు అనుకూలంగా పోల్ చేయించుకోవడం ఎందుకు అనుకుంటున్న బిజెపి ఓట్ల తొలగింపు ప్రక్రియను చేపట్టింది. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రధానమైన ఎన్నికలు ఇప్పు డు ఒక తంతుగా మారాయి. సామాన్యుల ఓటు ఇప్పుడు సంపన్నులు పదవుల ద్వారా సంపాదించుకునేందుకు ఒక మార్గమవుతుంది. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికల ప్రక్రియలో మార్పులు తేవడం కూడా అత్య ఆవశ్యమైంది. యథేచ్ఛగా డబ్బులు పంపిణీ జరుగుతున్న, ఎన్నికల నిబంధనలకు బహిరంగంగానే తూట్లు పొడుస్తున్నా అధికార యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. ఎన్నికల ప్రక్రియలో మార్పులు తీసుకు వస్తే తప్ప మరో ప్రత్యామ్నాయంలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియాలన్న, ఓటుతో సరైన పాలకుణ్ణి ఎన్నుకోవాలనుకున్న ఎన్నికల ప్రక్రియలో మార్పు తప్పనిసరి.

ఏనుగు వెంకటేశ్వరరావు
ప్రజాపక్షం, ఖమ్మం

# సామాజిక న్యాయం విశ్వవ్యాప్తం కావాలి




డిజిటల్ ప్రపంచంలో ఆర్థిక పరిపుష్టి, సామాజిక న్యాయంతోనే సుస్థిర సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. ఇది సాకారం కావడానికి పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ, లింగసమానత్వం, నిరుద్యోగ సమస్యను అధిగమించడం, సామాజిక భద్రత, ఆర్థిక అసమానతల తొలగింపు, జనా భా నియంత్రణ, నిరక్షరాస్యత నిర్మూలన లాంటి ప్రధాన అంశాలు దోహదపడతాయని నమ్మిన ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంఘం (ఐఎల్‌ఒ) 2009 నుంచి ప్రతి ఏడాది 20 ఫిబ్రవరి రోజున ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ సోషల్ జస్టిస్) పాటించడం ఆనవాయితీగా వస్తోంది. సామాజిక న్యాయం సిద్ధించడానికి అందరికీ పనికల్పించడం, సామాజిక రక్షణ, రాజ్యాంగ హక్కుల కల్పన, సమసమాజ స్థాపనలకు చర్యలు తీసుకోవాలని సభ్య దేశాలకు ఐరాసఐఎల్‌ఒ సూచిస్తున్నది. విద్యార్థి దశ నుంచే పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ ప్రాధాన్యం, గ్లోబల్ పౌరసత్వం లాంటి సున్నిత అంశాల పట్ల విద్యాలయాల్లోనే అవగాహనలు కల్పించాలని ఐరాస సిఫార్సు చేస్తోంది. ప్రపంచ సామాజిక న్యాయ దినం–2026 ఇతివృత్తంగా సాంకేతికత, భాగస్వామ్యాల మాధ్యమంగా బహుముఖ సహకారంతో యువత ముందడుగు అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్లు, అందులో 40 కోట్ల యువత (15– 29 ఏండ్ల వయస్సు) కడు పేదరికంలో మగ్గుతున్నారని, వీరిలో సగానికి పైగా పేదలకు పనికల్పన జరగడం లేదని తేలింది. దాదాపు 26 కోట్ల అంతర్జాతీయ వలసదారులు, అందులో 44 శాతం వరకు మహిళలు ఉన్నారని ఐఎల్ ఒ అంచ నా వేసింది. అర్హతకు తగిన పని, పనికి తగిన వేతనం లభించని సమాజంలో సామాజిక అన్యాయాలు, హింసాత్మక ఘటనలు రాజ్యమేలుతాయని తెలుసు. మానవ హక్కుల ఉల్లంఘనలు, కృత్రిమ సామాజిక అవరోధాలు, కులమత విద్వేషాలు, లింగ/ఆర్థిక అసమానతలు, వలస కూలీల దీన పరిస్థితులు, దివ్యాంగుల సమస్యలు లాంటి సమస్యలకు సరైన సమాధానాలు సూచించగల సమాజంలో సామాజిక న్యాయం వర్ధిల్లుతుంది. అందరికీ సమసమాజం, సమగ్రాభివృద్ధిలో మనందరం అనే భావనలతో ప్రభుత్వాలు పథకాల పావులు కదుపుతూ, ఉద్యోగ ఉపాధులు పెరిగి సామాజిక న్యాయం అనే ప్రతిఫలం సిద్ధించడం జరుగుతుంది. అజ్ఞానం, పేదరికం, అన్యాయం కోరలు చాచినపుడు సామాజిక శాంతి కొరవడుతుంది. అన్యాయాన్ని సహించిన సమాజం భారీ మూల్యమే చెల్లించాల్సి ఉంటుం ది. ప్రధానంగా ఆర్థిక అసమానతలు తొలగినపుడు సామాజిక న్యాయ దేవత ప్రతిష్ట జరుగుతుందని గమనించి అందరం సామాజిక న్యాయాన్ని బలపరుచుదాం, ప్రపంచ శాంతి స్థాపన చే ద్దాం.

**(20, ఫిబ్రవరి ప్రపంచ సామాజిక న్యాయ దినోత్స వం సందర్భంగా)**

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



## గత పాలకులు రైతులను ఆదుకోలే

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : యాంత్రీకరణ పనిముట్లు రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ సంచాలక కార్యాలయంలో యంత్ర పనిముట్లు రైతులకు సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు రైతులను ఆదుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగానే రైతులకు యాంత్రీకరణ పనిముట్లు సుమారు రూ.1కోటి 11లక్షల విలువ గల పనిముట్లు అందజేసినట్లు తెలిపారు. ఫార్మర్ రిజిస్టర్, యూరియా యాప్‌లపై కూడా రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రతి వ్యవసాయ శాఖ అధికారి అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు పొందుతారన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించుటకు కార్యకర్తలు సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షులు గోవర్ధన్ పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందిస్తాం

### యూరియా సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో యూరియా సమస్యలపై బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి పి.శ్రవణ్‌కుమార్, ఇన్‌చార్జి ఏడీఏ సైదా నాయక్, నియోజకవర్గ అగ్రికల్చర్ అధికారులు, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న వారం రోజులు చాలా కీలకమన్నారు. వారం రోజులు రైతులకు ఇప్పటివరకు వచ్చిన యూరియా కంటే అధికంగా సొసైటీల్లో నిల్వలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి తెలిపారు. వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రానున్న వారం రోజులు రైతులకు సరిపడా యూరియా అందిస్తామని హామి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వారం రోజులు అప్రమత్తంగా ఉంటూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మరిపడిగ గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభపరిణామం అని, యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా వెలగాలని అన్నా రు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గూడెపు కుమార్, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరిగౌడ్, సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ సోమయ్య, విగ్రహ దాత బండారి సుభాష్ పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన మున్సిపాలిటీ నూతన పాలకవర్గం

### చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** నూతనంగా గెలుపొందిన దేవరకొండ మున్సిపాలిటి చైర్మన్, వైస్ చైర్మన్ పాలక మండలి సభ్యులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా పట్టణంలోని ఎంఎల్‌ఏ నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ రోడ్ షోలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్, డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్‌నేత , మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతో కలిసి భారీ ర్యాలీ నడుమ మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎంఎల్‌ఏ బాలునాయక్, డిసిసి అధ్యక్షులు కైలాష్‌నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతులు, అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ పూర్ణచందర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన కలెక్టర్

**ప్రజాపక్షం/నల్లగొండ:** ధర్వేశిపురం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.ఈ సమయంలో నల్లగొండ వైపు ప్రయాణిస్తున్న జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెంటనే స్పందించి మానవత్వం చాటుకున్నారు. గురువారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఉన్న కలెక్టర్, ధర్వేశిపురం వద్ద తాజాగా జరిగిన ప్రమాదాన్ని గమనించారు. కనగల్‌కు చెందిన యువకుడు పరుశురాం రక్తపు మడుగులో పడి ఉండగా వెంటనే వాహనం దిగిన కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.తక్షణమే అంబులెన్స్ ,పోలీసులకు సమాచారం అందించి,గాయపడిన యువకుడిని అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు.అదేవిధంగా ప్రమాద స్థలంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను దగ్గరుండి క్లియర్ చేయించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని స్వయంగా చూసుకుని ఆసుపత్రికి పంపించిన జిల్లా కలెక్టర్ చర్యలను స్థానికులు అభినందిస్తూ, ఆయన మానవత్వానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# త్వరగా ఎయిమ్స్ పనులు

### జులై నాటికి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

### నిర్మాణ జాప్యంపై కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లపై సీరియస్..

### 25 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని డిమాండ్




**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రి సేవలు ఈ ఏడాది జులై నాటికి సంపూర్ణంగా ప్రజలకు అందుబాటులోకి రావాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జరిగిన ఎయిమ్స్ 6వ ఇన్స్టిట్యూట్ బాడీ అధ్యక్షులు చంద్రశేఖర్ మహాదేవరావు మేష్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు రాజ్యసభ సభ్యులు డా॥ కె.లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్, సభ్యులు త్రిశంకర్ దేబ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంస్థ బలోపేతానికి అవసరమైన పలు ముఖ్యమైన కమిటీల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. ఇన్స్టిట్యూట్ బాడీప్రధానంగా సంస్థ పరిపాలన, ఆర్థిక క్రమశిక్షణను మెరుగుపరిచేందుకు గవర్నింగ్ బాడీ, స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ, స్టాండింగ్ అకడమిక్ కమిటీ, స్టాండింగ్ సెలెక్షన్ కమిటీ, స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ, హ్యూమన్ రిసోర్స్ సబ్ కమిటీల ఏర్పాటుపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి భవన నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యంపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే భవన నిర్మాణాలు రెండు ఏళ్లు ఆలస్యమయ్యాయని, ఇంకా ఎంతకాలం సాగదీస్తారని కాంట్రాక్టర్లను, కన్సల్టెంట్లను ఎంపీ నిలదీశారు. నిర్ణీత క్యాలెండర్ ప్రకారం పనులు పూర్తి చేసి అప్పగించాలని స్పష్టం చేశారు. నిర్మాణ వేగాన్ని పెంచేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని, రాత్రింబవళ్లు పనులు చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వైద్య సేవలు విస్తరించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉన్న రెండు డయాలసిస్ మిషన్లు సరిపోవని, తక్షణమే మరో 25 కొత్త డయాలసిస్ మిషన్లను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులపై సమగ్ర రిపోర్టు అందజేయాలని అధికారులను కోరారు. ఎయిమ్స్ ఉద్యోగ నియామకాలపై ఎంపీ చామల కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఎయిమ్స్లో జరిగే ఉద్యోగ నియామకాల్లో 25 శాతం కోటాను ఖచ్చితంగా స్థానికులకే కేటాయించాలి ' అని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

**ప్రయోజనాలు ఇవే..** ఈ కమిటీల ఏర్పాటు ద్వారా సంస్థలో పారదర్శకత పెరుగుతుందని, నియామక ప్రక్రియలు వేగవంతం కావడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యమవుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా తెలంగాణ ప్రజలకు మరింత చేరువగా అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సమావేశానికి వర్చువల్ గా పార్లమెంటు సభ్యులు డీకే అరుణ, పాల్గొన్నారు అదే విధంగా ప్రముఖ వైద్య నిపుణులు సంజయ్ జైన్ సి.ఎస్. యాజ్ఞిక్ తదితరులు సమావేశానికి హాజరై తమ విలువైన సూచనలను అందించారు.

## బత్తాయి సాగులో మెళకువలు పాటించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** బత్తాయి సాగులో రైతులు మెళకువలు పాటించి అధిక లాభాలు అర్జించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామం వద్ద ఉన్న ఉద్యానవన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థలపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లాలో బత్తాయి సాగు లక్ష ఎకరాల నుండి 41వేల ఎకరాలకు పడిపోయిందని అన్నారు. బత్తాయి సాగుతో పాటు మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్ళాలో చర్చించాల్సిన అవసరం ఉందని రైతులకు సూచించారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్‌పిఓ ఏర్పాటుకు నాబార్డ్ పరిశీలిస్తుందని అన్నారు. కొండాలక్ష్మణ్‌బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ రాజిరెడ్డి మాట్లాడుతూ బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న మార్కెటింగ్ సమస్యని తొలగించేందుకు ప్రస్తుతం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పురుగు మందులు అధికంగా వాడకుండా రైతులకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఉత్పాదక సంస్థలతో పాటు కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, పంట అమ్ముకోవడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. బత్తాయి రైతు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, పద్మారెడ్డి, వాసుదేవరెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి మార్కెటింగ్ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ చంద్రశేఖర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులు, ప్రజలతో మాట్లాడారు. అధికారులు సమయపాలన పాటించి ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సీజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్‌ఖాన్, నాబార్డ్ డిడిఎం వినయ్, శాస్త్రవేత్తలు రాజాగౌడ్, ఉద్యాన అధికారి సుభాషిని, తహశీల్దార్ నరేందర్, ఎంపిడివో స్వర్ణలత, వ్యవసాయ, హర్టికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో దారుణం...

### ప్రియురాలు దూరం పెడుతుందని ప్రేమోన్మాది సుత్తితో దాడి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ / చివ్వెంల** : ప్రేమించిన అమ్మాయి తనను దూరం పెడుతుందనే బాధతో ప్రేమోన్మాది ఆమె తలపై సుత్తితో బలంగా మోదిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నూతనకల్ మండలం అలుగునూరు గ్రామానికి చెందిన ఓ యువతి లింగంపల్లి గ్రామానికి చెందిన తన దూరపు బంధువు మహేష్ గత ఏనిమిది సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. ఇటీవల వారి మధ్య మనస్పర్థలు ఏర్పడి పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ జరుగగా దూరంగా ఉంటున్నారు. గత కొద్దిరోజులుగా ఆమె సూర్యాపేట పట్టణంలోని స్నేహానగర్‌లో ఉన్న తన అక్క ఇంట్లో నివాసం ఉంటూ లా చదువుతుంది. తనను దూరం పెట్టిందనే కోపంతో యువతి ఇంట్లో ఒంటరిగా ఉన్నది చూసి సుత్తి తీసుకవచ్చి దానిపై తలపై బలంగా మోదాడు. దీంతో స్పందన అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. దాడిలో యువతి తీవ్రంగా గాయపడగా ఆమెను స్థానికులు చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. దాడి చేసిన మహేష్‌ను స్థానికులు పట్టుకొని వీధిలోని కరెంట్ స్థంబానికి బంధించి దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రాంతం చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో ఎస్‌ఐ మహేశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. సంఘటనా స్థలానికి డిఎస్‌పి ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజశేఖర్‌లు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో అక్కడికి చేరుకొని దాడి జరిగిన ఇంటిలో ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నింధితున్ని పట్టుకొని చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.





## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు



### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశం

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలను పకడ్బందీగా, ఏర్పాట్లను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర భువనగిరి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్, ఇంటర్మీడియట్ అధికారి రమణి అధ్యక్షతన చీఫ్ సూపరింటెండెంట్‌లకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌లకు శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 28 పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి కేంద్రములో త్రాగు నీరు, వెలుతురు మంచిగా ఉండేటట్లు, ప్రతి క్లాస్ రూమ్‌లో గోడ గడియరాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన కన్వీనర్, జిల్లా పరీక్షల కమిటీ జిల్లా డిస్ట్రిక్ట్ బల్క్ ఫ్లైయింగ్ వెంటనే సిట్టింగ్ స్క్వాడ్‌లను ఆదేశించారు. ఎటువంటి అవకతవకలు జరిగిన dispatch చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మా డ్యూటీ ఇంతే... మధ్యాహ్నమే పోతాం

### మధ్యాహ్నం దాటితే ప్రజలకు అందని వైద్య సేవలు..

### నిర్లక్ష్యంగా డ్యూటీ చేస్తున్న వైద్యాధికారులు

**ప్రజాపక్షం/మునుగోడు:** సమయపాలనలో డ్యూటీలో ఉండి మండల ప్రజలకు ఏ ఆరోగ్య సమస్యలు వచ్చిన పరిష్కరించాల్సిన వైద్య అధికారులు మధ్యాహ్నం దాటితే మేము ఉండం అనే రీతిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ఉన్నప్పటికీ మండల ప్రజలకు సరైన సమయానికి వైద్య సేవలు అందడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ప్రతి రోజు మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు వారికీ ఉన్న ఆరోగ్య సమస్యలను చూయించుకోవటానికి ప్రభుత్వ దావకానకు వస్తూ ఉంటారు కానీ అధికారులు మాత్రం మధ్యాహ్నానికే ఇంటికి పోవడంతో చేసేది ఏమీ లేక ప్రవేటు ఆర్ఎంపీ డాక్టర్లను సొంత డబ్బులు పెట్టి వైద్యం చేయించుకుంటున్నారు. పేద ప్రజలకు వైద్యం సక్రమంగా అందిస్తున్నామని పాలకులు గొప్ప చెప్పుకుంటున్నారు.కానీ దానికి విరుద్ధంగా ప్రభుత్వ వైద్య అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా తమ ఇష్టానుసారంగా వస్తూ పోవడంతో మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఎల్లప్పుడూ వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘం నాయకులు కోరుతున్నారు.



## అమరజీవి పండరి జీవితం ప్రజా ఉద్యమానికి మార్గదర్శకం

**ప్రజాపక్షం/నల్లగొండ (కనగల్):** అమరజీవి పండరి జీవితం ప్రజా ఉద్యమానికి మార్గదర్శకం ఆయన ఆశయ సాధన కోసం పోరాట పంథాను కొనసాగించడమే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు.సిపిఐ కనగల్ మండల సహాయ కార్యదర్శి దోటి పండరి దశదిన కార్యక్రమాలు గురువారం కురంపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పండరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కురంపల్లి గ్రామానికి చెందిన దోటి పండరి అకాల మరణం జిల్లా కమ్యూనిస్టు శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపిందన్నారు.ఉద్యమాలకు అంకితమైన నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.తన తండ్రి దోటి అక్కలయ్య వారసత్వంతో కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఆచరిస్తూ పండరి అనేక ప్రజా ఉద్యమాల్లో ముందుండి నడిచారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,బొల్గూరి నరసింహ,మండల కార్యదర్శి గంటా సత్యనారాయణ, సర్పంచ్ పెంటయ్య,జిల్లా యాదయ్య, కుమారులు దోటి అక్కలయ్య,మల్లేష్ పాల్గొని పుష్పాంజలి ఘటించారు.



# దొంగలు అరెస్ట్.. రిమాండ్

### దొంగిలించిన సొమ్ము రికవరీ

### వివరాలను వెల్లడించిన డిఎస్‌పి శివరామరెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు** : మండలంలో ఈనెల 15న సుమారు రెండు లక్షల 45 వేల విలువగల బంగారాన్ని మహిళ మెడలో నుంచి నల్లపూసల గొలుసు దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను మునుగోడు పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను నల్లగొండ డిఎస్‌పి శివరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పలివెల గ్రామానికి చెందిన కొరుపోలు వెంకటమ్మ తమ వ్యవసాయ బావి దగ్గర చింతపండు తీస్తున్న క్రమంలో గుర్తుతెలియని ఇద్దరు దొంగలు ఆమె మెడలో నుంచి నల్లపూసల గొలుసు దొంగలించి పరారయ్యారు.బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టగా గురువారం మండల కేంద్రంలో చౌటుప్పల్ రోడ్‌లో కార్తికేయ కాటన్ మిల్లు దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో టిఎస్ 07 జి ఎఫ్1819 నెంబర్ గల టాటా టియాగో కారులో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన మాధ నరేందర్ గౌడ్,హైదరాబాద్ నాగోలుకు చెందిన వల్లపు సాయి కుమార్‌లను పోలీసులు విచారించగా నిందితులు ఇద్దరు మద్యపానం ఇతర వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో హైదరాబాద్ నుండి కారులో వచ్చి ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు.మరోసారి దొంగతనాలకు పాల్పడేందుకు వచ్చిన సమయంలో పోలీసులు అరెస్టు చేసి దొంగలించిన సొమ్మును రికవరీ చేసి నిందితులను రిమాండ్‌కు తరలించామని తెలిపారు.ఈకేసును చేదించడంలో ఎస్‌ఐ ఇరుగు రవి సిబ్బంది పట్ల నరసింహ,కావలి నరసింహ,బాలాజీ, హరితేజలను జిల్లా ఎస్‌పి శరత్‌చంద్ర పవర్ ప్రత్యేకంగా అభినందించారని.గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు విలువైన బంగారు ఆభరణాలు ధరించడం విషయంలో అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సివిల్ వర్క్స్ పనులు పెండింగ్ ఉండొద్దు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** పీ.ఎం.శ్రీ నిధుల నుండి మంజూరీ చేయబడిన పాఠశాలల్లో సివిల్ వర్క్స్ పనులను పెండింగ్ లేకుండా మార్చి, 15 వరకు పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్‌లో పీఎం శ్రీ క్రింద చేపట్టిన పనులను ఎంత మేరకు పూర్తి చేయడం జరిగిందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలకు మంజూరైన నిధులను నిబంధనల మేరకు ఎంత మేర నిధులు వినియోగించారని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం పరిధిలో ఉన్న పాఠశాలలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, లైబ్రరీ గదుల నిర్మాణం గురించి మంజూరైన నిధులను పాఠశాలలలో ఉన్న పనులను పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. కోటమర్తి, మల్లాపూర్, భువనగిరి గంజ్ పాఠశాలలో సమస్యలను గుర్తించి, ఇంజనీర్ వాటిని నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించేలా చూడాలని కలెక్టర్ ఇంజనీర్‌ను ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం చేపట్టిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డివిజనల్ ఇంజనీర్ శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## సమయపాలనలో ఎలాంటి రాజీలేదు

### సాయంత్రం 6 దాటితేనే పర్మిట్ రూమ్ అనుమతి:

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక

**ప్రజాపక్షం/మునుగోడు :** సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత మాత్రమే పర్మిట్ రూమ్‌లను తెరవాలని,నిర్ణయించిన సమయపాలనలో ఎలాంటి మార్పు ఉండబోదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడి స్పష్టం చేశారు.గురువారం మునుగోడు మండల కేంద్రంలో వైన్ షాపులను ఆకస్మికంగా పరిశీలించి నిర్వాహకులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. చౌటుప్పల్ రోడ్డులోని ఓవైన్ షాప్ వద్ద ఆగి పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సాయంత్రం 6 గంటల వరకు పర్మిట్ రూమ్‌లో గాని షాప్ చుట్టుపక్కల ప్రాంతాల్లో గాని ఎవరూ మద్యం సేవించకూడదని నిర్వాహకులకు కఠినంగా ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాల్సిందేనని,ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,శాంతిభద్రతలకు భంగం కలగకుండా వైన్ షాపుల నిర్వహణ ఉండాలని సూచించారు.ముఖ్యంగా పాఠశాలలు,దేవాలయాలు,నివాస ప్రాంతాల సమీపంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.వైన్ షాపుల సమయపాలనను పకడ్బందీగా అమలు చేయాలని,ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## యువతకు శివాజీ రోల్‌మోడల్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్

**ప్రజాపక్షం/జూబ్లీహిల్స్:** సామాన్యులే పాలకులుగా మారేవరకు పోరాటం కొనసాగించాలనే సిద్ధాంతంతో ఛత్రపతి శివాజీ ముందుకు సాగారని.. శివాజీ యువతకు రోల్‌మోడల్ అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా.. బంజారాహిల్స్ రోడ్ నెం4లోని మెహఫీల్ హోటల్ , షేక్‌పేట్ చౌరస్తా, బోరబండలోని భరత్‌నగర్, యూసుఫ్‌గూడలోని ఎల్‌ఆర్‌నగర్‌లలోని శివాజీ విగ్రహాలకు ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**శివాజీకి న్యాయవాదుల నివాళ్లు**

**చార్మినార్:** ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు తెలంగాణ హైకోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పొలాస శంకర్, గాలిబె విశాల్ , విష్ణువర్ధన్, సూరజ్ యాదవ్, కేవీ రామారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**చాంద్రాయణగుట్ట:** దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాయోధుడు ఛత్రపతి శివాజీ అని ఛత్రినాకా సిఐ కే.నాగేంద్రప్రసాద్‌వర్మ కొనియాడారు. ఈ మేరకు ఉప్పుగూడ డివిజన్ పరిధిలోని శివాజీనగర్ లోఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి సిఐ నాగేంద్రప్రసాద్‌వర్మ పూల మాల వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, బీజేపీ శ్రీనివాస్‌రావు,శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**ఖైరతాబాద్:** నిస్వార్థంతో దేశం కోసం ప్రాణాలర్పించిన మహాయోధులు ఛత్రపతి శివాజీ అని బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గం ఇంచార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఖైరతాబాద్ డివిజన్ రైల్వే గేట్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో మన్నె గోవర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షుడు గజ్జల ఆనంద్, మహేందర్ బాబు, చందు, మధుకర్ యాదవ్, కిశోర్, నాగరాజు, శ్రీనివాస్,అశోక్, నిశాంత్ ధనరాజ్, శశి, శౌరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**యాకుత్‌పురా:** శివాజీ కాశి మరాఠా నవ యువక్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గౌలిపుర డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌలిపుర మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



**ప్రజాపక్షం/చిక్కడపల్లి:** వాహనదారులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు, బల్దియా అధికారులు కొరడా ఝులిపించారు. ఈ మేరకు స్థానికుల ఫిర్యాదు మేరకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్యపార్క్, సాయిబాబా గుడి తదితర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి కొనసాగుతున్న వ్యాపారాలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి



చార్మినార్ జెడ్‌సి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/యాకుత్‌పురా:** సమస్యల పరిష్కారంలో భాగంగా అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించాలని చార్మినార్ జెడ్‌సి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం ఉదయం సంతోష్‌నగర్, యాకుత్‌పురా సర్కిళ్ల పరిధిలోని సంతోష్‌నగర్, యాదగిరి థియేటర్, ఐఎస్‌సదన్, వినయ్‌నగర్‌కాలనీ, దీన్‌దయాల్ పార్క్, లక్ష్మినగర్, సింగరేణి కాలనీ, గ్రీన్‌పార్కు తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు.

## కనులపండువగా భజన్ సంధ్య

**ప్రజాపక్షం / సోమాజిగూడ :**అగ్రవంశీ ''శ్యామ్ ఫాల్గున మహోత్సవం–2026ను విజయవంతంగా జరిగింది. గురువారం బషీర్‌బాగ్‌లో ''హమ్ దో శ్యామ్ ప్రేమీ గ్రూప్, గ్రేటర్ హైదరాబాద్'' సహకారంతో శ్యామ్ బాబా మహారాజా శ్రీ అగ్రసేన్ జీ వారి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం నిశాన్ యాత్ర, భక్తి భజనల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎంపి ఈటల రాజేందర్ విచ్చేసి, మాట్లాడారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఉపాధ్యక్షులు రూపేశ్ అగ్రవాల్, కార్యదర్శి వికాస్‌కేశన్‌తోపాటు పలువరు పదాధికారులు, ఇతర శాఖల సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌ను జీహెచ్‌ఎంసిలో విలీనం చేయాలి



**ప్రజాపక్షం/కంటోన్మెంట్:** వెంటనే కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసిలో విలీనం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కోరారు. ఈ మేరకు గురువారం కంటోన్మెంట్ మెర్జర్ మూవ్‌మెంట్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కంటోన్మెంట్ బోర్డు విలీన స్ఫూర్తిని చాటిచెప్పేలా బోయిన్‌పల్లి యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటోన్మెంట్ మెర్జర్ మూవ్‌మెంట్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ను ఆవిష్కరించానని తెలిపారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

ఆసుపత్రిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
కలెక్టర్ విజయేందిర బోయి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ మెడికల్ వార్డులను సందర్శించి రోగులు వైద్య అధికారులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత తదితర విషయాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.తనిఖీలో భాగంగా కలెక్టర్ ముందుగా ఎమర్జెన్సీ మెడికల్ వార్డును సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకే పడకపై ఇద్దరు రోగులు ఉండటాన్ని గమనించి, వారికి ఎందుకు వేరు వేరు బెడ్లు ఇవ్వలేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వార్డులో 24 గంటలు ఎంత మంది వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారని అడగగా, ఇద్దరు చీఫ్ మెడికల్ ఆఫీసర్లు సేవలందిస్తున్నారని అధికారులు తెలిపారు. తదుపరి ఐసీయూ విభాగాన్ని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితి అందుతున్న చికిత్స పై ఆరా తీశారు. ఏడాది నుంచి మరమ్మత్తులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఎలక్ట్రికల్, ప్లంబింగ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి వచ్చే వారంలోగా చెల్లింపు గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం ఆసుపత్రి వంటశాలలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రోగులకు ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. రోజు సుమారు 450మంది రోగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందిస్తున్నామని పోషకాహార నిపుణురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సునీల్ కుమార్, సీనియర్ వైద్యురాలు డా.మధావి, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నర్వ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/నర్వ :** నర్వ మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈనెల 24న నర్వ యాస్పిరేషన్ బ్లాక్ మండలాన్ని నీతి అయోగ్ అదనపు మిషన్ డైరెక్టర్ సందర్శిస్తున్నందున ఆ సందర్శన సన్నాహాలను గురువారం కలెక్టర్ పర్యవేక్షించారు. ముందుగా నర్వ మండలంలోని పెద్ద కడుమూర్ గ్రామ పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మండల పరిషత్ ప్రాథమిక, పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, సౌకర్యాలు, పరికరాలు, విద్యార్థుల పురోగతి, మధ్యాహ్న భోజనం నాణ్యత, పీఎం శ్రీ స్కూల్ పథకం కింద వార్షిక బడ్జెట్ వ్యయం, కొనసాగుతున్న పాఠశాల కార్యక్రమాలు, టాయిలెట్ సౌకర్యాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏఎక్స్ ఎల్ ల్యాబ్ , లైబ్రరీ గదులను పరిశీలించారు. వాటి వినియోగం గురించి ఆయా పాఠశాలల హెచ్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాయికోడ్ గ్రామంలోని మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, ఎంపీడీవో శ్రీనివాస్, యాస్పరేషన్ బ్లాక్ సమన్వయకర్త బాలాజీ, ఎంఈఓ , సిడిపిఓ పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని మార్చగలిగేశక్తి విద్యకు మాత్రమే


**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ప్రపంచాన్ని మార్చగలిగే శక్తికేవలం విద్యకుమాత్రమే ఉందని, విద్యార్థి దశలోనే వివిధ రంగాలలో నైపుణ్యతను సాధించి జీవితంలో స్థిరపడాలని గ్రామసర్పంచ్ బెట్టారిరేణుక నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భగనేనినర్సింహ్ములు అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవాలను నిర్వహించారు. కళాశాల వారోత్సవాలకు ముఖ్య అథితులుగా బెట్టారిరేణుక నాగరాజు, ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలమ్మ, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెట్టారి రేణుక నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నవీన్, విజయ్‌కుమార్, సౌజన్య, శివశంకర్, రవీందర్‌రెడ్డి, శివలీల, యాదయ్య, పురుషోత్తం, సిబ్బంది అబిబ్, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో స్థలమిస్తారా... రంగారెడ్డిగూడలో కట్టమంటారా?

గడువులోపుగా స్థలాలపై స్పష్టత ఇవ్వాలి
ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పష్టికరణ



**ప్రజాపక్షం/జడ్చర్ల :** మండల కార్యాలయాలను కట్టడానికి రాజాపూర్‌లో స్థలం ఇవ్వకపోతే వాటిని తన స్వగ్రామం రంగారెడ్డిగూడలో ఉన్న ఆలయ భూమిలో నిర్మిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రాజాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొత్తగా మంజూరైన గ్రామైక్య మహిళా సంఘాల భవనాలు, నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగానే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ తాను కూడా రాజాపూర్ మండలానికి చెందిన వాడినేనని, రాజాపూర్ మండల కేంద్రంలోనే మండల స్థాయి భవనాలన్నీ ఉండాలనే కోరిక తనకు కూడా ఉందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజాపూర్‌లో రాళ్లల్లో గుట్టల్లో ఇష్టానుసారంగా ప్లాటింగ్ చేసి ఉన్న స్థలాలన్నింటికీ కబ్జాలు చేశారని, రాజాపూర్‌లో ఎమ్మార్వో ఆఫీస్ కట్టడానికి స్థలం ఉందని అబద్దాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎమ్మార్వో ఎంపిడిఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ భవనాలు రాజాపూర్ మండల కేంద్రంలోనే ఉండాలని తాను కూడా కోరుకుంటున్నానని, అయితే ఈ భవనాలను నిర్మించడానికి ఎక్కడా స్థలాలు లేకపోవడంతో తాను ఏమీచేయలేకపోతున్నానని వాపోయారు. అందుకే తాను ఈ ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడానికి అవసరమైన జాగాలు చూపించడానికి బిఆర్ఎస్ నేతలకు వారం రోజులు గడువు ఇస్తున్నారని చెప్పారు. ఈ గడువు లోపుగా బిఆర్ఎస్ నేతలు మండల కేంద్రంలో జాగాలు చూపించకపోతే ఇక తాను తప్పనిసరైన పరిస్థితుల్లో ఈ భవనాలను రంగారెడ్డిగూడలో కడతానని హెచ్చరించారు. వారం రోజుల క్రితం బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఇస్తామన్న 20 గుంటల భూమిని వారం రోజుల లోపుగా రిజిస్ట్రేషన్ చేయించకపోతే తాను ఆ భవనాలను రంగారెడ్డి గూడలోనే కట్టాల్సి వస్తుందని స్పష్టీకరించారు. ఒక నిర్ణయం బీఆర్ఎస్ నాయకులదేనని, వారం రోజుల లోపుగా ఈ విషయంలో వారు స్పష్టతను ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు.




## మట్టిపరీక్షలు చేయించుకొని రైతులు అధిక దిగుబడులు సాధించుకోవాలి

రాష్ట్ర వ్యవసాయకమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**ప్రజాపక్షం/వంగూర్ :** ప్రతిరైతు తమ వ్యవసాయ భూముల్లో మట్టి నమూనా పరీక్షలు చేయించుకొని వ్యవసాయరంగంలో అధిక దిగబడులు సాధించాలని రాష్ట్ర వ్యవసాయ కమీషన్‌చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్‌లు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా విత్తనాలు వేసే ముందు మట్టిపరీక్షలు చేయించుకోవాలన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అనంతరం వ్యవసాయశాఖ సిబ్బందికి భూసారపరీక్ష కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమీషన్‌మెంబర్ కెవిఎన్‌రెడ్డి, సర్పంచ్ వెంకటయ్య, వ్యవసాయశాఖ సంచారకులు సుచిత్ర, ఆడిషనల్ డైరెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి యశ్వంత్‌రావు, మండలశాఖ అధికారులు , రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణరావు చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/చిన్నంబావి :** బిసి సామాజిక వర్గ వాల్మీకి ముద్దుబిడ్డ అయిన రెడ్డి జ్యోతి సత్యంకు కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు గాను చిన్నంబావి మండల వాల్మీకి సంఘం అధ్వర్యంలో మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు వాల్మీకిలను సోదరాభావంతో చూస్తూ ఇటీవల కొల్లాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన వాల్మీకి ముద్దుబిడ్డ రెడ్డి సత్యం జ్యోతికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం మా వాల్మీకులను ఉన్నత పదవితో గౌరవించడం శుభపరిమాణమని మంత్రి జూపల్లి కృష్ణారావుకు మరోమారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాల్మీకి తాలూకా అధ్యక్షుడు పి.రాజకుమార్ నాయుడు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందుకే కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి వాల్మీకి బోయ బిడ్డకు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అన్ని గ్రామాల వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన మరుసటిరోజు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులతో 7 లక్షల 50 వేలు రూపాయలు ఖర్చుతో 12వ వార్డులో పీర్ల చావిడి నిర్మాణానికి మున్సిపల్ కార్యవర్గం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, 12వ వార్డు మెంబర్ శైలజ, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు శివసాయి, తాటికొండ కృష్ణ, భాగ్యలక్ష్మి , యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**ప్రజాపక్షం/కొత్తకోట :** కొత్తకోట మండలం రామనంతపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం కొత్తకోట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల కొరకు ప్యాడ్లు, పెన్నులు అందించడం జరిగింది. అందులో భాగంగా అప్పారాల, పామాపురం, మిరాసీపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ప్యాడ్లు, పెన్నులు అందించడం జరిగింది. అలాగే కొత్తకోట మండలం అన్ని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తానని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , గ్రామ యువకులు పాల్గొన్నారు.

## 23న గద్వాలలో రైతుల సమావేశం

**ప్రజాపక్షం/గద్వాలరూరల్ :** జిల్లా కేంద్రంలో ఈనెల 23న ఉదయం 10 గంటలకు రైతుల సమస్యలపై సమావేశం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరు కానున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు జిల్లా నాయకులు రంగస్వామి, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, మండల నాయకులు ప్రేమ్ రాజ్, మునెప్పగోపాల్, గొర్ల తిమ్మప్ప, రోషన్న తదితరులు పాల్గొన్నారు.

## అపర సంజీవనిలుగా నిలుస్తున్న 108/102 అంబులెన్స్ సేవలు

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యవసర వైద్య సేవలలో 108, 102 అంబులెన్సులు అపర సంజీవనిలుగా ప్రజలను ఆదుకుంటున్నాయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె.రవి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని 108/102 అంబులెన్స వాహనాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అందులో ఉన్న వైద్య పరికరాలు, మందులు, సౌకర్యాల పనితీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జివికె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 అంబులెన్స్ సేవలు ప్రమాదాలు, అత్యవసర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న బాధితులకు వేగంగా స్పందిస్తూ సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు సురక్షితంగా తరలిస్తున్నాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెహబూబ్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాము, సాయి, అంబులెన్స్ ఫైలెట్ శివయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఏళ్ల నాటి సొంతింటి కల నెరవేరింది

ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేసిన
చాపల శ్యామల యాదగిరి
దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ప్రజాపక్షం/వనపర్తి న్యూటౌన్ :** ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి పట్టణం 1వ వార్డు రాయిగడ్డకు చెందిన శ్యామల భర్త యాదగిరిలు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌసర్, బ్రహ్మచారి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు దేవన్న నాయుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల మంజూరికి డిబిటి ఆక్టివేషన్ తప్పనిసరి



జిల్లా బిసి సంక్షేమశాఖ ఉప సంచాలకులు జి.ఆశన్న

**ప్రజాపక్షం / హైదరాబాద్ సిటీ బ్యూరో :** ఉపకార వేతనాల మంజూరు కోసం బ్యాంక్ ఖాతా యొక్క ఆధార్ సిడింగ్ తద్వారా డిబిటి ఆక్టివేషన్ తప్పని సరి అని జిల్లా బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి.ఆశన్న ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఫారాలను సంబంధిత పత్రాలతో బిసిడబ్ల్యాడి కార్యాలయంలో అందచేయాలని చెప్పారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద నమోదు చేసుకున్న బిసి, ఇబిసి విద్యార్థుల ఉపకార వేతనాల మొత్తం విడుదలకోసం బ్యాక్ ఖాతాలను ఆధార్ నెంబర్‌తో సిడ్ చేసి సంబందిత బ్యాంక్ బ్రాంచి లేదా ఎన్‌పిసిఐ పోర్టల్ ద్వారా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రి, పిజి , ప్రొఫెషనల్, ఇంజనీరింగ్, ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థులకు ఈ సమాచారం అందేలా నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని తెలిపారు. ఉపకార వేతనాలకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని కాబట్టి ఈ విద్యాసంవత్సరానికి( 202526)కు దరఖాస్తు చేసుకున్నఅర్హులైన విద్యార్థుల ఫారాలకు సంబంధిత ధృవీకరణ పత్రాలు జత చేసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు.



## 'బడ్జెట్‌లో పెన్షనర్ల బకాయిలకు నిధులివ్వాలి'



**ప్రజాపక్షం/సోమాజిగూడ:**రానున్న బడ్జెట్ సమావే శాల్లో పెన్షనర్ల బకాయిల కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. 2024 మార్చి నుంచి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు మార్చి 1లోపు బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో వచ్చే నెల 2 నుంచి ఇందిరాపార్కు వద్ద తమకు మద్దతుగా కామారెడ్డి ఎంఎల్‌ఏ కాటేపల్లి వెంకట రమణారెడ్డి చేపట్టే నిరాహారదీక్షకు సంఘీభావంగా వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు దీక్షలో కూర్చుంటారని తెలిపారు. పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం పాలవుతున్నారని, ఇప్పటివరకు 66 మంది మృతిచెందారన్నారు. బకాయిలన్నీ ఒకేసారి చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి కనపర్తి దివాకర్,ఆనందం, శ్రీనివాస్, రవీందర్‌కుమార్, లక్ష్మి నారాయణ, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా క్రికెట్‌లో 'మహా'రాణి

## దిగ్గజాలను దాటేసిన హర్మన్‌ప్రీత్!




వన్డే వరల్డ్ కప్ విజయంతో భారత మహిళా క్రికెట్ సుదీర్ఘ కలను సాకారం చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ కొత్త ఏడాదిలో చరిత్ర సృష్టించింది. టీమిండియాకు తొలి ఐసిసి ట్రోఫీ అందించిన సారథిగా అప్పుడు రికార్డు నెల కొల్పిన తను.. ఈసారి దిగ్గజాలకు సాధ్యమవ్వని ఘనత సొంతం చేసుకుంది. అంత ర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడినమహిళగా హర్మన్‌ప్రీత్ అవతరించింది. ఆస్ట్రేలియా గడ్డపై గురువారం రెండో టి–20లో ఆడడం ద్వారా హర్మన్‌ప్రీత్ ఈఫీట్ సాధిం చింది. దూకుడైన ఆటతో భారత జట్టులో కీలక బ్యాటర్‌గా ఎదిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ తనపేరిట పలు రికార్డులు రాసు కుంటోంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. టీమిండియాను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్ ప్రీత్.. అత్యధిక మ్యాచ్‌లు ఆడేసింది. అంత ర్జాతీయ క్రికెట్‌లో న్యూజి లాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేస్తూ 356వ మ్యాచ్‌లో ఆడింది భారత కెప్టెన్.

**189 టి–20లు...** చిన్నప్పటి నుంచి క్రికెట్టే ధ్యాసగా పెరిగిన ఈ పంజాబీ కెరటం 2009లో అరంగేట్రం చేసింది. అనతికాలంలోనే మూడు ఫార్మాట్లలోనూ పాతుకుపోయింది. ఇండియా తరఫున మిథాలీ రాజ్‌ను ఎప్పుడో అధిగమించిన హర్మన్‌ప్రీత్ .. ఆస్ట్రేలియా గడ్డపై బేట్స్‌ను వెనక్కి నెట్టేసింది. ఇప్పటివరకూ ఆరు టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20లు ఆడింది. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్ల జాబితాలో ఎలీసాపెర్రీ (ఆస్ట్రేలియా) 349, మిథాలీ రాజ్ (భారత్) 333, చార్లొట్టే ఎడ్వర్డ్స్ (ఇంగ్లండ్) 309, సోఫీ డెవినె(న్యూజిలాండ్) 305 మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

**అబ్బాయిలతో కలిసి ప్రాక్టీస్...** పంజాబ్‌లోని మొగా గ్రామంలో 1989 మార్చి 8న హర్మన్ ప్రీత్ జన్మించింది. ఆమె తండ్రి హర్మీందర్ సింగ్ జిల్లా న్యాయస్థానంలో క్లర్క్. తల్లి సత్వీందర్ కౌర్ గృహిణి. హర్మన్ వాళ్ల నాన్నకు క్రీడలంటే ఆసక్తి. ఆయన బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ ఆడడం చూసి క్రీడల మీద ఇష్టం పెంచుకుంది హర్మన్‌ప్రీత్. దాంతో, అప్పటివరకూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఆమె క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రైవేట్ విద్యాసంస్థలో చేరింది. క్రికెటర్‌గా రాణించేందుకు అన్ని నైపుణ్యాలున్న హర్మన్‌ను చూసిన కమల్దీష్ సింగ్ సోధీ .. తన ప్రైవేట్ అకాడమీలో చేర్చుకున్నాడు. అక్కడ అబ్బాయి లతో కలిసి క్రికెట్ ప్రాక్టీస్ చేసిన హర్మన్‌ప్రీత్.. బలంగా షాట్లు కొట్టడంతో పట్టుసాధించింది. సోధీ తర్ఫీదులో రాటుదేలిన హర్మన్ జూనియర్ స్థాయిలో సత్తాచాటి.. 2009 మార్చిలో వన్డేలలో అరంగేట్రం చేసింది. అదే ఏడాది జూన్‌లో టి–20ల్లోనూ ఎంట్రీ ఇచ్చి నిలకడగా రాణిస్తూ కీలక ప్లేయర్‌గా ఎదిగింది. 2012లో తొలిసారి ఆసియా కప్‌కు సారథ్యం వహించిన హర్మన్ 2016లో మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా ఎంపికైంది. ఆమె నేతృత్వంలో.. భారతజట్టు 2020లో పొట్టి ప్రపంచకప్ ఫైనల్ చేరింది. అనంతరం మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు రెండు ట్రోఫీలు సాధించి పెట్టింది

# సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ

సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. పొట్టి సిరీస్ తొలిపోరు కంగుతిన్న ఆతిథ్య జట్టు రెండో మ్యాచ్‌లో భారత్‌కు షాకిచ్చింది. ఓపెనర్లు జార్జియా వోల్(88), బెత్ మూనీ(46)ల విధ్వంసంతో టీమిండియాకు సవాల్ విసిరిన ఆసీస్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్(36) పోరాడినా మిగతా బ్యాటర్లు విఫలమవ్వడం విజయావకాశాల్ని దెబ్బతీసింది. అష్లే గార్డ్నర్ (3–22) తిప్పేయగా 19 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్.. మూడు టీ20ల సిరీస్‌ను సమం చేసింది. ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. పేసర్లు రేణుకా సింగ్.. క్రాంతి గౌడ్‌లు ఆరంభంలోనే వికెట్ తీయకపోవడంతో ఓపెనర్లు జార్జ్ వోల్(88), బెత్ మూనీ(46)లు చెలరేగిపోయారు. పోటీపోటీగా బౌండరీలతో టీమిండియా బౌలింగ్ దళంపై విరుచుకుపడిన ఇద్దరూ.. తొలి వికెకు సెంచరీ భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు బాటలు వేశారు. ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల ఛేదనలో ఓపెనర్లు స్మృతి మంధాన(31), షఫాలీ వర్మ(29)లు ధనాధన్ ఆడినా.. ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఆసీస్ సారథి మొలినెక్స్ ఓవర్లో షఫాలీ వెనుదిరగగా.. డేంజరస్ మంధానను కిమ్‌గార్త్(216) పెవిలియన్ పంపింది. జెమీమా రోడ్రిగ్స్ (4) ఇలా వచ్చి అలావెళ్లగా.. కెప్టెన్ కౌర్(36), రీచా ఘోష్(19) కాసేపు పోరాడారు. హర్మన్‌ప్రీత్‌ను గార్త్ ఔట్ చేయడమే ఆలస్యం భారత జట్టు టకటకా వికెట్లు కోల్పోయింది. 19 పరుగుల తేడాతో గెలిచిన ఆసీస్ పొట్టి సిరీస్‌ను 11తో సమం చేసింది.

# శ్రీలంకను ఓడించిన జింబాబ్వే!




ప్రపంచకప్‌లో జింబాబ్వే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఇంటికి పంపిన ఆఫ్రికా జట్టు మరో సంచలనం ఈసారి శ్రీలంకను చిత్తు చేసింది. నాకౌట్‌కు అజేయంగా దూసుకెళ్లాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలపై నీళ్లు చల్లింది. బౌలర్ల కృషిని నిలబెడుతూ.. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(63 నాటౌట్), కెప్టెన్ సికిందర్ రజా(45)లు చెలరేగిపోగా.., పొట్టి క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక ఛేదనతో రికార్డు నెలకొల్పింది. తద్వారా ఆస్ట్రేలియాపై విజయం గాలివాటం కాదని.. తమలో విజయకాంక్ష రగులుతూనే ఉందని పెద్ద జట్లకు హెచ్చరికలు పంపింది సికిందర్ రజా బృందం.

# పోటీ కోసం జికె

(గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

## జాతీయ పతాకంలో ఉన్న ధర్మ చక్రంలోని గీతలు ఎన్ని?



- మొదటి బహదూర్ అసలు పేరు?
  ముజజ్జం
- శ్రీలంక తన పేరును 'సిలోన్' నుంచి ఏ సంవత్సరంలో మార్చుకుంది?
  1972
- భారతదేశంలో సముద్ర తీరం ఉన్న రాష్ట్రాలు ఎన్ని?
  9
- ప్రపంచంలో ఎత్తయిన విమానాశ్రయం ఉన్న ప్రదేశం?
  బంగ్దా, తూర్పు టిబెట్
- వాస్కోడిగామా రెండోసారి భారతదేశానికి వచ్చిన సంవత్సరం?
  1502
- అత్యంత పొడవైన పోస్టల్ నెట్ వర్క్ ఉన్న దేశమేది?
  భారతదేశం
- భారత న్యాయవ్యవస్థ ఏ దేశ న్యాయవ్యవస్థను పోలి ఉంది?
  గ్రేట్ బ్రిటన్
- సాంఘిక దురాచారాలు ప్రబలిన కాలం ఎవరిది?
  కాకతీయులు
- రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల సహాయంతో ఇస్రో తీసిన భూమి ఛాయాచిత్రాలను ఏమని పిలుస్తారు?
  భువన్
- దాదాభాయ్ నౌరోజీ జాతీయ ఆదాయం లెక్కించిన సంవత్సరం?
  1868
- 1970లో అణ్వాయుధ పరీక్షలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం ఏది?
  గ్రీన్‌పీస్
- గురు నానక్ వారసుడు ఎవరు?
  గురుఅంగద్
- ఐక్యరాజ్యసమితిలోని ఏ అంగాన్ని ప్రపంచ పార్లమెంట్ అని పిలుస్తారు?
  జనరల్ అసెంబ్లీ
- భారతదేశంలో పోర్చుగీసు గవర్నరుగా ఎవరిని నియమించారు?
  ఫ్రాన్సిస్కోడి అల్మైడా
- ఆహార పదార్థాలు జీర్ణం కావటానికి తోడ్పడే కణాంగాలు?
  లైసోసోమ్‌లు
- భూగోళంపై జలభాగం శాతం ఎంత?
  71%
- డిఎన్ఎ మరియు ప్రోటీనులతో నిర్మితమైనది?
  క్రొమాటిన్
- భారతదేశ స్థలాకృతి చిత్రాలను తయారుచేసే సంస్థ ఏది?
  సర్వే ఆఫ్ ఇండియా
- విలువైన రత్నం 'కెంపు'లో అల్యూమినియం ట్రైఆక్సైడ్తో పాటు స్వల్పంగా ఉండే పదార్థం ఏది?
  క్రోమియం
- నాగార్జునకొండలో బయల్పడిన అశ్వమేథ వేదిక ఎవరిది?
  శాంతమూలుడు
- ఇక్ష్వాకుల రాజధాని ఏది?
  విజయపురి
- అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉంది?
  హేగ్
- తురుష్కులు కాన్స్టాంటినోపుల్ను ఆక్రమించిన సంవత్సరం?
  1453
- కణాంగాలలో ముఖ్యమైనది?
  కేంద్రకము
- భూమిపై ఉన్న చిన్న ఖండం
  ఆస్ట్రేలియా
- జీవులన్నిటికి ప్రధానమైన మూలం.
  కణం



- పిర్ పంజాల్ పర్వతశ్రేణి యీ రాష్ట్రంలో ఉంది.
  జమ్ము కాశ్మీర్
- అత్యుత్తమ విద్యుత్ వాహకం ఏది?
  వెండి
- కిందివాటిలో ఏది ఒకే మూలకాన్ని కలిగి ఉంటుంది?
  వజ్రం
- మొదటి అటామిక్ బాంబు రూపకర్త ఎవరు?
  ఒ. హాన్
- ఏనుగు సగటు జీవిత కాలం ఎన్నేళ్లు?
  57
- లోక్‌సభకు పోటీచేయడానికి కనీస వయసు ఎంత?
  25
- ప్రపంచంలో అత్యధిక వేగంతో నడిచే రైలు ఉన్న దేశమేది?
  జపాన్
- హుగ్లీని పోర్చుగీసు వారి నుంచి ఆక్రమించిన మొగలు చక్రవర్తి ఎవరు?
  షాజహాన్
- జాతీయ పతాకంలో ఉన్న ధర్మ చక్రంలోని గీతలు ఎన్ని?
  24
- చంద్రయాన్1 ఉపగ్రహాన్ని కక్ష్యలో ఉంచడానికి ఇస్రో ఉపయోగించిన వాహక నౌక ఏది?
  పీఎస్ఎల్వీసీ11
- తెలంగాణలో బొగ్గు ఉత్పత్తి అధికంగా చేస్తున్న జిల్లా ఏది?
  ఖమ్మం
- హిందూ నాగరికతను ఎవరు ఆరంభించారు?
  ఆర్యులు
- నీతి ఆయోగ్ (జాతీయ ప్రణాళిక సంఘం) అధ్యక్షుడు ఎవరు?
  ప్రధానమంత్రి
- పొడవుగా, గొలుసులా ఉండే దీవుల సముదాయాన్ని ఏమంటారు?
  ఆర్చిపెలాగో
- యునెస్కో (UNESCO) కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
  ప్యారిస్
- ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ వాహక నౌకల్లో మొదట విజయవంతమైంది ఏది?
  జీఎస్ఎల్వీ డీ2

# శివాజీ చరిత్రను వక్రీకరించడం సరికాదు

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ చరిత్రను వక్రీకరించడం సరికాదని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. గురువారం ఛత్రపతి శివాజీ 396వ జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద శివాజీ భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ శివాజీ కాలంలో అనేకమంది రాజులు ఉన్నప్పటికీ కేవలం శివాజీనే దేశ ప్రజలందరూ కొనియాడడం వెనకాల శివాజీ సంక్షేమం దాగిఉందన్నారు. కానీ నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ శివాజీని హిందూ ప్రతినిధిగా కొలవడం వల్ల అసలు చరిత్ర మరుగున పడుతుందన్నారు. శివాజీ చరిత్రను వాస్తవాలతో ప్రజలముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. శివాజీ అన్ని మతాలవారిని సమానంగా చూసుకున్నారని, తన సైన్యంలో 30శాతం ముస్లింలను సాయుధ గారంలో, అంగరక్షకులుగా నియమించుకుని పనిచేశాడన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏసురత్నం, బత్తుల సిద్ధేశ్వర్, మండల సహాయ కార్యదర్శులు హరినాథ్‌రావు, రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, యువజన సమాఖ్య కార్యదర్శి వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు నరహరి, రాహుల్, సంజీవ్, భాస్కర్, రామస్వామి, తొండ వెంకట్, శ్రీనివాస్, సహదేవరెడ్డి, సంజీవ్, చారి, చంద్రయ్య, నర్సింహ, కుమారస్వామి, నరసయ్య, ఇమామ్, దస్తగిరి, కృష్ణ పాల్గొన్నారు.

### ఛత్రపతి మహారాజ్ అందరివాడు

**సంగారెడ్డి :** సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సంగారెడ్డి జిల్లా సహాకార్యదర్శి ఎంఎ రెహెమాన్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీని ఒక వర్గానికే పరిమితం చేయడం సరైనది కాదని, మతోన్మాదులు శివాజీ చరిత్రను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడిచి దేశ సమగ్రాభివృద్ధికి దోహద పడాలని విజ్ఞప్తి చేశారు. జయంతి కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బి.వెంకటరాజ్యం, బాబు జగ్జీవన్‌రామ్, సమత, సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.వేణుగోపాల్, సయ్యద్ సమద్, విష్ణువర్ధన్‌రెడ్డి, సి.ప్రవీణ్, కాశీనాథ్, ఆంజనేయులు, డి.సంగమేష్, కె.హర్షవర్దన్, రాజీవ్ పాల్గొన్నారు.

### శివాజీ ముస్లిం వ్యతిరేకి కాదు

**కోరుట్ల :** దేశ చరిత్రలో గొప్ప యోధుడిగా శివాజీ పేరుకు ప్రత్యేకత ఉందని ఎఐటియుసి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ శివాజీ ముస్లింల వ్యతిరేకి కాదని, తన రాజ్యంలో లౌకికవాదాన్ని పాటించారన్నారు. నేటి యువత చత్రపతి శివాజీ మార్గదర్శకంలో నడవాలన్నారు. సమావేశంలో సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయ గౌరవ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం అధ్యక్షులు రాస భూమయ్య, వృద్ధుల సంక్షేమం అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య, ఎఐఎస్ఎఫ్ ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి సమీర్, అందే వంశీకృష్ణ, అడ్వకేట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.






# పోరాటాలతోనే గుర్తింపు



### సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పోరాటాలతోనే నాయకులకు గుర్తింపు లభిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా సిపిఐ యువనేత మార్కపురి సూర్యను గెలిపించిన 41వ డివిజన్ ప్రజలు అభినందనీయులని ఆయన అన్నారు. బుధవారం రాత్రి 8వకాలనీలోని కత్తుల కొమరయ్య భవన్‌లో జరిగిన సన్మాన సభలో సూర్యను ఘనంగా సన్మానించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, కమాన్ పూర్ మండల సిపిఐ కార్యదర్శి కందుకూరి రాజారత్నం మాట్లాడుతూ చిన్న వయసులో కార్పొరేటర్‌గా గెలిచిన సూర్యకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా డివిజన్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డివిజన్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాడని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు లక్షెట్టి ప్రకాష్ , అర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, మహిళా సమాఖ్య నాయకురాలు ఎల్.నర్మదా, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కొండ్ర సత్యనారాయణ, ఇల్లుటూరి పుల్లయ్య, మామిడి మహేందర్, టి.రాజసాగర్, చిట్టెంపల్లి మహేందర్, కుమారస్వామి, బొంత రాజు, తాళ్లపల్లి నారాయణ, జాడి ఆంజనేయులు, నూకల మొండి, వెంకటేష్, ఎజ్జ రాజయ్య, కుక్కల శ్రీనివాస్, కడారి లింగయ్య, స్టోర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి :** భూపాలపల్లి పట్టణంలోని 24 వ వార్డు నుండి సిపిఐ అభ్యర్థిగా విజయం సాధించిన వేముల జ్యోతి శ్రీకాంత్‌ను బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు, సిపిఐ నాయకులు భీమనాథుని సత్యనారాయణ, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి, సిపిఐ నాయకులు క్యాతరాజ్ సతీష్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మున్సిపల్ పాలక వర్గం దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# ఎఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా నూతన కమిటీ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాకతీయ యూనివర్సిటీ ఫార్మసి ఆడిటోరియంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా రెండో మహాసభలు విజయవంతంగా పూర్తయ్యాయి. జిల్లాలోని వివిధ మండలాలు, పలు కళాశాలల నుంచి విద్యార్థి ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరై విద్యార్థి సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. మహాసభలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వుట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా భాషబోయిన సంతోష్, జిల్లా కోశాధికారిగా పెండ్యాల బన్నీ, ఉపాధ్యక్షులుగా బొజ్జ జ్యోతి, వేల్పుల చరణ్, జక్కుల భానుప్రసాద్, సిపతి వినయ్, కొండ చరణ్, సహాయ కార్యదర్శులుగా బండి లావణ్య, కొమ్ము సాయి, కుక్కల కుమార్, చిర్ర సాయి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎం.భాను, కె.సాయి శ్రీనాథ్, పి బన్నీ, కె.రితీష్. బి.హేమంత్, డి.విశాల్, కె.లోకేష్, ఎం.శివ, కె.సుజిత్, సభ్యులుగా వి.ఆదిత్య, టి.తేజ, బి.శ్రీకాంత్, ఎం.కార్తీక్, పి.అంజలి, కె.కౌశిక్, పి.గణేష్, పి.అరవింద్, ఎస్.రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విద్య కాషాయకరణ, విద్య కార్పొరేట్కరణ, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఫీజుల తగ్గింపు, హాస్టల్ సదుపాయాల మెరుగుదల, స్కాలర్‌షిప్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కమిటీ ఎన్నికకు సహకరించిన ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తిచేయాలి : సిపిఐ



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్‌లో బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం కమలాపూర్ మండలంలోని కన్నూర్, గూడూరు గ్రామాలకు చెందిన పలువురు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. వారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ కమలాపూర్ బస్టాండ్ పరిస్థితి అతిగతి లేని విధంగా ఉందన్నారు. ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు రోడ్డుపై వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. బస్టాండ్ నామరూపంగా నిర్మాణం జరిగింది. దాన్ని పార్కింగ్, బిచ్చగాళ్ళు పడుకునే దానికి పని చేస్తుంది తప్పా ప్రయాణికులకు పనికిరాకుండా పోయిందన్నారు. బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజా పోరాటాలు చేసుకుంటూ పార్టీ విధానాలపై పలువురిని ఆకర్షించే విధంగా సిపిఐ పని చేస్తుందన్నారు. గాజుల పోషాలు, కిన్నెర సంతోష్, గాజుల దిలీప్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నకిర్తి ఓదేలు, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి జక్కు రాజు గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి, సిపిఐ మండల సహాయకార్యదర్శి గోలే మహేందర్, రైతు సంఘం మండల అధ్యక్షులు ఇసంపల్లి శంకర్, సహాయ కార్యదర్శి కొలుగూరి బాలరాజు పాల్గొన్నారు.

# నేటి నుంచి జలమండలి బస్తీ బాట

## వారంలో నాలుగు రోజులు పర్యటన - అందుబాటులో డైరెక్టర్ నుంచి సిబ్బంది వరకు

## పర్యటనపై ప్రతి శనివారం సమీక్షా సమావేశం - ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యం



**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** విస్తరిస్తున్న నగరం.. పెరుగుతున్న జనాభా.. పెరిగిన వినియోగం.. వేసవి నేపథ్యంలో వినియోగదారులకు సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే సంకల్పంతో జలమండలి బస్తీ బాట చేపడుతోంది. వారంలో నాలుగు రోజులు జలమండలి పరిధిలోని బస్తీ, కాలనీలలో ప్రతి మంగళవారం, బుధవారం, శుక్రవారం, శనివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు మేనేజింగ్ డైరెక్టర్ నుంచి వార్డు మేనేజర్ల వరకు పర్యటిస్తారు. ఈనెల 20 నుంచి జలమండలి బస్తీ బాట ప్రారంభం కానుంది. ప్రజల్లో జలమండలిపై మరింత నమ్మకం కలిగించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు.

జలమండలి బోర్డు పరిధి కోర్ అర్బన్ రీజయన్ వరకు పెరగడంతో మంచినీటి సరఫరా.. సీవరేజ్ సేవలు మరింత సమర్థవంతంగా అందించే విధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలు గుర్తించి వాటిని అధిగమించడంతో పాటు ప్రజలనుంచి సమస్యలు తెలుసుకునే విధంగా 'జలమండలి.. బస్తీ బాట' పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ నుంచి వార్డు మేనేజర్ల వరకు భాగస్వామ్యులుగా ఉంటారు. ఉదయం 7 గంటల నుంచి 10 వరకు పర్యటన.. అనంతరం మధ్యాహ్నాం రెండు గంటల నుంచి కార్యాలయంలో యధావిధిగా అందుబాటులో ఉంటారు. క్షేత్రస్థాయిలో ఎండీ నుంచి వార్డు మేనేజర్ల వరకు పర్యటించి, మంచినీరు, సీవరేజీ సమస్యలు గుర్తించి, ప్రజలతో మాట్లాడి, సమస్యలు తెలుసుకొని, తాత్కాలిక సమస్యలు తక్షణమే పరిష్కారించి, శాశ్వత పరిష్కారం కోసం వార్డుల వారిగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. బస్తీలో పర్యటన తీరును పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ ఎండీ, డైరెక్టర్లు, రీజియన్ ఈడీలు, డైరెక్టర్ (ఆపరేషన్)లు, జోన్ సీజీఎం, జనరల్ మేనేర్లు, సర్కిల్ డీజీఎం వరకు వారి పరిధిలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. సమస్యల పరిష్కరానికి ప్రజలతో మమేకం అవుతారు.

**క్షేత్రస్థాయి పర్యటనలో...** సీవరేజీ మ్యాన్ హోల్స్, పైప్ లైన్ పరిస్థితి, లీకేజీ, ఓవర్ ఫ్లో, డీసిల్టింగ్ పరిశీలన.. సత్వర చర్యలు చేపడతారు. వాటర్ పైప్‌లైన్, లీకేజీలు, నీటి సరఫరాలో సమయ పాలన, నీటి వృధా, లోప్రెషర్, నల్లలకు మోటర్ల బిగింపు, సరఫరా అవుతున్న తాగు నీటి నాణ్యత పరిశీలించి.. సత్వర చర్యలు తీసుకుంటారు. అలాగే నివాసాల్లో భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు, ఇంజక్షన్ బోర్వెల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

**డైలీ రిపోర్టు...** ప్రతి వార్డు మేనేజర్ పర్యటన రోజుకు సంబంధించి గుర్తించిన సమస్యలు, తాత్కాలిక పరిష్కారాలు, శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక ప్రతిపాధనలు రూపొందించి ఆన్‌లైన్ యాప్‌లో సర్కిల్ డీజీఎంలకు, సర్కిల్ డీజీఎంలు సర్కిల్ వారిగా జోన్లకు, జోన్ నుంచి జోన్ల వారిగా రీజియన్‌కు, రీజియన్ నుంచి కేంద్ర కార్యాలయాన ఆన్‌లైన్ నివేదికలు సమర్పిస్తారు. ప్రతి వారం పర్యటనపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




**ప్రజాపక్షం/రంగారెడ్డి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఎఆర్ దేవరాజ్ భవన్‌లో పుస్తకాల నర్సింగ్‌రావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్, కౌన్సిల్ సభ్యులు జె.ఆనంద్ గౌడ్, కన్యగారి లక్ష్మి, మహిళా సమాఖ్య మండల అధ్యక్ష, కార్యదర్శులు మునేశ్వరి, కన్యగారి లక్ష్మి, ఎఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సలీం, సయ్యద్, కాజా, నాయకులు జి సత్యం, సదానంద గౌడ్, వాణి, మౌనిక, రామచందర్, గంగారాం, సాబీర్ కృష్ణ పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులతో ప్రేమ, సానుభూతితో వ్యవహరించాలి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** కుష్ఠ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ, సానుభూతితో వ్యవహరించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి డాక్టర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు. కుష్ఠువ్యాధి సోకిన వ్యక్తులకు సంబదించిన మానవ హక్కులు,వారికి అందుతున్న సేవలు, వివిధ ప్రభుత్వ పథకాల తనిఖీలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి డాక్టర్ ప్రదీప్తా కుమార్ నాయక్ గురువారం బాలాపూర్, లేమూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ( కార్యక్రమంలో రాష్ట్ర లెప్రసి అధికారి డాక్టర్ జాన్ బాబు, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.లలితా దేవి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి(లెప్రసి)డాక్టర్ పాపారావు, కందుకూరు ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ గీతా, వైద్యాధికారులు డాక్టర్ బాలమణి, డాక్టర్ స్వరూప, జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన, పారా మెడికల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ పంపిణీ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజపక్షం/షాద్‌నగర్:** వచ్చే మార్చి నాటికి అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. గురువారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను పరిశీలించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ళల్లో తాగునీరు, విద్యుత్, ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మార్చి మొదటి వారంలో అర్హులైన ప్రతి పేద వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నామని వివరించారు.

## మెరుగైన పాలనతోనే గుర్తింపు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** అధికారం ముఖ్యం కాదు..పరిపాలనలో ప్రజల నుండి పేరు ప్రతిష్టలు పొందేందుకు కృషి చేయాలని రిటైర్డు ఉద్యోగులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులో షాద్‌నగర్ వైస్ చైర్మెన్‌గా పదవీ బాధ్యలు చేపట్టారని, ప్రజలందరి మన్నలు పొందేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాధ్యతలగా మలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి కుమారులు రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలు సూచించారు.

## ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదినం



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** బిఆర్ఎస్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఈ.శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో కలసి కెక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాబుబాయ్, షేక్ ఇమ్రాన్, అరవింద్, లక్ష్మ ణ్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, నీలేష్, అఖిల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో ఎల్‌ఇడి లైట్ల ఏర్పాటు



**ప్రజాపక్షం/కేశంపేట:** కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో గురువారం నాల్గవ వార్డులో గ్రామ ఉప సర్పంచ్ సపూర్ ఆమేర్ సొంత ఖర్చులతో ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రయ్య, నాయకులు బద్రూద్దీన్, హుసేన్, సిరాజుద్దీన్, నసీరుద్దీన్, ఆజాహర్, షాబొద్దిన్, నరసింహచారి, గయజ్, పంచాయతీ సిబ్బంది బత్తుల శేఖర్, జంగయ్య పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీకి మతం రంగు పులమొద్దు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ



**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్ మెట్:** మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ అంటే కేవలం ఒక మతం కాదని శివాజీ అంటే సామాజిక విప్లవం అయన బహుజనుల చక్రవర్తి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్బంగా గురువారం రావి నారాయణరెడ్డి కాలనీ ఫజ్ 3లో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన శివాజీ జయంతి కార్యక్రమానికి రవీంద్రచారీ, ముత్యాల యాదిరెడ్డి హాజరయ్యారు. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీని కేవలం ఒక మత చట్రంలో బంధించి, ఆయన విరాట్ స్వరూపాన్ని కుంచితం చేయాలని చూడటం తగదన్నారు. మతోన్మాదులు చరిత్ర తెలియక శివాజీని ముస్లిం మత వ్యతిరేకి అని మతాల మధ్య చిచ్చు పెట్టె కుట్రలని తిప్పికొట్టాలని పిలునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బిఐసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, సిపిఐ నాయకులు కాటి అరుణ, మధు, యేశాలి నర్సింహా, సైదులు ముదిరాజ్, నవనీత, పెరాల గోపి, యాదగిరి, రాఘవేంద్ర, సుధాకర్, దేవమ్మ, నిరంజన్, పాండు, వీణ, నీలా, కావేరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ సిటీ బ్యూరో :** మత సామరస్యం నెలకొల్పిన ఛత్రపతి శివాజికి మతం రంగు పులమొద్దని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, సిపిఐ చార్మినార్ నియోజక వర్గ కన్వీనర్ ఆరుట్ల రాజ్‌కుమార్ అన్నారు. ఛత్రపతి శివాజి జయంతిని సిపిఐ ఆధ్వర్యంలో పురాణాపూల్ కూడలి వద్ద గురువారం నిర్వహించారు. శివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో 16వ శతాబ్దంలో ఉన్న వైదిక, బ్రాహ్మణ ఆదిపత్యకులాలు మాత్రమే రాజ్యాన్ని పాలించాలి, శూద్రులు పాలించడానికి వీలులేదు అనే సంస్కృతిని ధిక్కరిస్తూ పిష్వాలాకు వ్యతిరేకంగా శివాజి మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కొందరు నాయకులు శివాజీని హిందూ సామ్రాట్‌గా ముస్లిం వ్యతిరేకిగా చిత్రీకరించాన్నారు. శివాజీ మహారాజ్ వాస్తవ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. శివాజి ఆలోచనా విదానాన్ని విస్తృతంగా ప్రచారం చేసే కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంపల్లి కళ్యాణ్, నాయకులు హరి, రాజ, కిషన్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి

కలెక్టర్ హరిచందన

**ప్రజాపక్షం/హైదరాబాద్ సిటీ బ్యూరో :** వృద్ధాశ్రమంలో వృద్ధులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. టోలిచౌకిలోని అనురాగ్‌కాలనీలో గల అనురాగ్ మానవ సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో దివ్యాంగుల శిక్షణా శిబిరాన్ని, వృద్ధాశ్రమాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగ పిల్లలు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాన్ని, వృద్ధులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు. కేంద్రంలోని వృద్ధులు, దివ్యాంగులు, సిబ్బందితో కలిసి తిరిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. దివ్యాంగులకు బుక్‌బైండింగ్, ఫినాయిల్ తయారీ, కంప్యూటర్, టైలరింగ్ వంటి వాటిలో శిక్షణ ఇప్పిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, తహసీల్దార్ అనితారెడ్డి, సంస్థ అధ్యక్షులు ఠాగూర్, కార్యదర్శి మాధవుడు పాల్గొన్నారు.



# ధైర్యం, పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీక శివాజీ

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్‌లో...

**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** ధైర్యం, పరాక్రమం, స్వభిమానానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా షాద్‌నగర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఛత్రపతి శివాజీ యూత్, భజరంగ్ దళ్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నేటి సమాజానికి స్పూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్‌చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, దిలీప్, జమాల్పూర్ సంతోషిబాయి చందులాల్, లింగారెడ్డిగూడ ఉపసర్పంచ్ అశోక్‌తో పాటు బిజెపి నేతలు అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, వంశీ, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

### యువత శివాజీ ఆశయాల వైపు నడవాలి

ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాల వైపు యువత నడవాలని బిజెపి రాష్ట్ర నేత నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేష్ పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి :** శివాజీ మహరాజ్ ధైర్యం పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీక అని మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. చత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని మాదాపూర్ సర్కిల్ పరిధీలోని సిద్ధిక్ నగర్‌లో బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, బంటి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను నర్వహించారు. కార్యక్రమానికి శ్రీనివాస్‌గౌడ్ విచ్చేసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ వాసులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాయోధుడు ఛత్రపతి శివాజీ

**కొందుర్గు:** పరాయి పాలన నుంచి ప్రజలను విముక్తి చేయడంతోపాటు మరాఠీ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహా యోదుడు ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోని యువత ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజేష్ పటేల్, రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, రాంచద్రయ్య, బాబురావు, జగదీష్ గౌడ్, కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, ఉమ్మెంతాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్‌రెడ్డి, టేనివాస్‌రెడ్డి సర్పంచ్ నర్సింహ్మా, రేగడి చిల్కమర్రి సర్పంచ్ శ్వేతశివ, యూత్ సభ్యులు, వార్డు సభ్యులు వసూరి, నవీన్, లింగం, సంజు, శ్రీకాంత్, క్రిష్ణ, జిల్లేడు చౌదరిగూడ సర్పంచులు రవీందర్‌నాయక్, కన్న జంగయ్య, వార్డు సభ్యులు గాలిగూడెం శేఖర్, ఎదిరా నర్సింలు, పీర్జాపురం దశరథం, రమేష్, మాన్య నాయక్, చెన్నయ్య, మల్లేష్, కుమార్ పాల్గొన్నారు.

**చందానగర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్‌లో చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు చందానగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి చైర్మన్ జెరిపాటీ జైపాల్, కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

**కేశంపేట :** దైర్యం, న్యాయ, ధర్మ ఆత్మ గౌరవానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు శివాజీ యూత్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉప సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, వార్డు సభ్యులు సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొందుర్గులో..



కేశంపేటలో...







శేరిలింగంపల్లిలో...



## కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పకడ్బందీగా అమలు

### లెప్రసీ ప్రత్యేక పర్యవేక్షకులు డా.ప్రదీప్ కుమార్

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** పేదలు, అణగారిన వర్గాలు, కుష్టు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వ్యక్తుల హక్కులను ప్రత్యేకంగా కాపాడాల్సిన అవసరం ఉందని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్సి), లెప్రసీ ప్రత్యేక పర్యవేక్షకులు డా.ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లాను సందర్శించిన ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఒసి అంతర్‌శాఖ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వ్యక్తి జన్మత: హక్కులతో జన్మిస్తారని, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో ప్రజా ప్రతినిధులపై ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికి గౌరవప్రదంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన, రోగుల పునరావాసం, సామాజిక ముద్ర నివారణ, ఆరోగ్య సేవల అందుబాటు, అవగాహన వంటి అంశాలపై సమీక్షించిన ఆయన వీటన్నింటిని అవసరమైన వారికి చేరే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అంతర్‌శాఖల సమన్వయం అత్యంత ముఖ్యమని, అన్ని శాఖలకు పూర్తి సమన్వయంతో పని చేస్తేనే మానవ హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కుష్టు వ్యాధి బాధితులు, మానసిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వ్యక్తులను సమాజంలో భాగస్వాములుగా చేర్చే దిశగా గౌరవ ప్రదమైన పునరావాస చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి, డిఎంహెచ్ఓ ఉమాగౌరిలతో చర్చించిన ఆయన జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం మరింత పకడ్బందీగా అమలయ్యే దిశగా కృషి చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ తదితర జిల్లా సంబంధిత అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం : కొలుకుల జగన్



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గవర్నమెంట్ స్కూల్‌లో హరే కృష్ణా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు ఉచిత డెంటల్ చికిత్స చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. విద్యార్థులకు పంటి రక్షణకు అవగాహన చేసిన డాక్టర్ హరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం.కిషన్ నాయక్, హరే కృష్ణ హాస్పిటల్ డాక్టర్ హరి, డాక్టర్ గణేష్, అనేష, మౌనిక, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపి ఈటల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అలియబాద్ మున్సిపల్‌కు చెందిన సిరిశెట్టి రాజేష్‌గౌడ్ గత సంవత్సరం డిసెంబర్ 29న శబరిమలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాజేష్‌గౌడ్ గత ఐదు సంవత్సరాల నుంచి శబరిమల దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేసేవారు. ఇట్టి విషయాన్ని బిజెపి నాయకుల ద్వార తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రూ. 50 వేల నగదును బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపిపి చంద్రశేఖర్‌యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వంగరి హృదయ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు కొర్వి కృష్ణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## చెరువుల్లో, రోడ్ల పై చెత్తను వేస్తే చర్యలు

### సైబరాబాద్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్‌లో నూతన సీఎంసీ కమిషనర్ ఐఏఎస్ అధికారిణి శ్రీజన పర్యటించారు. సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్‌లో రోడ్లు, చెరువుని పరిశీలించారు. ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ శ్రీజన రోడ్లు, చెరువులో చెత్తను వేయకుండా తగిన కాపలా ఉంచాలని సర్కిల్ అధికారులను ఆదేశించారు. చెరువు చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రోడ్ల పై, చెరువులో చెత్తను వేసిన వారిచేతనే చెత్తను తొలగించేలా మరియు అధిక మొత్తంలో అపరాధ రుసుమును వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్కిల్ ఉపకమిషనర్ సాబెర్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలను మేపడానికి వచ్చి దుర్మరణం

**ప్రజాపక్షం/బంట్వారం :** గొర్రెల మంద మేపడానికి వచ్చి కరెంట్ షాక్‌తో ప్రాణాలు పోగొటుకున్నా యువకుని ఘటన బంట్వారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నారాయణ పేట జిల్లా , నారాయణ పేట మండలం, కోటకొండ గ్రామానికి చెందిన నక్క శ్రీకాంత్ (21) వృత్తి రిత్యా గొర్ల మంద వేయడానికి గొర్ల కాపర్లతో బ్రతుకుదెరువు కోసం సవత్సరమంతా ఉరూరా తీరుగుతూ గొర్లను మేపుతూ రైతుల పోలంలో అపుతూ జీవన గడుపుతారు.



దినసరి మాదిరి మంగళవారం రోజు రాత్రి బంట్వారం మండలం , బంట్వారం గ్రామానికి చెందిన దోడ్లగడ్డ రాములు పోలంలో గొర్ల మందను నిలిపారు. నీళ్లు తాగడానికి వెళ్ళి మోటర్ స్టాటర్ దగ్గర తెగిపడిన కరెంట్ వైర్లు రెండు కాళ్లకి తగిలి నక్క శ్రీకాంత్ మరణించినట్లు తండ్రి నక్క కిష్టప్ప బంట్వారం పోలిస్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలిసులు కేసు నమోదు చేసుకోని, సంఘటన స్థలానికి చేరుకోని శవ పంచానామ నిర్వహించి, పోస్టు మార్టం కోసం మర్పల్లి ఆసుపత్రికి తరలించి శవ పరీక్ష అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు స్థానిక ఎస్ఐ పి విమల పేర్కోన్నారు.

# అంతరాలు లేని సమాజం కోసం కృషి

### శివాజీ జయంతి ఉత్సవాల్లో సిపిఐ నేతలు











**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ఛత్రపతి శివాజి స్ఫూర్తితో అంతరాలు లేని సమాజం కోసం కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో గురువారం శివాజి 396 జయంతి ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో శివాజి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. సిపిఐ శ్రేణులు, యువతీ యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహించారు. జవహర్‌నగర్‌లోని జిహెచ్ఎంసి కార్యాలయం పక్కన సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ సిపిఐ ఇన్‌చార్జి తోటపల్లి శంకర్ మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపకుడిగా, మరాఠా యోధుడిగా శివాజి పోరాట పటిమ, యుద్ధ తంత్రాలు, నాయకత్వ లక్షణాలు కొనియాడదగినవన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింలు, గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఎఐటియుసి మండల అధ్యక్షులు ఎల్లయ్య, కీసర మండల సిపిఐ సహాయ కార్యదర్శి రవి నాయక్, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు











కోదాసు జయమ్మ, డి.మల్లిక, యువజన నాయకులు తోటపల్లి సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దావీద్, రాములు, పెంటయ్య, ఉమాదేవి, సరోజ, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈసిఐఎల్ నీలం రాజశేఖరరెడ్డి భవన్ నుండి ర్యాలీగా అంబేద్కర్ కూడలి చేరుకొని శివాజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, గిరిబాబు, విజయ్, వికాస్, యుగంధర్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు. బోడుప్పల్‌లోని జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని ఇందిరా నగర్ చౌరాస్తాలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నేతలు సిహెచ్ మాధవి, దండు రమేష్, బిసి సంఘం జిల్లా నాయకులు ప్రమీల, బాపురాజ్, బికెఎం మండల అధ్యక్షులు భూతం ఎల్లయ్య, సిపిఐ మండల నేత సోమరాజు, సరిత తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం గృహకల్ప వద్ద జరిగిన కార్యక్రమంలో నాగరాజు గౌడ్, శ్రీనివాసచారి, ఆంజనేయ గౌడ్, శేఖర్, స్వామి, చింటూ, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, పార్టీ నేతలు సిద్ధేశ్వర్, హరినాథరావు, రాములు, ప్రవీణ్ బాబు, వెంకటేష్, సహదేవ రెడ్డి, చంద్రయ్య, దస్తగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





**నాగారంలో :**
ప్రతి ఒక్కరూ ఛత్రపత్రి శివాజీ అడుగుజాడల్లో నడవాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని జిహెచ్ఎంసి పరిధిలోని 5వ డివిజన్ నాగారంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి నరేష్, నాగరాజ్, వెంకటేశ్వరరావు, జంగారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

**చర్లపల్లి డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ కమాన్ వద్ద** కచ్చెర్ల రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి ప్రభాకర్,సుభాష్ రెడ్డిలతో కలసి మాజీ కార్పొరేటర్లు పావనీరెడ్డి,శ్రీదేవిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**దుండిగల్ లో :** దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ లో బుధవారం రోజు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా గ్రామ శివాజీ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**కూకట్‌పల్లిలో :** కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జి.కృష్ణ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 396వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాలించే రాజుకు శౌర్య, సాహసాలే కాదు మేధో పరమైన పరిణతి ఉన్నప్పుడు వారు చరిత్రలో శాశ్వతంగా మిగిలిపోతారనేందుకు ఉదాహరణ ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దావీదు, రాములు, పెంటయ్య, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్‌లో**
నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని, నిజాంపేట్ ఆది జాంబవ ఆలయం వద్ద ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం సిపిఐ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, దళితరత్న అవార్డు గ్రహీత మేకల నాగేష్, కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్.బాలుపిరు హాజరై, శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, శివ రెడ్డి, బాలకృష్ణ, నిర్మల, సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట లో:** గ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని మందాయిపల్లిలో కందుకూరి శ్రీకాంత్ గుప్త దాతగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని మేడ్చల్ మాజీ ఎంఎల్‌ఏ మలిపెద్ది సుదీర్‌రెడ్డి, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి ముఖ్య అతిదిగా విచ్చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, మాజి ఎంపిపి నాలుక యాదగిరి, మాజి కౌన్సిలర్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఆర్‌యుబి నిర్మాణం

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** వాహనదారులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న మచ్చ బొల్లారం రైల్వే గేట్ వద్ద ఆర్‌యుబి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి కోరారు.

గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్‌యుబి నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌యుబి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో చిరకాల సమస్యగా ఉన్న ట్రాఫిక్ సమస్యకు ఉపశమనం కలుగుతుందని, ఈ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ, సర్వే, సాంకేతిక అంశాల విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రైల్వే ల్యాండ్ అక్విజేషన్ అధికారి శేషాచారి, రైల్వే సెక్షన్ ఇంజనీర్ సామ్రాట్ రాయ్, జిహెచ్ఎంసి ఆల్వాల్ సర్కిల్ డిసి జోగేశ్వర్, ఆల్వాల్ డిప్యూటి తహసీల్దార్ పృథ్వి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజు, హెచ్ఆర్‌డిసిఎల్ డిఈ అరవింద్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మేడ్చల్ జిల్లా డిప్యూటి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసాచారి, జలమండలి డిజిఎం సాంబయ్య తదితరులు పాల్గొన్నారర.

## మూడుచింతలపల్లిలో 21న ఎఫ్‌పిఒ శాఖ ప్రారంభం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ఈ నెల 21న బుధవారం మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని పోతారం చౌరస్తాలో శామీర్‌పేట రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఒ) శాఖను ప్రారంబిస్తామని ఎఫ్‌పిఒ శాఖ చైర్మన్ వంగ పెంటారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్టివాటిక్ ప్రిషిషన్ అగ్రిటెక్, ఎఫ్‌పిఒ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శాఖను ప్రారంబిస్తామని చెప్పారు. ఇట్టి శాఖ పరిదిలోని 8 గ్రామాల రైతు సంఘాల సభ్యులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

## వికలాంగులకు చేయూతనందిస్తా..

### రూ. 1 లక్ష అందజేసిన కౌన్సిలర్ అజయ్‌కుమార్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులకు తన వంతు సహయ సహకారాలను అందిస్తానని మూడుచింతలపల్లి మున్సిపల్ ఆద్రాస్‌పల్లి 22వ వార్డు కౌన్సిలర్ అజయ్ ఆది అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటి జగ్గంగూడలో మాజి సిఎం కేసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని వికలాంగుల సంక్షేమానికి తన వంతుగా రూ. 1లక్ష విరాళంగా అందజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాధలకు తాను అండగా నిలబడతానని వారికి కావాల్సిన మౌళిక వసతులను సొంత నిధులతో కల్పిస్తానని అన్నారు. ఎవరు లేని అనాధలకు దాతలు, సహృదయులు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జాం రవి, ఆద్రాస్‌పల్లి మాజి సర్పంచ్ లలితనర్సింహా ముదిరాజ్, కౌన్సిలర్‌లు ర్యాకల నీరజ్‌గౌడ్, కామిడి నర్సింహారెడ్డి(బాబు), నవీన్, యాదగిరి, వెంకటేష్, సురేష్‌గౌడ్, నవీన్, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడి కేంద్రం నూతన భవనం ప్రారంభం

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మున్సిపల్ ఉద్దెమర్రిలో అంగన్‌వాడి 2 నూతన భవనాన్ని హెచ్‌బిఎల్ అలియాబాద్ కంపెని సహకారంతో గురువారం 21వ వార్డు కౌన్సిలర్ జిలుకర లత, హెచ్‌బిఎల్ సిఎస్ఆర్ అసోసియేట్ విజయలక్ష్మి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌బిఎల్ సిఎస్ఆర్ విజయలక్ష్మి మాట్లాడుతూ 2024 సంవత్సరం నుంచి పౌష్టికాహారంలో భాగంగా చిన్నారులకు పాలు, చిక్కి, అరటిపండు, అందిస్తున్నామని చెప్పారు. ప్రతి చిన్నారికి మూడు జతల యూనిఫామ్‌లు అందిస్తున్నామని చిన్నారుల పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు దోసకాయల లత, పెద్దిరెడ్డి శ్రీలత, సిడిపిఒ శారద, సూపర్‌వైజర్ నాగమణి, సిఎస్ఆర్ జనరల్ మెనేజర్ హనుష్, టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ స్థలం అక్రమ విక్రయం.. ప్రధాన నిందితుడు అరెస్టు



**ప్రజాపక్షం/ఉప్పల్:** ప్రజల వినియోగానికి కేటాయించిన పార్క్ స్థలాన్ని అక్రమంగా విక్రయించిన కేసులో నాచారం పోలీసులు ప్రధాన నిందితుడు బొట్ల సాయిలును అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే ఇన్స్‌పెక్టర్ ధనుంజయ తెలిపిన వివరాల ప్రకారం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గ్రామం, సర్వే నెం.100లో గల భాభా నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పరిధిలో 3000 చదరపు గజాలు పార్క్ కి కేటాయించబడిన స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించిన కేసులో బొట్ల సాయిలు, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఎం.సోమశేఖర్ రావు, మాజీ కార్యదర్శి వి.కృష్ణారావు లను ప్రధాన నిందితులుగా గుర్తించామని ఈ ముగ్గురు కలిసి నకిలీ లేఅవుట్లు సృష్టించి, పార్క్ భూమిని చిన్నచిన్న ప్లాట్లుగా విభజించి అమాయక ప్రజలకు విక్రయించినట్లు దర్యాప్తులో బయటపడింది అని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నింధితుడు బొట్ల సాయిలు ని గురువారం రిమాండ్ కి తరలించామని తెలిపారు. అలాగే పార్కులు, ఓపెన్ స్పేస్‌లు ప్రజల ఉమ్మడి ఆస్తి వీటిని కొనుగోలు చేయడం, విక్రయించడం రెండూ చట్టవిరుద్ధం. అనుమతులు లేకుండా లేదా నకిలీ లేఅవుట్ల ఆధారంగా ప్లాట్లు కొనుగోలు చేస్తే చట్టపరమైన ఇబ్బందులు తప్పవు అని అన్నారు



## అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీషాకు అభినందనలు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన కమతం శిరీషా కృష్ణారెడ్డి లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం మల్కాజ్‌గిరి మాజీ ఎంఎల్‌ఏ మైనంపల్లి హన్మంతరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు అలియాబాద్ చైర్ పర్సన్ కమతం శిరీషాకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ శిరీషా మైనంపల్లి హన్మంతరావు, నక్క ప్రభాకర్‌గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలియాబాద్ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచాలని నూతన చైర్మన్ కమతం శిరీషా కృష్ణారెడ్డికి పలువురు కాంగ్రెస్ నాయకులు సూచించారు.

## రైతుబజార్‌లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ :** రైతుబజార్‌లో రైతుల సౌకర్యాలు కల్పిస్తాం అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతుబజార్ ను మున్సిపల్ చైర్మన్ అనన్య,మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ ముదరాజ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. మార్కెట్లో వేసవి దృష్టిలో పెట్టుకోని కనీస వసతులు కల్పించి, టాయిలెట్లు షేడ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. కానీ ఇక్కడా రైతులతో కాకుండా వ్యపారులతో మాట్లాడి వెల్లపోయడాని రైతుల సమస్య వినలేదని రైతులు వాపోయారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీ ర్, వైస్‌చైర్మన్ సుధాకర్‌రెడ్డి ఉమేష్ , సారంగపాణి, విక్రమ్‌సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నా రు.

**కలెక్టర్‌ను కలసిన మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి**

**తాండూరు:** తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరాజబాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్ట ప్రతిక్ జైన్‌ను, అధనపు కలెక్టర్ సుధీర్ లను మున్సిపల్ చైర్‌పర్సన్ నీరాజబాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డిలు కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణ సమస్యలు, అభివృద్ధిపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పట్టణాభివృద్ధి కృషి చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించనప్పుడే మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు.

'చిరంజీవి, వెంకటేష్ లతో తెరకెక్కిన మన శంకర వర ప్రసాద్ సినిమా హిట్ తరువాత దర్శకుడు అనిల్ రావిపూడి మరో సినిమాపై కసరత్తు చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చెయ్యడానికి సిద్ధమవుతున్నది, ఈ సినిమా హీరో వెంకటేష్ తో చేస్తున్నారని ఫిలిం నగర్ లో చాలా రకాల పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి.'

# రీల్

## 'ఊసులాడే' సాంగ్ రిలీజ్




సాయి సింహాద్రి సైన్మా బ్యానర్ మీద సాయి సింహాద్రి హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం 'సన్ ఆఫ్'. బత్తుల సతీష్ దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ మూవీని ఫిబ్రవరి 27న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఈ మూవీ నుంచి 'ఊసులాడే..' అనే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. హీరో హీరోయిన్ మధ్య ఉన్న ప్రేమను తెలియజేసే సాంగ్ వింటున్న శ్రోతలను ఆకట్టుకుంటోంది. మీరా రాజ్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు వినోద్ కుమార్ కీలక పాత్రలో నటించారు. రిషి.ఎం సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీలోని 'ఊసులాడే..' సాంగ్‌ను భాస్కరభట్ల రాయగా.. ఆదిత్య, సమీర భరద్వాజ్ పాడారు. క్యూట్ లవ్ సాంగ్ విన సొంపుగా ఉంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, మూవీ టైటిల్ సాంగ్‌కు ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో 'ఊసులాడే..' సాంగ్ రిలీజ్ కాగా శ్రోతల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తండ్రీ కొడుకుల మధ్య ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను తెలియజేసేలా సినిమాను రూపొందించామని, తప్పకుండా సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుందని నిర్మాత సాయి సింహాద్ర తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: వి.ఆర్.కె.నాయుడు, ఎడిటర్: అమర్‌నాథ్, ఆర్ట్: బత్తుల సాహిత్ కుమార్, కొరియోగ్రఫీ: రాజ్ పైడి.

## హెబ్బా పటేల్ 'మిరాకిల్'



సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి , శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్, ఫైటర్ శివ' చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్న హెబ్బా పటేల్ ఈ నెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరగనున్న మూడో షెడ్యూల్ లో జాయిన్ కానుంది. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నాడు. నిర్మాతలు మాట్లాడుతూ సత్యా గ్యాంగ్, ఫైటర్ శివ' చిత్రాలతో దర్శకుడిగా తన సత్తా చాటుకున్న ప్రభాస్ నిమ్మల తన మూడో చిత్రంతో 'మిరాకిల్' చేయబోతున్నారు. మూడో షెడ్యూల్ ఈనెల 24 నుంచి జరగనుంది అని అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సురేందర్ రెడ్డి, ఎడిటింగ్: విశ్వనాథ్, లిరిక్స్: రాంబాబు గోసాల, ఫైట్స్: శ్రీను, సహనిర్మాత: శ్రీమతి జ్యోత్స్న.

## 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' ట్రైలర్




కూతురిపై పంచ ప్రాణాలు పెట్టుకున్న ఓ తండ్రి కథే 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' . రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. 'రెక్కీ', 'విరాట పాలెం' నిర్మాతల నుంచి రాబోతోన్న మరో ఇంట్రెస్టింగ్, క్రైమ్, థ్రిల్లర్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించిన ఈ చిత్రానికి కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఆరు ఎపిసోడ్స్‌గా రూపొందిన ఈ సిరీస్‌ని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో దీనికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు.'అమ్మికి ఏమైందో అని భయంగా ఉంది రమేషా' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. ఆ తరువాత కూతురి మీద తండ్రికి ఉన్న ప్రేమను చూపించారు. 'నాకు జాబ్ ఎక్కడ వచ్చిందో తెలుసా?'.. 'ఫస్ట్ జీతం రాంగానే తీసుకెళ్లి మా నాన్న చేతిలో పె ట్టాలి' అని చెప్పే డైలాగ్స్‌తో కూతురికి తండ్రి మీదున్న ప్రేమను చూపించే ప్రయత్నం చేశారు.

## 'ఎస్‌వివి' షూటింగ్ షురూ



ఎస్‌వివి మూవీస్ పతాకంపై ఆర్య హీరోగా తెరకెక్కుతున్న చిత్రం షూటింగ్ గురువారం హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఈ చిత్రం ప్రారంభోత్సవంలో దర్శకుడు దశరథ్ క్లాప్ కొట్టగా, విజయ భారతి కెమెరా స్విచాన్ చేశారు. పోలూరు క్రిష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రదన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు . మంచి లవ్ , ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నామని దర్శకుడు క్రిష్ణ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.

## 'విష్ణు విన్యాసం'

హీరో శ్రీవిష్ణు తాజాగా 'విష్ణు విన్యాసం'తో థియేటర్లలో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయన సారిక కథానాయికగా నటించింది. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 28న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా టీజర్ లాంచ్ చేశారు.విష్ణు పాత్రకు జాతకాలంటే పిచ్చి, అతని తండ్రి మాత్రం డబ్బునే దేవుడిలా భావిస్తాడు. చిన్న నిర్ణయం తీసుకునే ముందు కూడా వాస్తు చూసే అతని అలవాటు కథలో హాస్యాన్ని తీసుకొస్తుంది. ఈ గందరగోళం మధ్యలో అతను ప్రేమలో పడతాడు. కానీ ఆ అమ్మాయి అతనికంటే అనూహ్యంగా ప్రవర్తిస్తుంది. ఒక క్షణం ప్రేమగా ఉంటే, మరో క్షణం తనకో అబ్బాయిని వెతకమని అడుగుతుంది. ఈ డైనమిక్‌తో ఒక కొత్త తరహా, క్విర్కీ లవ్ స్టోరీ ఆకట్టుకుంటుంది. టీజర్ ప్రారంభం హ్యాజ్ హ్యాపీనెస్ అనే వార్నింగ్‌తో, ఒక సరదా ఎమోజీతో మొదలవుతూ వినోదభరితమైన ప్రయాణానికి ఆహ్వానిస్తుంది. ప్రపోజల్, కిస్ సీన్లు యూత్‌ఫుల్ హ్యామర్‌తో ఆకట్టుకుంటాయి. కథనాన్ని వినూత్నంగా, అత్యంత ఫన్నీగా ప్రెజెంటర్ చేశారు దర్శకుడు యదునాథ్ మారుతి రావు. కామెడీలో తన ప్రత్యేకతను మరో సారి నిరూపించారు శ్రీ విష్ణు. ఆయన టైమింగ్, రియాక్షన్స్ ప్రేక్షకులకు నవ్వులు పంచాయి. నయన సారిక పాత్రలోని ఆఫ్‌బీట్ ఛార్మ్ కామెడీని మరింత పెంచుతుంది. వారి కెమిస్ట్రీ సరదా అల్లరి, యూనిక్ డైలాగ్స్ తో మెప్పిస్తుంది. ఇతర పాత్రల్లో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సత్యం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ తదితరులు నటిస్తున్నారు.టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ సినిమా 28న రిలీజ్ అవుతుంది. తప్పకుండా మీ అందరికీ బాగా నచ్చుతుంది. ఫస్ట్ హాఫ్ యంగ్ బ్యాచ్ కి పిచ్చిపిచ్చిగా కనెక్ట్ అవుతారు. సెకండ హాఫ్ అంత ఫ్యామిలీస్ కి విపరీతంగా నచ్చుతుంది. చివరి 15 నిమిషాలు కుర్రాళ్ళకి ఫ్యామిలీకి అందరికీ నచ్చుతుంది. ఇది ఒక మంచి సెలబ్రేషన్ లాంటి సినిమా. డైరెక్టర్ మారుతి రావు ఒంగోలు నేపథ్యంలో తీసుకున్నారు. చాలా కొత్త పదాలు ఇందులో ఉంటాయి.అని చెప్పారు. హీరోయిన్ నయన సారిక మాట్లాడుతూ అందులో చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. ఫిబ్రవరి 28న మీరంతా చాలా ఎంజాయ్ చేస్తారు.డైరెక్టర్ యదునాథ్ మారుతీ రావు మాట్లాడుతూ.. అందరికీ థాంక్యూ. టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. విష్ణు నుంచి ఏవైతే ఎలిమెంట్స్ కోరుకుంటున్నారో అవన్నీ ఇందులో ఉంటాయి. ఆయన 28న సినిమా రిలీజ్ అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ రతన్, ప్రొడ్యూసర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.











మార్చి 5న హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ నేపథ్యంలో ఢిల్లీలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మల్లు భట్టి విక్రమార్క తన కుటుంబ సమేతంగా కలిసి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహనికి ఆహ్వానించారు..

## తెలంగాణ తల్లి విగ్రహాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంగణాల్లో ఈ విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.5.80 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్ విడుదల ఉత్తర్వులను జారీ చేసింది. ఈ పనులను రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేప ట్టనున్నారు. తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన పరిపాలనాపరమైన అనుమతులు లభించడంతో త్వరలోనే విగ్రహాల తయారీ, ప్రతిష్టాపన పనులు ప్రారంభం కానున్నాయి.

## ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే తమ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకువచ్చి, ఆ తప్పులను సరిచేసుకోవాలని బోర్డ్ తెలిపింది.

విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాన్ని సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డ్ హాల్ టికెట్లపై ప్రత్యేకంగా 'క్యూఆర్ కోడ్'ను ముద్రించారు. ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే సెంటర్ ఎక్కడ ఉన్నదనే అంశాన్ని సులువుగా తెలుసుకోవచ్చు. కాగా విద్యార్థుల సౌకర్యార్థం మొబైల్ ద్వారా కూడా హాల్ టికెట్లను పొందే సదుపాయాన్ని బోర్డ్ కల్పించింది. ఇంటర్ బోర్డ్‌లో విద్యార్థులు నమోదు చేసుకున్న తమ ఫోన్ నంబర్లకు నేరుగా ఎస్ఎంఎస్ లింకును పంపిస్తారు. ఆ లింకు ద్వారా విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు.

## వామపక్ష నేత బాల్‌కాజర్

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేసి ''పెరూ బైసెంటెనరియో'' పేరుతో వామపక్ష రాజకీయపార్టీ స్థాపించారు. వామపక్ష భావజాలంతో కొత్త పార్లమెంటరీ గ్రూపు ఏర్పాటు చేశారు. చిలీ,బ్రెజిల్, బొలీవియా సరిహద్దులుగా ఉన్న దక్షిణ అమెరికా వాయువ్యప్రాంత దేశం రిపబ్లిక్ ఆఫ్ పెరూలో 2016 నుండి ఇప్పటివరకూ (ఫిబ్రవరి 18) ఏడుగురు నాయకులు వివిధ ఆరోపణలతో అధ్యక్ష పదవి నుండి వైదొలగారు. అవినీతి ఆరోపణలను మూటగట్టుకున్న జోస్ జెరీని ఆ దేశ పార్లమెంటు ''కాంగ్రెస్'' ఈనెల 18న అధికార పదవి నుండి తొలగించింది. కొత్త అధ్యక్షుడుగా బాల్ కాజర్‌ను నియమించింది. అతి తక్కువ సమయంలో పదవీచ్యుతుడైన దేశ మూడవ అధ్యక్షుడుగా జోస్ జెరీ రికార్డులకెక్కారు. గత ఏడాది అక్టోబరులో దేశాధ్యక్షురాలు బోలువార్టే కూడా పదవీచ్యుతరాలయ్యారు. ఆ తర్వాత జోస్ జెరీ నాలుగు నెలలకే చైనా వ్యాపారవేత్తతో రహస్య సంబంధాలు కొనసాగించిన విషయాన్ని దేశ పార్లమెంటుకు చెప్పకపోవడం అవినీతికి పాల్పడం వంటి నేరారోపణలపై ఆయనను పదవి నుండి తొలగించింది.







































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com